
సాక్షి 24|7

పశ్చిమగోదావరి
శనివారం 6-1-2018



ఏలూరు వైఎంహెచ్ఏ హాలులో శుక్రవారం ప్రదర్శించిన మాలిని కూచిపూడి నృత్య రూపకం ప్రేక్షకులను విశేషంగా అలరించింది. ఈ సందర్భంగా మాళవిక నాట్య విన్యాసం

16లో

మంత్రి తీరుపై చినబాబు

సీరియస్





కొవ్వూరులో మంత్రి కేఎస్ జవహర్, టీడీపీ నాయకుల మధ్య చోటు చేసుకున్న వివాదాన్ని అధిష్టానం సీరియస్‌గా తీసుకుంది. మంత్రికి వ్యతిరేకంగా తెలుగు తమ్ముళ్లు పార్టీ జెండాలు పట్టుకుని ధర్నా, నిరసన ప్రదర్శన చేయడం, అదే రోజు మంత్రి వర్గీయులు పోటీగా ర్యాలీ నిర్వహించడంతో కొవ్వూరులో పార్టీ ప్రతిష్ట దెబ్బతిందని మంత్రిని మందలించినట్టు తెలిసింది.

- ఇంటెలిజెన్స్ నివేదికలు తెప్పించుకున్న లోకేష్
- పత్తిపాటిని కలిసిన విక్రమాదిత్య వర్గీయులు
- ఇరువర్గాల మధ్య రాజీకి ప్రయత్నాలు
- ససేమిరా అంటున్న రెండు వర్గాలు

ఏలూరు, సాక్షిప్రతినిధి / కొవ్వూరు :

సోషల్ మీడియాలో తనపై అనుచిత వ్యాఖ్యలు చేశారని మంత్రి తన పీఆర్ఓతో ఇటీవల కొవ్వూరు పోలీసు స్టేషన్‌లో కేసు పెట్టించడం, నిందితుడిగా పేర్కొన్న అన్నదేవరపేట మాజీ ఉప సర్పంచి కాకర్ల సత్యేంద్రప్రసాద్‌కు నోటీసు ఇవ్వడం, పార్టీ నేత అల్లూరి విక్రమాదిత్య కలుగ జేసుకుని ఈ సమస్యను సీఎం తనయుడు నారా లోకేష్ దృష్టి తీసుకెళ్లడం తెలిసిందే. లోకేష్ పీఏ స్వయంగా మంత్రి జవహర్‌కి ఫోన్ చేసి పార్టీ శ్రేయస్సు దృష్టిలో ఉంచుకుని రాజీ చేసుకోవాలని సూచించినట్టు తెలిసింది. దీనిలో భాగంగా మంత్రి ఇంటికి వెళ్లిన సత్యేంద్ర ప్రసాద్‌ను, అతని వెంట వెళ్లిన అన్నదేవరపేట ఉప సర్పంచి కూచికూడి గణపతి కృష్ణలపై చెయ్యి చేసుకున్నట్టు సమాచారం. దీంతో మంత్రి వైఖరిపై లోకేష్ ఆగ్రహం వ్యక్తం చేసినట్టు సమాచారం. రాజీ చేసుకోమని

మిగతా 2వ పేజీలో ▶

త్వరలోనే నిడదవోలు రైల్వే ఓవర్ బ్రిడ్జి

జనరల్ మేనేజర్ వినోద్‌కుమార్ యాదవ్




నిడదవోలులో నూతన రైల్వే ఓవర్ బ్రిడ్జి నమూనాను పరిశీలిస్తున్న జీఎం వినోద్‌కుమార్ యాదవ్

నిడదవోలు :

నిడదవోలులో నూతన రైల్వే ఓవర్‌బ్రిడ్జి నిర్మాణానికి రైల్వేశాఖ నుంచి సాంకేతిక, ఆర్థిక పరమైన అనుమతులు త్వరితగతిన మంజూరు చేసి పనులు చేపడతామని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ వినోద్‌కుమార్ యాదవ్ అన్నారు. నిడదవోలు పట్టణంలో నెహ్రూ బొమ్మ సెంటర్‌లో మంజూరైన రైల్వే ఓవర్ బ్రిడ్జి స్థలాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు. రైల్వేగేటు సమీపంలో రైల్వేట్రాక్ వద్ద ఏర్పాటు చేసిన ఓవర్ బ్రిడ్జి మ్యాప్‌ను పరిశీలించారు. బ్రిడ్జి నిర్మాణంపై ఎంపీ మురళీమోహన్, ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావులు వినతిపత్రం అందించారు. బ్రిడ్జి నిర్మాణాన్ని

మిగతా 2వ పేజీలో ▶

ఇద్దరి ప్రాణాలు బలిగొన్న అతివేగం



భీమవరం పట్టణంలో అశ్వినీ రొయ్యల ఫ్యాక్టరీకి చెందిన మినీ బస్సు గురువారం అర్ధ రాత్రి యనమదుర్రు రోడ్డు పీడబ్ల్యూడీ లాకుల సమీపంలో నీరులేని పంటబోదెలోకి తిరగబడటంతో ఇద్దరు యువతులు మృతి చెందారు.

వివరాలు 3లో ▶

- పక్క రాష్ట్రాల నుంచి జిల్లాలోకి రవాణా
- గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న తీరు
- నెలకు రూ.10 కోట్ల ఆదాయం

పక్కాగా గుట్కా వ్యాపారం

జంగారెడ్డిగూడెం :

గుట్కా, పాన్‌మసాలాలు మనిషి ఆరోగ్యాన్ని క్షీణింప చేస్తాయి. వీటిని తీసుకుంటే క్యాన్సర్ బారిన పడే అవకాశం ఉంది. ఆరోగ్యానికి హాని కలిగించే వీటిని రాష్ట్ర ప్రభుత్వం నిషేధించింది. అయితే గుట్కా విక్రయాలు మాత్రం ఎక్కడా ఆగలేదు. అధికారికంగా షాపుల్లో వేలాడదీసి అమ్మకపోయినా, దీనికి అలవాటు పడిన వ్యక్తులకు మాత్రం అవి అందుతూనే ఉన్నాయి. ప్రస్తుతం జిల్లాలో విచ్చలవిడిగా గుట్కా అమ్మకాలు సాగుతూనే ఉన్నాయి. కొందరు అక్రమార్కులు భారీ స్థాయిలో నెట్ వర్క్‌లు ఏర్పాటు చేసుకుని జిల్లా నలుమూలలా వీటి విక్రయాలు చేపడుతున్నారు. నిషేధాన్ని బేఖాతరు చేస్తూ

మిగతా 2వ పేజీలో ▶



12న బొప్పన వారి సమావేశం

హైదరాబాద్:

తెలుగు రాష్ట్రాలతోపాటు దక్షిణాది జిల్లాల్లో స్థిరపడ్డ బొప్పన ఇంటిపేరు గలవారు ఈ నెల 12న పశ్చిమగోదావరి జిల్లా ఏలూరు సమీపంలోని జానంపేటలో గల విజయా గార్డెన్స్‌లో సమావేశమవుతున్నట్లు నిర్వాహకులు బొప్పన వెంకట సుబ్బారావు ఓ ప్రకటనలో తెలిపారు. తొలిసారి జరిగే ఈ ఆత్మీయ కలయికలో వేరే ప్రాంతాల్లో స్థిరపడ్డ వారు కూడా హాజరై అనేక అంశాలు చర్చించనున్నట్లు తెలిపారు.

మంత్రి తీరుపై చినబాబు సీరియస్

▶ మొదటి పేజీ తరువాయి

పంపితే చెయ్యి చేసుకుని సమస్యను జటిలం చేయడంతో పాటు పార్టీని రోడ్డెక్కించారని మందలించినట్టు సమాచారం. బీరు హెల్త్ డ్రింక్ అని మంత్రి జవహర్ ఇటీవల చేసిన వ్యాఖ్యలపై వేల మంది పోస్టింగ్‌లు పెట్టారు. వీళ్లెవ్వరిపై కేసు నమోదు చేయని మంత్రి తనకు వ్యతిరేకం వర్గంగా ముద్రపడిన అల్లూరి విక్రమాదిత్య అను చరులపై కేసు నమోదు చేయించడం దుమారానికి కారణమైంది.

ఇంటెలిజెన్స్ వర్గాలు ఆరా

ఈ వివాదంతో కొవ్వూరు టీడీపీలో నాయకులు రెండు వర్గాలుగా చీలిపోయారు. మంత్రి ఇరువురు నాయకుల్ని కొట్టినట్టు ఇంటెలిజెన్స్ వర్గాలు సైతం ధృవీకరించాయని సమాచారం. దీనిపై లోకేష్ వ్యక్తిగతంగా నిఘావర్గాల నుంచి నివేదిక తెప్పించుకున్నట్లు చెబుతున్నారు. మంత్రి కొట్టడం వాస్తవమేనని ధృవీకరించినట్టు సమాచారం.

దీంతో అధిష్టానం ఈ సమస్యకు తెరవేయకపోతే పార్టీకి తీవ్ర నష్టం వాటిల్లుతుందని గుర్తించి నష్ట నివారణ చర్యలు ప్రారంభించింది. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పత్తిపాటి పుల్లారావుకు ఈ సమస్యను సర్దుబాటు చేయాలని సూచించినట్టు తెలిసింది. బుధవారం మళ్లీ మంత్రి జవహర్ వర్గీయులు పట్టణంలో ర్యాలీ చేసేందుకు సన్నద్ధమవడంతో పత్తిపాటి ఫోన్ చేసి చీవాట్లు పెట్టడంతో విరమించుకున్నట్టు తెలిసింది. ఇది ఇలా ఉంటే గురువారం అల్లూరి విక్రమాదిత్య తోపాటు ఇతర నాయకులు రాజధానిలో పత్తిపాటి పుల్లారావును కలిసి ఇప్పటి వరకు జరిగిన పరిణామాలు వివరించినట్టు తెలిసింది. జిల్లా అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి, పార్టీ నేత పెండ్యాల అచ్చిబాబుతో పత్తిపాటి స్వయంగా ఫోన్‌లో మాట్లాడినట్టు చెబుతున్నారు. ఇరువర్గాల మధ్య రాజీ కుదిర్చి పార్టీలో నెలకొన్న విభేదాలకు తెరవేయాలని పత్తిపాటి కోరినట్టు తెలిసింది. అవసరమైతే ఒక కమిటీని ఏర్పాటు చేసి రాజీ చేద్దామని కోరినట్టు చెబుతున్నారు. పార్టీలో తీవ్ర దుమారం రేపిన ఈ విభేదాలు అధిష్టానం పెద్దల సూచనలతోనైనా సమసిపోతాయా ? లేదా? అన్నది వేచి చూడాల్సిందే.

దిగివచ్చిన మంత్రి : పార్టీలో రేగిన వివాదంపై అధిష్టానం సీరియస్ కావడంతో మంత్రి జవహర్ పెట్టించిన కేసును వెనక్కి తీసుకునేందుకు అంగీకరించినట్టు సమాచారం. ఇప్పటికే పట్టణ పోలీసులు ప్రత్యర్థులకు ఫోన్ చేసి కేసు విరమించుకుంటామని మంత్రి చెప్పారని వర్తమానం పంపినట్లు తెలిసింది.

మంత్రిపై పెట్టిన కేసును కూడా వెనక్కి తీసుకోవాలని పోలీసులు సూచించినట్టు సమాచారం.

మంత్రిపై దాడి చేసినట్టు ఫిర్యాదు?

మంత్రి ఇంటికి పిలిపించుకుని టీడీపీ నాయకులు కాకర్ల సత్యేంద్ర ప్రసాద్, కూచికూడి గణపతికృష్ణలను కొట్టడంపై టీడీపీ శ్రేణులు ఆందోళన చేసి డీఎస్పీకి వినతిపత్రం ఇచ్చినరోజే పోటీగా మంత్రి వర్గీయులు డీఎస్పీకి మరో ఫిర్యాదు ఇచ్చారు. దీంట్లో డిసెంబర్ 31న అన్నదేవరపేటలో సమావేశానికి వెళ్లిన మంత్రి జవహర్‌పై సత్యేంద్ర ప్రసాద్, గణపతి కృష్ణలు దాడి చేసి కులం పేరుతో దూషించినట్టు ఫిర్యాదు చేశారు. వాస్తవంగా ఈ సమావేశం జరిగే రోజున ఈ ఇరువురు నాయకులు కర్నూలులోనే ఉన్నారని చెబుతున్నారు. పోలీసులు 30వ తేదీన 41 (సీ) నోటీసుపై సంతకం చేయించుకోవడమే అందుకు ప్రత్యక్ష సాక్ష్యమని ఆ నాయకులు చెబుతున్నారు. వాస్తవంగా 31వ తేదీన మంత్రిపై దాడి చేసి, కులం పేరుతో దూషించి ఉంటే జనవరి 2వ తేదీ వరకు మంత్రి వర్గీయులు డీఎస్పీకి ఎందుకు ఫిర్యాదు చేయలేదనేనది ఇప్పుడు చర్చనీయాంశం అయ్యింది. వందల మంది హాజరైన సమావేశంలో మంత్రిపై దాడి చేసినట్టు, కులం పేరుతో దూషించినట్టు ఫిర్యాదు చేయడం నమ్మశక్యంగా లేదు. ఆ సమావేశంలో మంత్రి ఎస్కార్ట్‌గా వచ్చిన పోలీసులున్నారు. తక్షణం ఆ వ్యక్తులను అక్కడే అరెస్టు చేయించవచ్చు. నిజంగా దాడి చేసినా, కులం పేరుతో దూషించినా మంత్రి హోదా ఉన్న వ్యక్తి రెండు రోజుల వరకు ఎందుకు ఫిర్యాదు చేయాలేదన్నది అంతు చిక్కని ప్రశ్నగా చెప్పవచ్చు. సొంత పార్టీ నాయకులపై మంత్రి చెయ్యి చేసుకున్నాడన్న అంశం టీడీపీలో దుమారం రేపింది. మంత్రికి వ్యతిరేకంగా కార్యకర్తలు రోడ్డెక్కిన తరుణంలో ప్రతిష్టను కాపాడుకునే ప్రయత్నంలో ఈ ఫిర్యాదు చేయించి ఉంటారని అర్థమవుతోంది.

బాలికపై అత్యాచారం

ఏలూరు టౌన్ : ఏలూరు రూరల్ బీడీ కాలనీ చెరువుగట్టు ప్రాంతానికి చెందిన ఒక మైనర్ బాలికపై అదే ప్రాంతానికి చెందిన 14ఏళ్ళ బాలుడు అత్యాచారం చేసినట్లు రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు. చెరువుగట్టుపై నివాసం ఉంటున్న బాలిక తల్లీదండ్రీ పనులపై బయటకు వెళ్ళటంతో వారి ఇంటి పక్కనే నూతనంగా నిర్మిస్తున్న ఇంటిలోకి తీసుకువెళ్ళి అత్యాచారం చేసినట్లు బాలిక తల్లీదండ్రీ ఫిర్యాదు చేశారు. రూరల్ ఎస్ఐ నాగేంద్రప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పక్కాగా గుట్కా వ్యాపారం

▶ మొదటి పేజీ తరువాయి

గుట్కా, పాన్‌మసాలాల తయారీ, నిల్వ, విక్రయం, వినియోగం, రవాణా తదితర కార్యక్రమాలు నిర్వహిస్తూనే ఉన్నారు. జిల్లాలో అక్రమ మార్గాన ప్రవేశించే గుట్కా భారీగానే ఉంటోంది. జిల్లాలో 48 మండలాలు ఉండగా, మండలానికి రోజుకు సగటున రూ.50 వేలకు పైగానే గుట్కా అమ్మకాలు జరుగుతున్నట్లు ఒక అంచనా. దీనిని బట్టి చూస్తే జిల్లాలో నెలకు గుట్కా వినియోగం రూ.10 కోట్ల వరకు ఉండొచ్చని అంచనా. గుట్కాను రహస్యంగా వ్యాపారులు నిల్వచేసి ఆయా ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఆయా శాఖల అధికారులకు గుట్కాను అరికట్టాలని ఆదేశాలు ఉన్నప్పటికీ పట్టించుకున్న దాఖలాలు లేవు.

రైళ్లు, బస్సులలో రవాణా

ప్రజా రవాణా వ్యవస్థలైన ఆర్టీసీ బస్సులు, రైళ్లు, ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుల్లో అక్రమార్కులు గుట్కా, పాన్‌మసాల ప్యాకెట్లను రవాణా చేస్తున్నారు. ఎవరికీ అనుమానం రాకుండా ప్యాకింగ్‌లు చేస్తూ చెన్నై, బెంగళూరు, ఒడిశా, తమిళనాడు, రాయగడ తదితర ప్రాంతాల నుంచి వీటిని విజయవాడ, విశాఖపట్నం, నెల్లూరు, అనంతపురం తదితర ప్రాంతాలకు తరలిస్తున్నారు. అక్కడి నుంచి వీటిని ముఠాల ద్వారా ప్రాంతాల వారీగా పంపిణీ చేసి అమ్మకాలు కొనసాగిస్తున్నారు. ఎక్కువగా ఈ రవాణాను రైల్వే ద్వారా నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. ఎందుకంటే రైళ్ళల్లో తనిఖీలు తక్కువగా ఉండటంతో అక్రమార్కులు ఎక్కువగా ఈ మార్గాన్నే వినియోగించుకుంటున్నారు.

జిల్లాలో ప్రధాన పట్టణాల్లో ఈ గుట్కా వ్యాపారం జోరుగా సాగుతోంది. ఏలూరు, భీమవరం, తాడేపల్లిగూడెం, తణుకు, జంగారెడ్డిగూడెం, కొవ్వూరు, పాలకొల్లు, నరసాపురం, నిడదవోలు పట్టణాలకు ఈ గుట్కా ప్యాకెట్లు అక్రమంగా రవాణా అవుతుండగా, ఇక్కడ నుంచి వ్యాపారులు మోటార్‌సైకిళ్లు, ఆటోలు, సైకిళ్ళపైనా గ్రామాలకు పంపిణీ చేస్తున్నారు. ఉదాహరణకు జంగారెడ్డిగూడెం పట్టణంలో ముగ్గురు వ్యాపారులు భారీగా ఈ గుట్కా వ్యాపారం నిర్వహిస్తూ ఎవరికీ అనుమానం రాకుండా జనావాసాల మధ్య గోడౌన్‌లు నిర్వహిస్తున్నారంటే పరిస్థితి అర్థంచేసుకోవచ్చు. ఒక్కో వ్యాపారి రోజుకు లక్ష రూపాయల గుట్కా వ్యాపారం నిర్వహిస్తున్నారు. వీటిని రహస్యంగా బ్లాక్‌మార్కెట్‌లో అమ్ముతున్నారు. రూ.2 గుట్కా ప్యాకెట్ రూ.10 వరకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. హోల్‌సేల్ వ్యాపారులు తమకు తెలిసిన రిటైల్ వ్యాపారులకు మాత్రమే గుట్కా ప్యాకెట్‌లు అమ్ముతున్నారు. ఎవరైనా కొత్త వ్యక్తి వెళితే తమకు ఏమీ తెలియనట్లు వ్యవహరిస్తుంటారు. ఇప్పటికైనా ఆయా శాఖల అధికారులు సమన్వయంతో గుట్కా వ్యాపారాన్ని అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రమాదకరమైన అలవాటు



గుట్కా వినియోగం అంటే మన జీవిత కాలాన్ని మనమే తగ్గించుకోవడం. గుట్కాలో వాడే పదార్థాల వల్ల దీర్ఘకాలంలో ప్రమాదకరమైన వ్యాధుల బారిన పడే అవకాశం ఉంది. నోరు, గుండె, ఊపిరితిత్తులు, మూత్రపిండాలు, కాలేయం, థైరాయిడ్ వంటి ప్రధాన భాగాల్లో గుట్కా దుష్ప్రభావాలు ఎక్కువగా ఉంటాయి. క్యాన్సర్ బారిన పడే అవకాశం ఉంది. దీంతో మనిషి చనిపోయే అవకాశం ఉంది.

– డాక్టర్ అనిల్ కుమార్, వైద్యులు, జంగారెడ్డిగూడెం

త్వరలోనే నిడదవోలు రైల్వే ఓవర్ బ్రిడ్జి

▶ మొదటి పేజీ తరువాయి

కోరుతూ పట్టణ ప్రజలు, వివిధ సంఘాల నాయకులు భారీ ఎత్తున రైల్వేట్రాక్ వద్దకు చేరుకున్నారు. ఎంపీ మురళీమోహన్ మాట్లాడుతూ వచ్చే మార్చి నెలాఖరు నాటికి అన్ని అనుమతులతో బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తామన్నారు. రైల్వే డీఆర్ఎం ధనంజయులు, మునిసిపల్ చైర్మన్ బొబ్బా కృష్ణమూర్తి, పట్టణ టీడీపీ అధ్యక్షుడు గూడపాటి వెంకట్రావు, మునిసిపల్ కమిషనర్ జి.కృష్ణమోహన్, కొమ్మిన వెంకటేశ్వరరావు, బయ్యే వెంకట్రావు, మారిశెట్టి సత్యనారాయణ, మద్దుకూరి శ్రీనివాసరావు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఇద్దరి ప్రాణాలు బలిగొన్న అతివేగం

- పంటబోదెలో బోల్తా కొట్టిన మినీ బస్సు
- ఒడిశాకు చెందిన ఇద్దరు యువతులు మృతి
- 17 మందికి గాయాలు
- భీమవరం-యనమదుర్రు రోడ్డులో ఘటన



మృతురాలు సబర సుందరి



మృతురాలు ఉర్లక కళావతి



బోల్తా పడిన మినీ బస్సు

భీమవరం టౌన్ : భీమవరం పట్టణంలో అశ్వినీ రొయ్యల ఫ్యాక్టరీకి చెందిన మినీ బస్సు గురువారం అర్ధరాత్రి యనమదుర్రు రోడ్డు పీడబ్ల్యూడీ లాకుల సమీపంలో నీరులేని పంటబోదెలోకి తిరగబడటంతో ఒడిశాకు చెందిన ఇద్దరు యువతులు అక్కడికక్కడే మృతి చెందారు. 17 మంది గాయపడ్డారు. వీరిలో ఇద్దరి పరిస్థితి సీరియస్‌గా ఉండడంతో ప్రైవేట్ ఆసుపత్రిలో ఐసీయూలో చికిత్స పొందుతున్నారు. మరో ఇద్దరు మహిళలు అదే ఆసుపత్రిలో సాధారణ వార్డులో చికిత్స పొందుతుండగా 13 మంది మహిళలకు స్వల్పగాయాలు కావడంతో చికిత్స చేసి పంపారు. ఫ్యాక్టరీకి చెందిన డ్రైవర్ జయరాజు అతివేగంగా, అజాగ్రత్తగా మినీ బస్సును నడపడం వల్లే ప్రమాదం జరిగినట్టు పోలీసులు చెబుతున్నారు.

ప్రమాదం ఇలా..

అశ్వినీ రొయ్యల ఫ్యాక్టరీలో గురువారం అర్ధరాత్రి 12 గంటల వరకూ మహిళా కార్మికులు నైట్ షిఫ్ట్ చేశారు. డ్యూటీ దిగిన తర్వాత 30 మంది కార్మికులు ఫ్యాక్టరీకి చెందిన మినీబస్సులో సెంట్ ఆన్స్ స్కూల్ వద్ద ఉన్న తమ ఫ్యాక్టరీ క్వార్టర్స్‌కు బయల్దేరారు. బస్సును డ్రైవర్ జయరాజు అతివేగంగా నడపడంతో అదుపు తప్పి బోల్తా పడిందని విశాఖ జిల్లా నక్కపల్లి మండలం రాజీపేట గ్రామానికి చెందిన బాధితురాలు పిక్కి సత్యవేణి శుక్రవారం తెల్లవారుజామున 2.45 గంటలకు వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఘటనలో ఒడిశా రాష్ట్రం రాయఘడ్ జిల్లా ముకుందాపురం మండలం చిటికపొంగ గ్రామానికి చెందిన ఉర్లక కళావతి (23) అలియాస్ లిజా, ఒడిశా రాష్ట్రం గజపతి జిల్లా గైబ మండలం సరికా గ్రామం కాశీనగర్‌కు చెందిన సబరా సుందరి (19) అక్కడికక్కడే దుర్మరణం చెందారు. ఈ ఘటనలో 17 మంది గాయపడగా ప్రభుత్వాసుపత్రికి తరలించి అక్కడి నుంచి మెరుగైన చికిత్స నిమిత్తం ప్రైవేట్ ఆస్పత్రికి పంపారు. ఒడిశాకు చెందిన గురుబారి నాయక్, నాయక్ సీమా అనే మహిళలకు తీవ్రగాయాలు కావడంతో ఐసీయూలో ఉంచారు. ఒడిశాకు చెందిన బిరుసువా గొయాంగో, విశాఖ జిల్లాకు చెందిన పిక్కి రాము అనే ఇద్దరు మహిళలు ఆస్పత్రిలోనే చికిత్స పొందుతున్నారు. మిగిలిన వారికి స్వల్పగాయాలు కావడంతో వారికి చికిత్స చేసి పంపించారు.

కేసు నమోదు

పిక్కి సత్యవేణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు భీమవరం వన్‌టౌన్ ఎస్సై ఎస్.సత్యసాయి తెలిపారు. డ్రైవర్ జయరాజును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నరసాపురం డీఎస్పీ టి.ప్రభాకరబాబు, సీఐ డి.వెంకటేశ్వరరావు ఘటనా స్థలాన్ని పరిశీలించి ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను చూసి వివరాలు తెలుసుకున్నారు. బస్ ఫిట్‌నెస్‌లో ఉందోలేదో వివరాలు సేకరిస్తున్నామన్నారు.

వివరాలు గందరగోళం

మృతులు, బాధితులంతా ఒడిశా, విశాఖకు చెందిన వారు కావడంతో వివరాలు తెలియక గందరగోళం నెలకొంది. ఎట్టకేలకు పోలీసులు పేర్లు సేకరించగలిగినా మృతుల పేర్లు ఎవరెవరివో తెలియలేదు. ఫ్యాక్టరీ యాజమాన్యాన్ని బాధితుల ఆధార్ కార్డులు తీసుకురమ్మని పోలీసులు కోరినా సాయంత్రం వరకూ అందచేయలేదు. మృతదేహాలు అనాథలుగా ప్రభుత్వాసుపత్రి మార్చురీలోనే సాయంత్రం వరకూ ఉన్నాయి. అక్కడ కనీసం ఎవరూ లేరు. సాయంత్రం 4 గంటల సమయంలో మృతురాలు సుందరి కుటుంబ సభ్యులు ఒడిశా నుంచి రావడంతో ప్రభుత్వాసుపత్రిలో మృతదేహాన్ని గుర్తించడంతో ఆచూకీ తెలిసింది.

అంతా నిరుపేదలే

బాధితులంతా నిరుపేదలే. కష్టాన్ని నమ్ముకుని ఎక్కడో ఒడిశా, విశాఖ ప్రాంతాల నుంచి ఇక్కడ పనిచేసేందుకు వచ్చారు. మృతులు ఇద్దరూ ఆదివాసీలు. మిగిలిన చాలామంది కూడా ఆదివాసిలే. గాయపడిన 17 మందిలో పిక్కి సత్యవేణి, పిక్కోలు కాసులమ్మ, పిక్కి రాము అనే ముగ్గురు మహిళలు మాత్రం విశాఖ జిల్లాకు చెందిన వారు.

కార్మికుల వయసు 17 నుంచి 18 ఏళ్లు

అశ్వినీ రొయ్యల ఫ్యాక్టరీలో పనిచేస్తూ సంఘటనలో స్వల్పంగా గాయపడిన వారిలో 17 నుంచి 18 ఏళ్ల వయసు వారు కూడా ఉన్నారు. పోలీసుల రికార్డు ప్రకారం 18 ఏళ్ల వయసు కలిగిన వారు ఆరుగురు ఉండగా, ఇద్దరికి 17 ఏళ్ల వయసు ఉంది.

రక్షణ చర్యలు శూన్యం

రొయ్యల ఫ్యాక్టరీ నుంచి సుమారు 2 కి.మీ దూరంలో ఉన్న ఫ్యాక్టరీ క్వార్టర్స్‌కు మహిళలు అర్ధరాత్రి చేరుకునే సమయంలో మినీ బస్సులో ఎటువంటి ఎస్కార్ట్‌ను ఏర్పాటు చేయలేదని విమర్శలు వినిపిస్తున్నాయి. బ్రేక్ ఇన్‌స్పెక్టర్ రమణ ఘటనా స్థలానికి వెళ్లి బస్సును పరిశీలించారు. ఫిట్‌నెస్, పత్రాలు సరిగా ఉన్నాయా విచారిస్తున్నట్టు తెలిపారు. భీమవరంలోని ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ కార్యాలయంలో సిబ్బందిని అశ్వినీ ఫ్యాక్టరీ మినీబస్సు ప్రమాద సంఘటన వివరాలను విలేకరులు చెప్పి ఫ్యాక్టరీ నిబంధనల గురించి ఆరా తీయగా ఇన్‌చార్జ్ ఇన్‌స్పెక్టర్ మోహనరావు అందుబాటులో లేరు.

భార్యను హింసించిన భర్తకు జైలు

తణుకు : భార్యను చిత్రహింసలకు గురి చేస్తూ చంపుతానని బెదిరించిన భర్తకు మూడు నెలలు జైలు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి శుక్రవారం తీర్పు చెప్పారు. తణుకు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కేపీ స్వామి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణానికి చెందిన సంగిశెట్టి జ్యోతి తన భర్త మండపేట మండలం కేశవరం గ్రామానికి చెందిన సంగిశెట్టి శ్రీనివాసరావు తనను కొడుతూ చంపుతానని బెదిరిస్తున్నాడని పేర్కొంటూ 2012 మే 2న పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసిన అప్పటి ఎస్సై కె.శ్రీనివాసకుమార్ దర్యాప్తు చేపట్టారు. వాదోపవాదాలు అనంతరం మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి కె.శివశంకర్ నిందితుడు శ్రీనివాసరావుకు మూడు నెలలు జైలు శిక్ష, రూ.వెయ్యి జరిమానా విధించారు. ప్రాసిక్యూషన్ తరపున జీఎన్‌వీ నాగమణి వాదించగా సీఐ కేపీ స్వామి, పట్టణ ఎస్సై డి.ఆదినారాయణ సహకరించారు.

విద్యుదాఘాతానికి వ్యక్తి మృతి



నడిపల్లి లోవరాజు

గోపాలపురం : గోపాలపురం మండలం గుడ్డిగూడెం చెరువు వద్ద విద్యుత్ షాక్‌కు గురై వ్యక్తి మృతిచెందిన ఘటన శుక్రవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తణుకుకు చెందిన ఒక ప్రైవేట్ కేబుల్ వైర్లు రిపేరు చేస్తుండగా కాంట్రాక్ట్ పనులకు వచ్చిన నడిపల్లి లోవరాజు (32) విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. కొనఊపిరితో ఉన్న లోవరాజును గోపాలపురం సీహెచ్‌సీకి తరలించగా మార్గమధ్యలోనే అతను మృతిచెందినట్టు వైద్యులు ధ్రువీకరించారు. లోవరాజు తూర్పుగోదావరి జిల్లా తుని మండలం తొండంగి గ్రామానికి చెందిన వారు. లోవరాజుతో పాటు మరో ఆరుగురు వ్యక్తులు తణుకుకు చెందిన ప్రైవేట్ కేబుల్ పనులు రిపేర్ చేయడానికి కాంట్రాక్ట్ కూలీలుగా వచ్చారు. ప్రమాదవశాత్తూ 11 కేవీ విద్యుత్ వైరుపై కేబుల్ వైరు పడటంతో లోవరాజు మృతిచెందినట్టు తోటి కూలీలు తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై యు.లక్ష్మీనారాయణ చెప్పారు. మృతుడు లోవరాజుపై ఆధారపడి అతని తల్లిదండ్రులు జీవిస్తున్నట్టు కూలీలు చెప్పారు.

మలవ్యర్థశుద్ధి కేంద్రాన్ని ప్రారంభించిన లోకేష్



మలవ్యర్థశుద్ధి కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మంత్రి లోకేష్

నరసాపురం : పట్టణంలో గోదావరి గట్టున స్వచ్ఛాంధ్ర మిషన్‌లో భాగంగా బిల్‌గేట్స్‌కు చెందిన అంతర్జాతీయ సేవా సంస్థ బిల్ మిలిండా గేట్స్ ఫౌండేషన్ రూ.1.50 కోట్లతో నిర్మించిన మలవ్యర్థశుద్ధి కేంద్రాన్ని రాష్ట్ర ఐటీ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. దేశంలోనే తొలిసారిగా ఇలాంటి ప్లాంట్ నెలకొల్పడం జరిగిందన్నారు. మున్సిపల్ పాలకవర్గం మంత్రి లోకేష్‌ను సత్కరించింది. ఈ కార్యక్రమంలో మంత్రులు పత్తిపాటి పుల్లారావు, కొల్లు రవీంద్ర, పితాని సత్యనారాయణ, మున్సిపల్ ప్రిన్సిపల్ సెక్రటరీ కె.వలవన్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండీ మురళీధర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ కాటంనేని భాస్కర్, ఎమ్మెల్యే బండారు మాధవనాయుడు, మున్సిపల్ చైర్‌పర్సన్ పసుపులేటి రత్నమాల, మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు పాల్గొన్నారు. అంతకుముందు ఇరిగేషన్ గెస్ట్‌హౌస్ వద్దకు మంత్రి లోకేష్ సాయంత్రం 6 దాటిన తరువాత వచ్చారు. లోకేష్ పర్యటనలో జనం లేనప్పటికి, ఆసక్తి చూపనప్పటికీ అధికార పార్టీ హడావిడి ఎక్కువగా కనిపించింది. ముఖ్యంగా పోలీసులు ఎలాంటి హంగామా లేనప్పటికీ ట్రాఫిక్ నిలుపుదల, మళ్లింపులతో హడావిడి చేయడంపై ప్రజలు అసహనం వ్యక్తం చేశారు.

టూరిస్ట్ వీసాతో ఏజెంట్ మోసం



షార్జా నుంచి సోషల్ మీడియాలో మాట్లాడుతున్న బాధితుడు పృథ్వీ

తణుకు : ఎలక్ట్రీషియన్ ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి టూరిస్ట్ వీసాపై షార్జాకు పంపిన ఏజెంట్ తనను మోసం చేశాడంటూ ఒక బాధితుడు వాపోయాడు. కుంచనపల్లి గ్రామానికి చెందిన పృథ్వి అనే వ్యక్తి సోషల్ మీడియాలో అక్కడి నుంచి తన గోడును వెళ్లబోసుకున్నాడు. తణుకు పట్టణానికి చెందిన రాయల్ ట్రావెల్స్ యజమాని నర్సింహరాజు ద్వారా తాను షార్జా వచ్చి మోసపోయానని చెబుతున్నారు. ఈ మేరకు సంబంధిత వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. తన వద్ద రూ.80 వేలు తీసుకుని ఎలక్ట్రీషియన్ ఉద్యోగం ఉందని గతేడాది నవంబర్ 15న షార్జా వచ్చానని చెప్పాడు. షార్జాలో ఖాన్ అనే ఏజెంట్ తనను హెల్పర్‌గా పనిచేయాలని చెప్పాడన్నారు. అన్ని పనులు చేయాలని చెప్పడంతో పాటు తనను తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారని వాపోయాడు. టూరిస్ట్ వీసా గడువు తీరిపోవడంతో డబ్బులు కట్టమంటున్నారని చెబుతున్నాడు. దీనిపై స్పందించిన తణుకు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కేపీ స్వామి రాయల్ ట్రావెల్స్ యజమాని నర్సింహరాజును స్టేషన్‌కు పిలిపించి విచారించినట్టు చెప్పారు. పూర్తి వివరాలను ఉన్నతాధికారులకు నివేదించనున్నట్టు సీఐ వివరించారు.

చినబాబు పర్యటనలో
జేబుదొంగల చేతివాటం

నరసాపురం : జేబుదొంగలు హల్‌చల్ చేయడంతో చినబాబు నరసాపురం పర్యటనలో తెలుగుతమ్ముళ్లు లబోదిబోమన్నారు. 10 మంది పైనే బాధితులు రూ.1.67 లక్షలు పోగొట్టుకున్నారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలే కాకుండా కొందరు ఉద్యోగులు కూడా సొమ్ములు పోగొట్టుకున్న వారిలో ఉంటడం విశేషం. మంత్రి లోకేష్ పట్టణంలో గోదావరి గట్టున మలవ్యర్థశుద్ధి కేంద్రాన్ని ప్రాంభించారు. మంత్రి వచ్చేటప్పటికే చీకటి పడటం, ప్లాంట్ ప్రారంభ కార్యక్రమం వద్ద లైటింగ్ లాంటి సదుపాయాలు కల్పించకపోవడంతో దొంగలు చేతివాటం చూపించారు. యలమంచిలి మండలం బాడవ గ్రామానికి చెందిన రావిసూర్యనారాయణ చీటీ సొమ్ము సరిపెట్టడానికని పట్టణానికి వచ్చి లోకేష్ కార్యక్రమానికి హాజరవ్వడంతో అతని జేబులోని రూ.88 వేలు దొంగలపాలైంది. మున్సిపల్ వైస్ చైర్మన్ రూ.14 వేలు, మున్సిపల్ ఆర్ఐ శివాజీ రూ.21,600, టీడీపీ నాయకుడు దొండపాటి రవీంద్ర రూ.10 వేలు, గన్నా బాబూరావు రూ.21,200, కె.నర్సింహారావు రూ.7 వేలు పోగొట్టుకున్నారు. ఇంకా రూ.5 వేలు, రూ.3 వేలు పోగొట్టుకున్నట్టుగా 10 మంది వరకూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. మొత్తం పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితుల సొమ్ము రూ.1.68 లక్షలు లెక్కకు వచ్చింది. ఇంకా ఫిర్యాదు చేయని బాధితులు మరికొందరు ఉన్నట్టు సమాచారం. ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్టుగా తెలిసింది. పట్టణంలో మంత్రి నారా లోకేష్ పర్యటన కేవలం 15 నిమిషాలు మాత్రమే సాగింది. పట్టణానికి రావడం, ర్యాలీగా గోదావరిగట్టుకు వెళ్లి ప్లాంట్ ప్రారంభించి మొగల్తూరు వెళ్లి పోయారు. ఈలోగానే దొంగలు తమ చేతివాటం చూపించారు.

మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి జైలు

ఏలూరు (సెంట్రల్) : మద్యం సేవించి వాహనం నడుపుతూ పోలీసుల తనిఖీలో పట్టుబడిన వ్యక్తికి రెండు రోజులు జైలు శిక్ష విధిస్తూ న్యాయస్థానం తీర్పు తెలిపింది. ఏలూరుకు చెందిన పెనుగొండ యోహాన్ మద్యం సేవించి వాహనం నడుపుతున్నాడు. ట్రాఫిక్ పోలీసులు తనిఖీల్లో పట్టుబడడంతో పోలీసులు అతడిని న్యాయస్థానం ముందు హాజరుపరిచారు. దాంతో న్యాయస్థానం అతడికి రెండు రోజుల జైలు శిక్ష, రూ.500 జరిమానా విధిస్తూ ఎక్సైజ్ బెంచ్ కోర్టు న్యాయమూర్తి టీఎస్.ప్రదీప్ శుక్రవారం తీర్పును చెప్పారు.

పశ్చిమగోదావరి | శనివారం | జనవరి | 6 | 2018 సాక్షి

భవిష్యం

మేషం: ముఖ్య నిర్ణయాలలో మార్పులు వచ్చే అవకాశం ఉంది. అనుకోని ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. దైవ దర్శనాలు చేసుకుంటారు. వృత్తి, వ్యాపారాలు మందగిస్తాయి.

వృషభం: పనుల్లో స్వల్ప అవరోధాలు. ప్రయాణాలు చేయాల్సి వస్తుంది. ఆరోగ్య భంగం. రుణాలు చేయాల్సి వస్తుంది. వ్యాపారాలు, ఉద్యోగాలలో నిరాశ.



మిథునం: బాకీలు వసూలు అవుతాయి. ఆలయాలు సందర్శిస్తారు. పరిచయాలు పెరుగుతాయి. ఇంటాబయటా అనుకూలం. వ్యాపారవృద్ధి. ఉద్యోగులకు హోదాలు.

కర్కాటకం: కుటుంబ సమస్యలు. ఆస్తి వివాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో ఒడిదుడుకులు.

సింహం: అప్రయత్న కార్యసిద్ధి. పోటీపరీక్షల్లో విజయం. ఆప్తుల నుంచి ఆహ్వానాలు. నూతన కార్యక్రమాలకు శ్రీకారం. వృత్తి, వ్యాపారాలలో అనుకూల పరిస్థితులు.

కన్య: కొత్త రుణాలు చేస్తారు. దూర ప్రయాణాలు చేసే అవకాశం ఉంది. ఆరోగ్య భంగం. బంధువులతో మాటపట్టింపులు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిళ్లు.

తుల: ఉద్యోగయత్నాలు కలసివస్తాయి. సంఘంలో గౌరవం. కుటుంబంలో శుభకార్యాలు. ఆర్థికాభివృద్ధి. వృత్తి, వ్యాపారాలు సజావుగా కొనసాగుతాయి.

వృశ్చికం: నూతన ఉద్యోగ యోగం. ముఖ్య నిర్ణయాలు. మీ ఆశయాలు నెరవేరతాయి. స్థిరాస్తి లాభం. వ్యాపారులకు ఊహించని లాభాలు. ఉద్యోగులకు ప్రమోషన్లు.

ధనుస్సు: శ్రమకు ఫలితం కనిపించదు. ఉద్యోగ యత్నాలు నిరాశ కలిగిస్తాయి. ముఖ్యమైన పనులు ముందుకు సాగవు. వ్యాపార, ఉద్యోగాలు నిరుత్సాహపరుస్తాయి.

మకరం: బంధువుల నుంచి సమస్యలు. ఆర్థిక ఇబ్బందులు. ప్రయాణాలు వాయిదా వేస్తారు. వ్యాపారాలలో గందరగోళం. ఉద్యోగులకు బాధ్యతలు పెరుగుతాయి.

కుంభం: కొత్త మిత్రులు పరిచయం అవుతారు. శుభవార్తలు అందుతాయి. వ్యవహారాలలో అనుకూలత. సంఘంలో గౌరవం పెరుగుతుంది. వ్యాపార, ఉద్యోగాలలో సమస్యలు అధిగమిస్తారు.

మీనం: విద్యార్థులు శుభవార్తలు అందుకునే అవకాశం ఉంది. వ్యవహార విజయం. ఆహ్వానాలు, గ్రీటింగ్‌లు అందుతాయి. దైవ దర్శనాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఉత్సాహవంతంగా ఉంటుంది.

– సింహంభట్ల సుబ్బారావు

జీపీఎఫ్ నుంచి అడ్వాన్స్ పొందండిలా..

నిడమర్రు : ఉద్యోగులు తమ ఆర్థిక అవసరాలకు సాధారణ భవిష్యనిధిలో నిల్వ ఉన్న మొత్తం నుంచి అడ్వాన్స్ రూపంలో కొంత మొత్తం తీసుకోవచ్చు. ఈ నగదు ఉపసంహరణకు సంబంధించిన నిబంధనలు,మార్గదర్శకాలు తెలుసుకుందాం.

తాత్కాలిక అడ్వాన్స్‌లు:

ఈ తాత్కాలిక అడ్వాన్స్ రూపంలో 10 రకాలుగా రుణం మంజూరు చేస్తారు. ఇది సాధారణంగా 3 నెలల జీతం లేక మొత్తం మిగులులో సగభాగం. ఏది తక్కువ అయితే అది మంజూరు చేస్తారు. కొన్ని సందర్భాల్లో మాత్రం మంజూరుచేసే అధికారి విచక్షణకు లోబడి 3/4 మొత్తం మిగులును మంజూరు చేస్తారు.

- చందాదారుడికిగానీ, తన కుటుంబ సభ్యులకు దీర్ఘవ్యాధులకు నయం చేయు సందర్భంలో..ఇతర దేశాల్లో ఉన్నతవిద్య కోసం సాధారణ, సాంకేతిక, వైద్య విద్య కోసం, దేశంలోని ఇతర ప్రాంతాల్లో చదువు కోసం
- మతపరమైన ధార్మిక కార్యక్రమాలు నిర్వహించే నిమిత్తం, న్యాయ సంబంధ ఖర్చులకు, తన విధినిర్వణలో భాగంగా ప్రభుత్వేతర సంస్థలతో న్యాయపరమైన ఖర్చులకు.. ప్రభుత్వపరంగా ఏర్పడిన న్యాయవివాదాలు ఎదుర్కొనుటకు
- ఇల్లు నిర్మాణం, కొనుట నిమిత్తం అయిన అప్పులు తీర్చే నిమిత్తం.. ఇంటి మరమ్మతులకు, ఇంటి స్థలం మాత్రమే కొనుటకు లేక సంబంధిత అప్పు తీర్చుటకు.. పదవీ విరమణ చేయుటకు ఆరు నెలలు ముందుగా పొలంగానీ, వ్యాపార, వాణిజ్యపరమైన స్థలం కాని కొనుటకు, మోటర్ సైకిల్ కొనుగోలు నిమిత్తం

మంజూరైన రుణం చెల్లించే విధానం:

సాధారణ కారణాలపై తీసుకున్న అప్పుకు 12–24 వాయిదాలల్లోను, ప్రత్యేక కారణాలతో తీసుకున్న అప్పు అనుసరించి 24 నుంచి 36 వాయిదాలల్లో తిరిగి చెల్లించాలి.

- తిరిగి చెల్లించనవసరం లేని అడ్వాన్సులు: సాధారణ భవిష్యనిధిలో నిల్వయున్న మొత్తం నుండి కొంత శాశ్వతంగా కింది కారణాలపై తీసుకొనవచ్చు. ఈ మొత్తం తిరిగి చెల్లించాల్సిన అవసరం లేదు.
- 20 ఏళ్ల సర్వీసు నిండిన మరియు పదేళ్లలోపు ఉద్యోగ విరమణ చేయువారికి, 3 నెలల వేతనం గానీ, 1/2 బ్యాలన్సు మొత్తంగాని లేక ప్రత్యేక పరిస్థితిలో 10 నెలల బేసిక్ పే వరకు మంజూరు చేస్తారు. దీనికి విద్యాపరమైన ఉన్నత కోర్సులు చదువుకొనుటకు, అందు నిమిత్తం ప్రయాణ ఖర్చుల కోసం మంజూరు చేస్తారు. పెళ్లి, ఇతర కుటుంబపరమైన కార్యాలు, ఆరోగ్యపరమైన వ్యవహారాలు నిర్వహించుటకు ఈ అడ్వాన్స్ చెల్లిస్తారు.
- ఇల్లు నిర్మించుకోవడానికి, మరమ్మతులకు అడ్వాన్స్ చెల్లించాలంటే 15 ఏళ్ల సర్వీసు నిండాలి. ఇంటి పునర్నిర్మాణాలకు పదవీ విరమణకు ముందు పదేళ్ల సర్వీసు మిగిలి ఉన్నవారికి, అన్ని అనుమతులతో కూడిన ఇంటికి సంబంధించిన నకళ్లు ఉన్నప్పుడు 3/4 భాగం జీపీఎఫ్ మొత్తంలో మంజూరు చేస్తారు.
- వ్యవసాయ భూమి కొనుక్కోవటానికి వాణిజ్యపరమైన షాపులు కొనుటకు కూడా పార్ట్ ఫైనల్ అడ్వాన్సు 1/2 భాగంగాని లేదా 6 నెలల పే గానీ మంజూరు చేస్తారు.

మరిన్ని నిబంధనలు..

తాత్కాలిక అడ్వాన్సుగాని, పార్ట్ ఫైనల్ గాని ఒక ఆర్థిక సంవత్సరంలో రెండు సార్లు మించరాదు/ ఒక అడ్వాన్సుకు మరో అడ్వాన్స్‌కు మధ్య ఆరు నెలల వ్యవధి తప్పక ఉండాలి.

బూస్టర్ స్కీం

జీపీఎఫ్ చందాదారుడు ఆకస్మికంగా మరణించిన సందర్భంలో అదనపు ప్రయోజనంగా మరణానికి మూడేళ్ల ముందు తన ఖాతాలో గెజిటెడ్ వారికి రూ.8 వేలు బ్యాలెన్స్, నాన్ గజిటెడ్ ఉద్యోగులకు రూ.6 వేలు, చివరి గ్రేడ్ వారికి రూ.2 వేలు తప్పక ఉండాలి. అలాంటి వారికి సరాసరి నెల వరకూ రూ.20 వేలు మించకుండా చెల్లిస్తారు.


మంజూరు అధికారం ఇలా...

- జిల్లాస్థాయి కార్యాలయంలో: ఎన్జీవోలు అందరికీ డ్రాయింగ్ అధికారి మంజూరు చేయవచ్చు. అయితే డ్రాయింగ్ అధికారి గెజిటెడ్ కానిచో తర్వాత ఉన్న గెజిటెడ్ అధికారి మంజూరు చేస్తారు.
- ఉపాధ్యాయులకు: ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో పనిచేసే టీచర్స్‌కు సంబంధిత హెచ్‌ఎం, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో పనిచేయు ఉపాధ్యాయులకు మండల విద్యాధికారి, హైస్కూల్ హెచ్‌ఎంలకు డీవైఈఓలు ఈ అడ్వాన్స్‌లు మంజూరు చేసి ట్రెజరీల ద్వారా డ్రా చేస్తారు.
- జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో పనిచేయు ఉపాధ్యాయులకు ప్రధానోపాధ్యాయులు, మండల పరిషత్ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో పనిచేయు ఉపాధ్యాయులకు మండల విద్యాధికారి సదరు అడ్వాన్స్/రుణం మంజూరు చేసి, ఆ ఉత్తర్వులను జెడ్పీ సీఈవోకి పంపి సదరు సొమ్మును డ్రాచేసి సంబంధిత టీచర్స్ బ్యాంక్ ఖాతాల్లో జమచేయమని కోరతారు.
- జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం, బోధనేతర సిబ్బందికి వారి దరఖాస్తులపై జెడ్పీ డిప్యూటీ సీఈవో అడ్వాన్స్‌లు మంజూరు చేస్తారు.

ధరలు

చేపలు (భీమవరం) (కేజీ రూ.)

శీలావతి–105 కట్ల–105




వనామీ రొయ్యలు (భీమవరం)

30 కౌంటు 430, 40 కౌంటు 375

50 కౌంటు 345, 60 కౌంటు 315

70 కౌంటు 300, 80 కౌంటు 280

90 కౌంటు 260, 100 కౌంటు 240



నిమ్మకాయలు (ఏలూరు)

గరిష్ఠం : 1400 కనిష్ఠం : 1000

సగటు : 1200

ఏలూరు వాతావరణం

గరిష్ఠం : 29.6 | కనిష్ఠం : 19.0



నేడు : ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది. తేమ వాతావరణంతో పగలు ఆహ్లాదకరం. రాత్రి ఆకాశం నిర్మలం

గరిష్ఠం 30 డి.సె. కనిష్ఠం 18 డి.సె.



రేపు: పిల్ల గాలులు వీస్తాయి. ఆకాశం పాక్షికంగా మేఘావృతం. తేమ వాతావరణంతో పగలు ఆహ్లాదం. రాత్రి ఆకాశం నిర్మలం.


గరిష్ఠం 30 డి.సె. కనిష్ఠం 18 డి.సె.



సోమవారం : పిల్ల గాలులు వీస్తాయి. పాక్షికంగా మేఘావృతం. తేమ వాతావరణంతో పగలు ఆహ్లాదం. రాత్రి ఆకాశం నిర్మలం.

గరిష్ఠం 31 డి.సె. కనిష్ఠం 19 డి.సె.

తిరుమల సమాచారం



తిరుమలలో శుక్రవారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 15 కంపార్ట్‌మెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	– ఖాళీ లేవు
రూ.50 గదులు	– ఖాళీ లేవు
రూ.100 గదులు	– ఖాళీ లేవు
రూ.500 గదులు	– ఖాళీ లేవు

సేవలు

సహస్ర దీపాలంకరణ	– ఖాళీ లేవు
వసంతోత్సవం	– ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం	– ఖాళీ లేవు

రైల్వే సమాచారం

తాడేపల్లిగూడెం

తాడేపల్లిగూడెం నుంచి విశాఖపట్నం వైపు

ట్రైన్ నం	పేరు	నుంచి-వరకు	సమయం
12728	గోదావరి ఎక్స్‌ప్రెస్	హైదరాబాద్– విశాఖపట్నం	00:40
12740	గరీబ్‌రథ్	సికింద్రాబాద్– విశాఖపట్నం	03:13
18048	అమరావతి	వాస్కోడిగామా– హౌరా(సోమ,బుధ, శుక్ర, శని)	04:17
12738	గౌతమి	సికింద్రాబాద్– కాకినాడ పోర్టు	04:38
17487	తిరుమల	తిరుపతి– విశాఖపట్నం	04:58
18510	నాందేడ్	నాందేడ్–విశాఖపట్నం(సోమ, గురు, శుక్ర)	05:13
12829	సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్	చెన్నై– భువనేశ్వర్ (శని)	05:33
67300	పాసింజర్	విజయవాడ–రాజమండ్రి	06:58
12718	రత్నాచల్	విజయవాడ –విశాఖపట్నం	07:22
12840	మెయిల్	చెన్నై–హౌరా	07:58
18464	ప్రశాంతి	బెంగళూరు– భువనేశ్వర్	08:13
12864	లింక్	నిజాముద్దీన్–విశాఖపట్నం	08:23
13352	బొకారో	అలెప్పీ –టాటానగర్	08:48
17222	ఎల్‌టీటీ	లోకమాన్యతిలక్– కాకినాడ (సోమ, శుక్ర)	10:24
57225	పాసింజర్	విజయవాడ–విశాఖపట్నం	10:52
12864		యశ్వంత్‌పూర్–హౌరా	10:58
17238	సింహాద్రి	గుంటూరు– విశాఖపట్నం	11:13
12804	స్వర్ణజయంతి	నిజాముద్దీన్– విశాఖపట్నం(సోమ, గురు)	12:38
12806	జన్మభూమి	సికింద్రాబాద్– విశాఖపట్నం	14:58
57257	పాసింజర్	తిరుపతి– కాకినాడ పోర్టు	15:03
11019	కోనార్క్	ముంబై– భువనేశ్వర్	15:38
22808	ఏపీ ఎక్స్‌ప్రెస్	సంత్రాగచ్చి–చెన్నై(ఆది,గురు)	15:48
12842	కోరమాండల్	చెన్నై– హౌరా	1638
17205	షిర్డీ ఎక్స్‌ప్రెస్	సాయినగర్ షిర్డీ–కాకినాడ టౌన్(సో,బుధ,శుక్ర)	16:58
18646	ఈస్ట్‌కోస్ట్	హైదరాబాద్–హౌరా	18:14
57231	పాసింజర్	విజయవాడ–కాకినాడ పోర్టు	19:23
67261	పాసింజర్	విజయవాడ–రాజమండ్రి	20:43
12704	ఫలక్‌నుమా	సికింద్రాబాద్–హౌరా	22:59
57271	పాసింజర్	విజయవాడ– రాయగడ	23:19

బుల్లితెర


SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30	గుడ్ మార్నింగ్
ఉ.07.30	కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.08.00	న్యూస్ ఫీచర్
ఉ.08.30	రీజనల్ న్యూస్
ఉ.09.30	మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.30	న్యూస్ ఫీచర్
ఉ.11.30	పొలిటికల్ కారిడార్
మ.12.00	మూవీ మ్యాటర్స్
సా.04.30	మార్గం
సా.05.00	స్పీడ్ న్యూస్
సా.05.30	ఉర్దూ న్యూస్
సా.06.00	రీజనల్ న్యూస్
రా.08.00	సాక్షి న్యూస్
రా.08.30	బతుకు చిత్రం
రా.09.00	న్యూస్ 360
రా.09.30	జ్యూక్ బాక్స్
రా.10.30	మూవీ మ్యాటర్స్


W

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్

ఉ.07.00 సిరి సిరి మువ్వ
ఉ.09.30 సీతాకోకచిలుక
మ.12.00 రణధీర
సా.06.00 పెళ్లాంతో పనేంటి
రా.09.00 అదృష్టం




మూవీస్ నౌ

ఉ.10.20 శాన్ ఆండ్రియాస్
మ.12.35 క్యాసినో రాయల్
మ.03.30 ద యాక్సిడెంటల్ స్పై
సా.05.15 ఎపిక్ మూవీ
రా.09.00 జర్నీ 2




హెచ్‌బీవో

ఉ.07.28 ఆల్మోస్ట్ హీరోస్
ఉ.10.41 కొల్లాటరల్ బ్యూటీ
మ.12.27 ద డార్క్ నైట్ రైజెస్
సా.05.16 పుస్ ఇన్ బూట్స్
రా.09.00 ద కంజ్యూరింగ్



స్టార్ మూవీస్

ఉ.06.08 హోటల్ ట్రాన్సిల్వేనియా
ఉ.07.55 బేబీస్ డే ఔట్
మ.01.52 డాక్టర్ స్ట్రేంజ్
సా.04.11 చైనీస్ జోడియాక్
రా.09.00 థోర్ 2: ద డార్క్ వరల్డ్



మా మూవీస్

ఉ.09.30 దడ
మ.12.00 సాహసం
మ.03.00 రక్షణ
సా.06.00 మన్మథుడు
రా.09.00 ఊకొడతారా ఉలిక్కిపడతారా



జీ సినిమా

ఉ.04.45 బాంబే టు బ్యాంకాక్
ఉ.08.14 శివలింగ
ఉ.11.08 తారే జమీన్ పర్
మ.02.28 బాఘీ
రా.11.44 ఖేల్ పవర్ కా



బంగారం (10 గ్రాములు)
(నరసాపురం)

24 క్యారెట్లు రూ. 29,880

22 క్యారెట్లు రూ. 27,980

వెండి(కిలో) రూ. 38,815

కొబ్బరి (పాలకొల్లు)
(వెయ్యింటికి)

పాతకాయ రూ. 11,000

కొత్తకాయ రూ. 9,600



రిపోర్టర్ల ఫోన్ నంబర్లు : ఆచంట - జేఎం మోహన్, 97053 46806, పెనుగొండ - జి. శ్రీనివాసరావు, 97054 01918, పెనుమంట్ర - ఎస్. జయ రామకృష్ణ, 99081 63555, పోడూరు - బి.చిట్టిబాబు, 73309 35849


అయిన వారికే రేషన్ కార్డులు!

- పేదల దరఖాస్తులు బుట్టదాఖలు
- రేషన్‌కార్డుల జారీలో అర్హులకు ఝలక్
- మీసేవలో దరఖాస్తు చేసుక్ను వారికే కార్డులు
- మీకోసం, ప్రభుత్వ కార్యక్రమాల్లో దరఖాస్తుదారులకు మొండి చేయి

పెనుమంట్ర:

అడిగిన వారందరికీ రేషన్ కార్డులు.. అర్హత ఉన్న వారందరికీ ప్రభుత్వ పథకాలు అంటూ ప్రగల్భాలు పలుకుతున్న పాలకుల మాటలకు ఆచరణకు పొంతన కరువైంది. ముఖ్యంగా జన్మభూమి కార్యక్రమం ద్వారా ఇబ్బడి ముబ్బడిగా పథకాలు అందిస్తున్నట్టు ప్రభుత్వం ప్రచారం చేసుకుంటోంది. అర్హత ఉన్న వారికి కనీసం రేషన్‌కార్డు కూడా మంజూరు కాక బావురుమంటున్న పరిస్థితి కనిపిస్తోంది. సాంకేతికను అందిపుచ్చుకుని ప్రభుత్వ పాలన ముందుకు సాగుతోందని చెబుతున్న ప్రభుత్వాధినేతలు అదే సాంకేతికత పేరుతో పేదలను తిప్పలుపెడుతున్నారు. ఇందుకు రేషన్‌కార్డుల జారీ విధానం ఓ ఉదాహరణ..

రేషన్‌కార్డుల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ జనం కాళ్లు అరిగేలా తిరుగుతున్నారు. మీకోసం, గ్రామ సభలు, ఇతర ప్రభుత్వ కార్యక్రమాల్లో తరచు దరఖాస్తులు సమర్పిస్తున్నారు. తాజాగా ప్రభుత్వం నిర్వహిస్తున్న జన్మభూమి గ్రామసభల్లో అర్హులందరికీ రేషన్‌కార్డులు అందజేస్తామని ప్రకటన చేసింది. ఇది కార్యరూపం దాల్చడంలేదు. ఆన్‌లైన్ మతలబు పెట్టి ప్రజలను మభ్యపెడుతోంది.



గత నెలలో రేషన్‌కార్డు కోసం పెట్టిన దరఖాస్తు

రేషన్ కార్డుల జారీలో నేడు జరుగుతున్న మోసాలకు పెనుమంట్ర మండలాన్నే ఉదాహరణగా తీసుకుని పరిశీలిస్తే.. మండలంలోని 18 గ్రామాల నుంచి వందలాది మంది ప్రజలు రేషన్‌కార్డులు కోరుతూ దరఖాస్తులు పెట్టుకున్నారు. అధికారిక లెక్కల ప్రకారం ఇప్పటి వరకు 484 మంది రేషన్‌కార్డులు కావాలంటూ వినతులు అందించారు. ప్రభుత్వ ప్రకటనతో త్వరలోనే తమకు రేషన్ కార్డులొస్తాయని వారు కొండంత ఆశతో ఎదురు చూస్తున్నారు. నేడు జరుగుతున్న జన్మభూమి గ్రామసభల్లో దరఖాస్తు దారుల్లోని కొద్దిమందికి మాత్రమే రేషన్‌కార్డులకు అర్హులుగా ఎంపిక చేశారు. వారికి మాత్రమే జన్మభూమి సభల్లో రేషన్‌కార్డులను అందిస్తున్నారు. గతంలో మీసేవా కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికి మాత్రమే ప్రభుత్వం నేడు కొత్త రేషన్‌కార్డుల మంజూరు చేసింది. మీకోసం, ఇతర ప్రభుత్వ కార్యక్రమాల్లో చేసుకున్న దరఖాస్తులన్నీ బుట్టదాఖలేనని అధికారులు చెప్పకనే చెబుతున్నారు.

మా జీవితాలతో ప్రభుత్వం ఆడుకుంటోంది

నేను గతంలోనే గ్రామ సభలో రేషన్‌కార్డు కోసం దరఖాస్తు అందజేశా. కొందరు నేతల సూచన మేరకు గత నెలలో మరోసారి మీ కోసం కార్యక్రమంలో మళ్లీ దరఖాస్తు అందించాను. ప్రభుత్వ ప్రకటన చూసి నాకు రేషన్‌కార్డు మంజూరు అయ్యిందని ఎంతో ఆశపడ్డాం. కాని పంచాయతీ కార్యాలయానికి వెళ్లి ఆరా తీస్తే కార్డు మంజూరు కాలేదని చెప్పారు. కార్డు కోసం తప్పనిసరిగా మీసేవలోనే దరఖాస్తు చేయాలనే నింబంధన ఉందా? ఎందుకు మాలాంటి వారి జీవితాలతో ప్రభుత్వం ఇలా ఆడుకుంటోంది.

–కర్రి భానుశేఖర్‌రెడ్డి, మార్టేరు

పేదలను వంచిస్తున్న ప్రభుత్వం

నిరుపేద కుటుంబాలను ప్రభుత్వం రేషన్‌కార్డుల పేరుతో దారుణంగా వంచిస్తోంది. దరఖాసు చేసుకున్నా, లేకపోయినా అధికారులే ఇంటింటా తిరిగి అర్హులను గుర్తించి మరీ రేషన్‌కార్డులు అందిస్తారని ముఖ్యమంత్రి ప్రకటన చేశారు. తీరా ఇప్పుడు ప్రభుత్వం నిర్వహించే మీ కోసం కార్యక్రమంలో చేసుకున్న దరఖాస్తులకే తీకాణా లేకపోవడం సిగ్గుచేటు. వైఎస్ హయాంలో అడిగిన వారందరికీ రేషన్ కార్డులిచ్చారు. కాని ఈ ప్రభుత్వం అమలు చేయని హామీలు ఇస్తూ పేదలను మోసగిస్తూ కాలం నెట్టుకొస్తోంది.

– కర్రి వేణుబాబు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు, పెనుమంట్ర మండలం

మీ సేవలో మరోసారి దరఖాస్తు చేయాలి

పెనుమంట్ర మండలంలో కొద్దికాలంలో వివిధ గ్రామసభలు, మీ కోసం కార్యక్రమాలు, మీసేవ కేంద్రాల ద్వారా మొత్తం 484 మంది రేషన్‌కార్డుల కోసం దరఖాస్తు చేశారు. వారిలో మీసేవా కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికి మాత్రమే ఇప్పుడు ప్రభుత్వం రేషన్ కార్డులు మంజూరు చేసింది. ఇలా మండలానికి 161 రేషన్ కార్డులు మంజూరయ్యాయి. మీ కోసంలో అందజేసిన దరఖాస్తులు ఆన్‌లైన్ అయినా, వారంతా మళ్లీ మీ సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం సూచించింది. కాబట్టి వారంతా మరోసారి మీసేవా కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. వారి అర్హతను బట్టి ప్రభుత్వ ఆదేశాల మేరకు తరువాత రేషన్‌కార్డుల అందజేస్తాం

– పి.వెంకట్రావు, తహసీల్దార్, పెనుమంట్ర

క్యాన్సర్ బాధితురాలికి ఆర్థిక సహాయం



పెనుగొండ: శిష్యుడు తల్లి క్యాన్సర్‌తో బాధపడుతుంటే స్పందించిన ఓ ఉపాధ్యాయుడు తన వంతు సహాయాన్ని అందించి సేవా తత్పరత చాటుకున్నాడు. దేవ జెడ్పీ హైస్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న శేషమ్మ చెరువుకు చెందిన పిల్లి విజయకుమార్ తల్లి లక్ష్మి క్యాన్సర్‌తో బాధపడుతోంది. తండ్రి చనిపోవడంతో ఆర్థిక ఇబ్బందులతో మందులు కొనడానికీ సతమతం అవుతున్నాడు. విద్యార్థి స్థితిగతులు చూసి చలించిన పాఠశాలలోని తెలుగు ఉపాధ్యాయుడు సీహెచ్‌ఎస్వీ ప్రసాద్ రూ.3,500 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. బాధిత కుటుంబానికి ఆసరాగా నిలిచి ఆదుకోవాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలి

పెనుగొండ: గ్రామీణ క్రీడలను ప్రోత్సహిస్తే గ్రామీణ క్రీడాకారుల్లోని ప్రతిభ వెలికి వస్తుందని వడలి సర్పంచ్ పీతల మంజుల అన్నారు. వడలి జెడ్పీ హైస్కూల్ వద్ద నిర్వహించిన కబడ్డీ, ముగ్గుల పోటీల్లో విజేతకు బహుమతులు అందజేసారు. క్రీడాకారులను ప్రోత్సహించాల్సిన ఆవశ్యకతను వివరించారు. ఉప సర్పంచ్ సాయిబాబు, హెచ్‌ఎం బొడ్డు వెంకటేశ్వరరావు, పాఠశాల విద్యా కమిటీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి సత్తి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

వినాయకుడికి సంకష్ట హర చతుర్థి పూజలు

పెనుగొండ: సంకష్ట హర చతుర్థి సందర్భంగా సిద్ధాంతంలోని వరసిద్ధి వినాయకుని ఆలయంలో పూజలు వైభవంగా నిర్వహించారు. మండవల్లి రామకుమార్ శర్మ, శివ కృష్ణ శర్మల అర్చకత్వంలో ఉదయం నుంచి పూజలు, నక్కా గణపతి, గంగా భవాని దంపతులచే స్వామివారికి మహార్నశ పూర్వ రుద్రాభిషేకం, గరిక పూజలు నిర్వహించారు. గోత్ర నామాలతో పూజలు చేశారు. కాపిశెట్టి లక్ష్మీ నారాయణ, సాధనాల రమేష్, గంధ్రోతు సత్తిబాబు దంపతులు, ఆలయ ఈవో చిట్టూడి నాగ మునేశ్వరరావు పాల్గొన్నారు.


సిద్ధాంతంలో వరసిద్ధి వినాయకునికి ఆవు పెరుగుతో అభిషేకం

'భవిత' సేవలు వినియోగించుకోండి

పెనుగొండ: దివ్యాంగ విద్యార్థులకు భవిత కేంద్రంలో అందించే సేవలను వినియోగించుకోవాలని ఎంఈఓ మిరియాల కృష్ణారావు అన్నారు. శుక్రవారం మండల మానవ వనరుల కేంద్రంలో నిర్వహించిన ఫిజియో థెరపి శిబిరాన్ని ఆయన పర్యవేక్షించారు. సర్వశిక్ష అభియాన్ ద్వారా దివ్యాంగులకు నెలకు రూ.300 ట్రాన్స్‌పోర్టు అలవెన్సు చెల్లిస్తున్నామన్నారు. విద్యార్థులకు అవసరమైన స్పీచ్ థెరపీ, ఇతర ఉపకరణాలను అందించడమే కాకుండా ప్రతి రోజూ శిక్షణ ఇస్తారన్నారు. ప్రతి మంగళవారం భవిత కేంద్రంలో ఫిజియో థెరపీ శిబిరం నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఐఈఆర్‌టీ ఉపాధ్యాయులు వి.అనంత నాగలక్ష్మి, ఎస్‌ఎంపీ గణేష్, ఫిజియోథెరపిస్ట్ ఎ.జగదీష్, కేర్‌టేకర్ పి.అమ్మాజీ పాల్గొన్నారు.

కోర్టు ఉత్తర్వులను గౌరవించాలి

పెనుగొండ:

సంప్రదాయాల పేరుతో నిర్వహించే కోడి పందేలపై హైకోర్టు ఉత్తర్వులను ప్రజలు గౌరవించాలని పెనుగొండ సర్పంచ్ యాదాల ఆశా జ్యోతి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం పెనుగొండ పంచాయతీ ఆవరణలో కోడి పందేలపై పోలీసు శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. సంప్రదాయాల పేరుతో కోట్లాది రూపాయల జూదంతో పేదవారు నష్టపోతున్నారన్నారు. అంతేగాకుండా మూగజీవాలను బలిఇస్తున్నారన్నారు. సంక్రాంతి సంబరాలను వాలీబాల్, కబడ్డీ వంటి క్రీడలతో ఆనందోత్సాహాలతో గడుపుకోవాలన్నారు. తహసీల్దారు బొడ్డు శ్రీనివాసరావు, ఎస్సై బీవై కిరణ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి జీవీవీ సత్యనారాయణ పాల్గొన్నారు.


కోడి పందేలపై హైకోర్టు ఉత్తర్వుల నేపథ్యంలో పెనుగొండ పంచాయతీ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన అవగాహన సదస్సు

విద్యావికాసంపై చర్చ

జన్మభూమి కార్యక్రమంలో భాగంగా నాల్గో రోజు శుక్రవారం పెనుగొండ పంచాయతీ వద్ద నిర్వహించిన సభలో విద్యా వికాసంపై చర్చ నిర్వహించారు. పాఠశాలలు, వసతి గృహాలు, సదుపాయాలు, నాణ్యమైన విద్యపై చర్చించారు. సర్పంచ్ ఆశాజ్యోతి, గ్రామ కార్యదర్శి జీవీవీ సత్యనారాయణ పాల్గొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్



PLOT FOR SALE

■సంక్రాంతి భోనాంజ. చ॥గ॥3999/-లకే DTCP ప్లాట్లు, రాజమండ్రి ఎయిర్ పోర్ట్ వద్ద & రాజానగరంలో వెంటనే ఇంటి నిర్మాణంనకు అన్ని హంగులతో తక్షణ రిజిస్ట్రేషన్‌కు సంక్రాంతి ఆఫర్ ప్లాట్లు. ఆఫర్ పరిమితం, లోన్‌సౌకర్యం కలదు. సం॥ 95422 65844. [R-301]



SALES & SERVICE

■Lohitha Technologies మా వద్ద సిసి కెమేరాలు అమర్చబడును. బయోమెట్రిక్, లాప్ టాప్స్, కంప్యూటర్స్ మావద్ద లభించును. అన్ని రకముల కంపెనీలు సేల్స్ & సర్వీస్ చేయబడును. సంప్ర : 9014622999, 9052022666. [P-897321]

BUSINESS OFFER

■ప్రముఖ MNC కంపెనీలో P/T & F/T పని చేస్తూ అధిక ఆదాయం సంపాదించుకోండి. వెంటనే సంప్రదించండి : 96187 76004. [P-926221]

■నిరుద్యోగులకు శుభవార్త! మీ సామర్థ్యం మీద మీకు నమ్మకం ఉందా Eazyspot. Com app listings ద్వారా డబ్బు సంపాదించుకునే అవకాశం కొరకు సంప్ర: 9100889946, 9100889947. [H-695590]

■శ్రీదుర్గా ఎంటర్‌ప్రైజెస్ః తక్కువ పెట్టుబడి నుండి పేపర్‌ప్లేట్ మెషిన్స్ అమ్మబడును. రా మెటీరియల్ & ట్రాన్స్‌పోర్ట్ ఛార్జెస్ ఫ్రీ. 5 సం॥ బైబ్యాక్ అగ్రిమెంట్ కలదు. Ph: 90520 22510 [G-676446]

■ప్రవేశం ఉచితం ఆర్థికంగా, శారీరకంగా మానసికంగా బలహీనులై ఉన్నారా! ఒక్కసారి సెమినార్‌కి రండి ప్రతి మంగళవారం 1 గంటకి S.V.G. Market, RJY. సంప్ర: 9849966766 [C-699317]

SAREES

■న్యూ ఇయర్, సంక్రాంతి స్పెషల్: కంచి పట్టు, బెనారస్,ఉప్పాడ,ఇక్కత్, కలకత్తా వర్క్స్, సూరత్ క్యాట్‌లాగ్స్, ఆల్Fancyశారీస్, మ్యానిప్యాక్చరింగ్ రేట్‌కి లభించును. సూరత్, కలకత్తా, బెనారస్,బొంబాయి డైరెక్ట్‌గా Purchase చేయబడును. ఔత్సాహిక మహిళా వ్యాపారవేత్తలు సంప్ర:Sec-bad:7095930991,Hyd. : 91210 17798. E/G ద్వారపూడి :7337530467. [HA-1788]

బంగారం కొనబడును.

■బ్యాంకుల లోను ప్రైవేటు సంస్థలలోను తాకట్టు పెట్టిన బంగారాన్ని విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్ నో చార్జేస్. సంప్ర: 8790624566 [C-884000]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి. ✆ 93460 30358 [B-6126]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి. ✆ 91606 90477 [B-6127]

■Gold Netic బంగారం బ్యాంకులో, తాకట్టు సంస్థలలో ఉన్నది విడిపించి కొత్తబంగారం ధరకు కొనబడును.మరియు గిఫ్టకూపన్ ద్వారా బహుమతులు గలవు. ✆ 96427 96420, 96427 96421 [O-617701]

లీజుకు కావలెను

■Ten Tyres Rockbody 2014-17 Tippers-6, 6 Units 2016-17 Model-5 Tippers Earthwork కి, 200 మిషన్లు లీజుకి కావలెను. సెల్ : 96427 71999, 82971 39999. [R-154]

AYURVEDIC

■శృంగార సమస్య శీఘ్రస్కలనం పలుచని వీర్యం, నరాల బలహీనత, అంగం వంకర & స్తంభించకపోవడం, ఈ సమస్యల కోసం మా గులికలు, క్రీమ్ & ఆయిల్ లింగవర్ధక యంత్రం ద్వారా పరిష్కారం పొందండి. 7539880120 [W-688271]

WEIGHT LOSS

■5 వారాలలో డైట్ లేకుండా 8–10 KG ల బరువు, చేతులు, తొడలు, పొట్ట సైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళ నొప్పులు తగ్గుతాయి. ఫోన్: 7207923767. [HA-15094]



■Wanted Telugu Pandit to Teach Telugu VI to X and Primary Teachers to Teach Telugu, English, Maths, Salary Negotiable, VIJAYA E.M.School, Penumantra, W.G.Dst, Cont : 9885347949, e-mail : vijayaskool2004@gmail.com. [P-883299]

■ఆకృతి లేడిస్ షోరూమ్ – తణుకు కొరకు సేల్స్‌మెన్స్, సేల్స్ గర్ల్స్, హెల్పర్స్, క్యాసియర్ కావలెను. రాష్ట్రపతి రోడ్, 3వ లైన్, ఫోన్ :8121878129, 08819–221767. [P-926084]

■ఏలూరులో నూతనంగా ప్రారంభించబడిన లాడ్జి నందు వర్క్ చేయుటకు రూమ్ బాయ్స్ కావలెను. సంప్ర : 99893 22927, 62810 72355. [P-926182]

■భీమవరం పరిసరప్రాంతంలో పనిచేయుటకు సెక్యూరిటీ ఆఫీసర్ Ex Service సెక్యూరిటీ సూపర్ వైజర్, గార్డ్, కావలెను. 8.00 గం॥ డ్యూటి. సంప్ర : 966773932, 9515021829. [P-883373]

■ఉద్యోగ అవకాశాలు AP నందు అర్హతః 10th-మాస్టర్‌డిగ్రీ.ఆకర్షణీయమైన జీతం కలదు. సంప్రః Techno Fin IT Solustion Pvt. Ltd. లక్ష్మీపురం, గుంటూరు. 90303 15618, 90303 15620 [G-676345]

■ఏలూరులోని ప్రఖ్యాత షాపింగ్ మాల్‌కు ఇంటర్ /డిగ్రీ, 5'8", 75Kgs, 6 Yrs Exp గల సెక్యూరిటీ సూపర్‌వైజర్స్ కావలెను. మంచి జీతం. PF, ESI కలవు. ఫ్రీ మీల్స్ + రూం కలవు. ✆ 9490106223. [B-595848]

■7th - డిగ్రీ పాస్/ఫెయిల్ అయి ఖాళీగా వున్న 39 మంది స్త్రీ/పు కావలెను. జీ॥ 10 వేలు + DA 4200 + రూం ఫ్రీ, 29 సం॥లోపు వారు సంప్ర: సింధూ ప్రమోషన్స్, బుద్దా పార్క్ దగ్గర, ఏలూరు . 97001 86006. [L-700549]

■ మీ ఇంటి వద్దనే ఉంటూ చేతి వ్రాత ద్వారా ప్రతివారం అధిక ఆదాయం, (అందరూ అర్హులే) సంప్రదించండి: మధు సాయి సర్వీసెస్. 7097286317, 7097286312. [H-695931]

■ పెద్ద వారికి సేవచేయుటకు యువతీ యువకులు వెంటనే కావలెను. జీతం: 10,000/– ఉచిత భోజనం+ వసతి. ECIL, Hyd. 9502192727, 9000165899. [HA-17107]

■ Hyd. లో ప్రముఖ ఓల్డేజ్ హోంలో పనిచేయుటకు 40సం॥ల లోపు స్త్రీ, పురుషులు కావలెను. జీతం రూ.10వేలు. భోజనం+ వసతి కలదు. @ మల్కాజ్‌గిరి Contact: 9347998198. [H-695856]

■ప్రముఖ SLSP Govt (R) సంస్థ నందు పర్మినెంట్‌గా జాబ్ చేయుటకు 7th, 10th, ITI డిప్లమో P/F చదివి ఖాళీగా ఉన్న వారు కావలెను. Age: 17to26. జీతం: 5to15 వేలు వరకు. నోఫీజు, రూంఫ్రీ. 90636 41171 [R-857699]

■RJYలో హాస్టల్‌లో పనిచేయుటకు ఏ బాదరబందీ లేని స్త్రీ వార్డెన్లు, వంట మనుషులు కావలెను. జీతం + వసతి + భోజనం. ఎర్త్ ఇన్ యాక్షన్. H.No.107, మున్సిపల్ కాలని, 73860 96289 [R-11055]

■జాబ్ గ్యారెంటి మీ జిల్లాలో నూతనంగా ప్రారంభించిన కం॥లో సూపర్‌వైజర్లు, టింలీడర్స్, ప్యాకింగ్ బాయ్స్, హెల్పర్లు కావలెను. జీ॥10,000 పైన OT+బోనస్ 2వేలు రూం+మీల్స్ ఫ్రీ సం॥ 9703417043, 8367642170 [C-699306]

గమనిక

సాక్షి తెలుగు దిన పత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతి స్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

పాడి-పంట

సేంద్రియ ఫలం

పెరవలి :

పండ్ల సాగులో సేంద్రియ విధానం సత్ఫలితాలిస్తోంది. లాభాలు బాగా వస్తున్నాయని రైతులూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఫలితంగా ఏటేటా సేంద్రియ విధానంలో సాగు విస్తీర్ణం పెరుగుతోంది. డెల్టాలో అరటి, కంద, జామ, బొప్పాయి వంటివి విస్తారంగా సాగవుతున్నాయి. పెరవలి మండలంలో 230 ఎకరాల్లో సేంద్రియ సాగు జరుగుతోంది.



సేంద్రియ సాగు చేస్తున్న ముక్కామలలోని జామతోట



నల్లాకులవారిపాలెంలో సేంద్రియ సాగుచేస్తున్న అరటి తోట

సాగు ఎలా

సేంద్రియ విధానంలో ముందు ఏం సాగు చేయాలో నిర్ణయించుకుని అందుకు అనుగుణంగా అధికారుల సూచనల మేరకు చర్యలు చేపట్టాలి. ముందుగా భూమిని సారవంతం చేయడానికి 10టన్నుల పశువుల ఎరువు వేసి దుక్కు దున్నాలి. ఆ తరువాత వేసే పంటను విత్తనం లేక మొక్కలను నాటాలి. వీటిపై వచ్చే చీడ పీడల నివారణకు కేవలం కషాయాలు పిచికారీ చేయటం వల్ల మంచి దిగుబడులు వస్తాయి.

లాభాలు

సేంద్రియ సాగుతో అనేక లాభాలు ఉన్నాయి. సేంద్రియ పండ్ల ఉత్పత్తులకు మార్కెట్టులో మంచి డిమాండ్ ఉంది. రసాయనాలు వాడకుండా పండించినవి కావడంతో ఇప్పుడు ప్రజలూ వీటికి ఆకర్షితులవుతున్నారు.

తెగుళ్ల నివారణ ఇలా..

ప్రస్తుతం పంటలపై ఆకుమచ్చ, కాయ మచ్చ, బూజు తెగుళ్లు సోకుతున్నాయి. వీటి నివారణకు పుల్లటి మజ్జిగతో తయారుచేసిన ద్రావణాన్ని వినియోగిస్తే ఫలితం ఉంటుంది. ద్రవజీవామృతం తయారుచేయడానికి కేవలం ఆవుపేడ, ఆవు మూత్రం, బెల్లం, గుప్పెడు మట్టి, పప్పు దినుసుల పిండి సరిపోతాయి. ఇది భూమికి పోషకాలు అందిస్తుంది. ఘనజీవామృతం కూడా తయారు చేసుకోవచ్చు. దీనివల్ల భూసారం పెరుగుతుంది. తెగుళ్ల నివారణకు అగ్నిఅస్త్రం, బ్రహ్మాస్త్రం వంటి కషాయాలు ఉపయోగపడతాయి. అగ్నిఅస్త్రం తయారీకి ఆవుమూత్రం 10లీటర్లు, పొగాకు కాడలు ఒక కిలో, పచ్చిమిర్చి ఒక కిలో, వెల్లుల్లి అర కిలో, వేపాకులు 5 కిలోలు చొప్పున తీసుకుని ముద్దలుగా చేయాలి. మూత్రాన్ని మరిగించి అందులో వీటిని కలిపి 48గంటల తరువాత వడపోయాలి. వీటి నుంచి వచ్చిన రెండున్నర లీటర్ల కషాయాన్ని 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేస్తే శత్రుపురుగులు ముఖ్యంగా శనగపచ్చ, లద్దిపురుగులు నాశనమవుతాయి.

బ్రహ్మాస్త్రం తయారీకి వేపాకు 3 కిలోలు, ఆముదం 2 కిలోలు, బొప్పాయి ఆకులు 2 కిలోలు, మునగాకులు 2 కిలోలు, జామ ఆకులు 2 కిలోలు తీసుకుని విడివిడిగా ముద్ద చేసి వీటిని 10 లీటర్ల నుంచి 15 లీటర్ల గోమూత్రంలో మరిగించాలి. వచ్చిన రెండున్నర లీటర్ల కషాయాన్ని 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేస్తే కాండం తొలుచు పురుగు నివారణ అవుతుంది.

జామ సాగు చేస్తున్నా



సేంద్రియ పద్ధతిలో జామ పంట రెండు ఎకరాల్లో సాగు చేస్తున్నా. మంచి దిగుబడితోపాటు ఆదాయం వస్తోంది. జామకాయలు తోటలో కోసుకుని పట్టుకెళ్లేందుకు ఒక్కో కాయకు రూ.3 చొప్పున ఇస్తున్నారు.

– నిడదవోలు శ్రీనివాస్, జామ రైతు, ముక్కామల

కషాయాలనే వినియోగిస్తున్నా



ఎకరం చేలో బొప్పాయి తోట వేశాను. తెగుళ్ల నివారణకు కషాయాలనే వినియోగిస్తున్నా. మంచి దిగుబడి వస్తోంది. మార్కెట్టులో మంచి ధర లభించడంతో ఇప్పుడు అరటి సాగు చేపట్టా.

– నల్లా విశ్వనాథం, రైతు, ముక్కామల

గణిత ఒలింపియాడ్‌లో 'శ్రీ షిర్డిసాయి'కి స్టేట్ ర్యాంకులు

రాజమహేంద్రవరం సిటీ : అసోసియేషన్ ఫర్ ఇంప్రూవ్‌మెంట్ ఆఫ్ మేథమేటిక్స్ ఎడ్యుకేషన్ (ఏఐఎంఈడీ) ప్రతిష్టాత్మకంగా నిర్వహించే గణిత ఒలింపియాడ్‌లో శ్రీ షిర్డిసాయి విద్యానికేతన్ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించారని చైర్మన్ తంబాబత్తుల శ్రీధర్ శుక్రవారం తెలిపారు. ఒలింపియాడ్‌లో 10వ తరగతి నుంచి పి.హెచ్.హెచ్.ఎన్.ప్రభాకరరావు రాష్ట్రస్థాయి మొదటిర్యాంకు, జి.హర్షవెంకట సూర్యతేజ రెండవర్యాంకును, పి.భగవాన్ గోవింద్ మూడవర్యాంకును సాధించారన్నారు. ఎనిమిదవ తరగతి నుంచి ఎస్.సంజనారామ్ రాష్ట్ర మొదటి ర్యాంక్, ఏడవ తరగతి నుంచి రాష్ట్ర స్థాయి రెండవ ర్యాంకు, వీరితో పాటు పలు జిల్లార్యాంకులు సాధించారని తెలిపారు. పదవ తరగతి నుంచి రాష్ట్రస్థాయి మూడు ర్యాంకులు సాధించడం ఆనందంగా ఉందని సంస్థ వ్యవస్థాపకుడు తంబాబత్తుల పాలేశ్వర్వరావు అన్నారు. షిర్డిసాయి విద్యానికేతన్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో విజేతలను, ఉపాధ్యాయులను చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య అభినందించారు.



విద్యార్థులను అభినందిస్తున్న శ్రీ షిర్డిసాయి చైర్మన్ శ్రీధర్

ఎత్తిపోతల ద్వారా నీటి పొదుపు

జలవనరులశాఖ హైడ్రాలజీ విభాగం చీఫ్ ఇంజినీర్ టీవీఎస్ఏ రత్నకుమార్



ఎస్ఆర్‌కేఆర్‌లో నిర్వహించిన విద్యార్థి సింపోజియంలో మాట్లాడుతున్న రత్నకుమార్

భీమవరం : వరదల సమయంలో నదులకు అదనంగా విడుదల చేసే నీటిని వృథా చేయకుండా ఎత్తిపోతల పథకాల ద్వారా నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాలకు పంపిణీ చేయడం వల్ల ఎంతో మేలు జరుగుతుందని జలవనరులశాఖ హైడ్రాలజీ విభాగం చీఫ్ ఇంజినీర్ టీవీఎస్ఏ రత్నకుమార్ అన్నారు. భీమవరం ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాల సివిల్ ఇంజినీరింగ్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించే సూపర్ నోవా 2కె18 జాతీయస్థాయి విద్యార్థి సింపోజియంను శుక్రవారం ప్రారంభించి ఆయన మాట్లాడారు. సివిల్ ఇంజినీరింగ్‌లో ఆధునిక యంత్రాలు ఉపయోగించడం ద్వారా నీటి ప్రాజెక్టుల నిర్మాణం వేగంవంతమై నీటి వృథా కావడం లేదన్నారు. నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకునే కార్యక్రమంలో భాగంగా రాయలసీమ వంటి నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాలకు నీరు అందుతుందన్నారు. సాఫ్ట్‌వేర్ సంస్థ ఏడీపీ సీనియర్ మేనేజర్ పి.రాజశేఖర్ మాట్లాడుతూ ఇంజినీరింగ్ విద్యార్థులు పరిశోధనా రంగంలో నిరంతరం జరుగుతున్న మార్పులను అధ్యయనం చేసి వారి భవిష్యత్‌కు ప్రణాళిక బాటలు వేసుకోవాలన్నారు. కళాశాల సివిల్ ఇంజినీరింగ్ హెడ్ డాక్టర్ ఎం.గజపతిరాజు అధ్యక్షతన జరిగిన సదస్సులో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.పార్థసారథివర్మ, డైరక్టర్ సాగి విఠల్‌రంగరాజు, ప్రొఫెసర్ పద్మనాభరాజు, జేవీఎన్‌రాజు తదితరులు పాల్గొన్నారు. సూపర్‌నోవా సావనీర్‌ను రత్నకుమార్ ఆవిష్కరించారు.

స్కీం వర్కర్స్‌కు కనీస వేతనం ఇవ్వాలి

సీఐటీయూ రాష్ట్ర నాయకురాలు హేమేశ్వరి

ఏలూరు (సెంట్రల్) : స్కీం వర్కర్స్ నెలకు రూ.18 వేలు వేతనం అమలు చేయాలని సీఐటీయూ రాష్ట్ర నాయకురాలు ఐ.హేమేశ్వరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సీఐటీయూ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన జిల్లా సదస్సులో ఆమె మాట్లాడుతూ 45వ లేబర్ కాన్ఫరెన్స్ సిఫార్సుల ప్రకారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలలో పనిచేస్తున్న వారిని కార్మికులుగా గుర్తించి రూ.18 వేలు కనీస వేతనం అమలు చేయాలని, ప్రభుత్వ పథకాలకు 2018–19 బడ్జెట్‌లో నిధులు పెంచాలని, పథకాల ప్రైవేటీకరణ ఆపాలని ఆమె డిమాండ్ చేశారు. స్కీం వర్కర్స్‌కి కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 23న దేశవ్యాప్త సమ్మె నిర్వహిస్తున్నట్టు చెప్పారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి డీఎన్‌వీడీ ప్రసాద్ మాట్లాడుతూ వివిధ రకాల స్కీంల్లో పనిచేస్తున్న వర్కర్ల పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. నాయకులు పి.భారతి, ఎ.శ్యామలారాణి, కె.పోశమ్మ, చిట్టా బేబి పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని పరిహసించిన సీఎం

● ఎంపీ మైక్ లాక్కోవడం విచారకరం ● సీఎం చంద్రబాబు తీరుపై కారుమూరి ధ్వజం



మాట్లాడుతున్న కారుమూరి వెంకట నాగేశ్వరరావు

తణుకు: రాష్ట్రంలో రౌడీయిజం కొనసాగుతోందని, ఎవరు ఏం మాట్లాడినా ఎదురుదాడి చేయడం.. భౌతిక దాడులకు దిగడం సర్వసాధారణం అయిపోయిందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజకీయ సలహా మండలి సభ్యులు, మాజీ ఎమ్మెల్యే కారుమూరి వెంకటనాగేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. పులివెందుల జన్మభూమి కార్యక్రమంలో ఎంపీ వై.ఎస్.అవినాష్‌రెడ్డిపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వ్యవహరించిన తీరును కారుమూరి తప్పుబట్టారు. ముఖ్యమంత్రి రాష్ట్రంలో రౌడీల పాలన సాగిస్తున్నారని ఆరోపించారు. ఏ అంశంపైన అయినా చర్చిస్తామంటే వారిపై భౌతిక దాడులు, ఎదురు దాడులకు దిగడం నిత్యకృత్యమైపోయిందన్నారు. పులివెందులలో నిర్వహించిన జన్మభూమి–మా ఊరు గ్రామ సభలో కడప ఎంపీ అవినాష్‌రెడ్డి మాట్లాడుతున్న సమయంలో మైకు లాక్కోవడం ప్రజాస్వామ్యమా అని ప్రశ్నించారు. ఎంపీ కేవలం దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి ప్రాజెక్టుల కోసం చేసిన తపనను వివరించారని, టీడీపీ లేదా ఆ పార్టీ నేతలను విమర్శించలేదన్నారు. ఇలాంటి సందర్భంలో ఎంపీ నుంచి మైకు లాక్కోవడం తగునా అని ప్రశ్నించారు. ప్రజలు ఈ ప్రభుత్వానికి, సీఎం చంద్రబాబుకు బుద్ధి చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు. ప్రజాస్వామ్యయుతంగా పాలన సాగడంలేదని హిట్లర్ మాదిరిగా పాలన సాగిస్తున్నారని దుయ్యబట్టారు. ఒక్క పులివెందులలోనే కాదని, రాష్ట్రమంతటా ఇదే రకంగా దౌర్జన్య పాలన సాగిస్తున్నారని కారుమూరి ఆరోపించారు.

ఎక్స్‌ప్రెస్ రైళ్లు నిలుపుదల చేయాలని వినతి

కొవ్వూరు : కొవ్వూరు రైల్వేస్టేషన్‌లో ఈస్ట్‌కోస్ట్, షిర్డీ, కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లకు హాల్ట్ ఇవ్వాలని కోరుతూ బీజేపీ నాయకులు శుక్రవారం విజయవాడ డీఆర్ఎం ఆర్.ధనుంజయ్‌కి వినతిపత్రం సమర్పించారు. ప్రత్యేక రైలులో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ వచ్చారు. ఆయన రైలు నుంచి దిగకపోవడంతో డీఆర్ఎంకి నాయకులు వినతిపత్రం అందజేశారు. రాజమండ్రి నుంచి వచ్చిన రైలు కొద్దిసేపు కొవ్వూరు స్టేషన్‌లో ఆగింది. నాయకులు ధనుంజయ్‌కి వినతిపత్రం సమర్పించారు. పరిమి రాధాకృష్ణ, కొండపల్లి రత్నసాయి, తాడిమళ్ల విజయవాణి, మాసా ఆనంద్, మడిచర్ల రామచంద్రరావు పాల్గొన్నారు.

ప్రజా సంకల్ప యాత్ర



మనవడ్ని చూసినాం.. చాలు



'మా లాంటి వాళ్ల కోసం మా మనవడు (వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి) ఎండల్లో నడిసొస్తాండాడంటే చూడాలని వచ్చినాం. ఆయన్ను చూసినాం. మా బాగోగులు అడిగినాడు. సొంత బిడ్డలా మాట్లాడినాడు. పెద్దాయన్ను (వైఎస్ రాజశేఖరరెడ్డి)ని దగ్గర నుంచి చూసినట్లుండాది. మా మనవడు అధికారంలోకి రాగానే ముసలోళ్లకంతా నెలకు రూ.2వేల పింఛన్ ఇస్తామన్నాడు. ఊరూరా ఇదే విషయం చెబుతాం. అందరూ దీవిస్తా ఉండాం. మా మనవడు కచ్చితంగా సీఎం అవుతాడు..' అంటూ కురబపల్లెకు చెందిన వృద్ధులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రజాసంకల్ప యాత్రలో భాగంగా పుంగనూరు నియోజకవర్గంలోని గాండ్లపల్లె నుంచి పాదయాత్రగా బయలుదేరిన జననేత అక్కడే ఉన్న వృద్ధుల్ని కలిశారు. ఆప్యాయంగా పలకరించి వారి బాగోగులు అడగడంతో వృద్ధులు ఉప్పొంగిపోయారు. – చిత్తూరు అర్బన్

మాఫీ లేదు..పెట్టుబడీ లేదు



సాక్షి, చిత్తూరు : ప్రజా సంకల్ప యాత్రలో భాగంగా శుక్రవారం చిత్తూరు జిల్లా సదుం మండలం గాండ్లపల్లెలో వరి రైతు సుధాకర్‌తో జననేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మాట్లాడారు. రైతుతో కలిసి ధాన్యం తూర్పారబట్టారు. అనంతరం అన్నదాత కష్టసుఖాలు అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఏం అడిగారంటే..

జగన్: ఈ వరి ధాన్యం ఏ రకం?
రైతు: సోనామసూరి సార్
జగన్: ఎకరాకు ఎంత ఖర్చవుతుంది?
రైతు: రూ.30 వేల వరకు అవుతుందన్నా..
జగన్: ఎంత దిగుబడి వస్తుంది?
రైతు: 25 బస్తాల వరకు..
జగన్: ఖర్చులు పోను ఎంత మిగులుతుంది?
రైతు: ఏం మిగలట్లేదు సార్. 75 కేజీల బస్తా రూ.1000. ఇంకా రూ.5 వేలు చేతి నుంచే పడుతోంది. పాడి ఉండబట్టి ఇల్లు గడుస్తోంది.
జగన్: బ్యాంకులో ఎంత రుణం ఉంది? అప్పు మాఫీ అయ్యిందా?
రైతు : రూ.1లక్ష దాకా అప్పు ఉంది. ఒక్క రూపాయీ మాఫీ కాలేదు సార్. చంద్రబాబు నాయుడు మోసం చేసినాడు. బ్యాంకు నుంచి రెండు రోజులకొక సారి వడ్డీ అయినా కట్టాలని ఫోన్ వస్తా ఉండాది. పెట్టుబడులు చూసుకుందుమా..? అప్పులు కట్టుకుందుమా?. ఆ మహానుభావుడు వైఎస్ రాజశేఖరరెడ్డి ఉన్నపుడు రూ.50 వేల దాకా మాఫీ అయ్యింది
జగన్: పాలలో అయినా మిగులుతోందా?
రైతు: ఆడికాడికి సరిపోతా ఉండాది సార్..
జగన్: పాలు లీటర్‌కు రూ.4 రాయితీ ఇస్తామని హామీ ఇచ్చాం తెలిసిందా?
రైతు: తెలిసింది సార్. బాగుంది. పాలపై రాయితీ ఇస్తే చాలా మంచిది. రైతు భరోసా కింద రూ.12,500 ఇస్తారని కూడా తెలిసింది.


కదిలిన జగన్ సైన్యం


గాండ్లపల్లెలో రైతులు ప్రేమగా చుట్టిన తలపాగాతో జననేత జగన్‌మోహన్‌రెడ్డి


ఆనంద క్షణం..



అదిగదిగో అన్న..




తలపాగా ఇ


నవరత్నాలు తెస్తా : అకా







చెల్లెమ్మ అభివాదం..



జగనన్న అభిమానం..



రాజన్న బిడ్డను చూడాలని..



జనకెరటం : చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గంలోని సదుంలో జరిగిన బహిరంగ సభకు తరలివచ్చిన అశేష జనం

గుండె నిండా సంకల్పం..
లక్ష్య సాధనపై పట్టుదల..
ప్రజలతో మమేకమవ్వాలనే బలమైన కాంక్ష..
ఎంచుకున్న మార్గంపై విశ్వాసం..
వెంట అనుసరిస్తున్న వేలాది జనం..

.. ఇవీ వైఎస్సార్‌సీపీ అధినేత..విపక్ష నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని నవ్యోత్సాహంతో పాదయాత్రలో ముందుకు నడిపిస్తున్న అంశాలు.. మెండైన ఆత్మవిశ్వాసంతో అలుపెరుగుని ఆయన అడుగులు రాష్ట్ర చరిత్రను ప్రభావితం చేస్తున్నాయి. ఉదయం తొలి అడుగు పడింది మొదలు చీకటి పడ్డాక బస చేరేవరకూ జనం మధ్యే ప్రస్తానం.. రాజన్న వారసత్వంగా పుణికిపుచ్చుకున్న చెరగని చిరునవ్వు.. సామాన్యుడ్ని అక్కున చేర్చుకునే ప్రేమానురాగం ఈ సంకల్ప సూరీడి విశిష్టతలు. ఇవి చూసే చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గ పల్లె ప్రజలు తమ నాయకుడొచ్చాడని సంబర పడుతున్నారు.. ప్రేమతో అభిమానాలు కురిపిస్తున్నారు.

ఉత్సాహం

Praja Sankalpa Yatra



రైతు బిడ్డగా..



...లా చుట్టాలి..



...చెల్లెమ్మలకు భరోసా ఇస్తున్న జననేత



అధైర్యపడొద్దు అండగా ఉంటా..



నేనున్నానని : దివ్యాంగుడికి ధైర్యంచెబుతూ..

అభిమానం తోడుగా..



తాత కష్టం వింటున్న మనుమడు

అనురాగ హారతి



గాండ్లపల్లెలో హారతి పడుతున్న అక్కాచెల్లెమ్మలు

ఆత్మీయ సెల్ఫీ



జగనన్నతో సెల్ఫీ తీసుకుంటున్న చెల్లెమ్మ

చిరు కానుక



యాదవ సంఘం నాయకుల కానుక

విన్నపాలు



కందూరు క్రాస్ వద్ద అక్కాచెల్లెమ్మల వినతి

మనువడి ఆప్యాయత



గాండ్లపల్లెలో తాతయ్యను పలకరిస్తూ..

దివ్యమైన భరోసా



సదుంలో దివ్యాంగుడితో మాట్లాడుతూ..

పెన్షన్ సాధన ధర్నాకు తరలిరండి



ధర్నాపై కరపత్రాలతో ప్రచారం చేస్తున్న ఎన్జీఓలు

ఏలూరు (మెట్రో): సీపీఎస్ పెన్షన్ స్కీమ్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ ఏర్పాటు చేసిన పెన్షన సాధన సమితి ఆధ్వర్యంలో ఈ నెల 9న ధర్నా నిర్వహించనున్నట్టు ఎన్జీఓ జిల్లా అధ్యక్షుడు ఆర్ఎస్ హరనాథ్ తెలిపారు. ఈ ధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ శుక్రవారం నగరంలోని ప్రధాన ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఎన్జీఓలు ప్రచారం నిర్వహించారు. హరనాథ్ మాట్లాడుతూ సీపీఎస్ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతుంటే ప్రభుత్వం మొండి వైఖరి అవలంబిస్తోందన్నారు. ఉద్యోగులందరూ ఏకతాటిపై ఉండి ఈ పెన్షన్ స్కీమ్‌ను రద్దు చేసేందుకు పోరాటాలు చేయాలన్నారు. ఈ పోరాటాల్లో భాగంగా పెన్షన్ సాధన కమిటీ ఏర్పాటు చేశామన్నారు. ఎన్జీఓ జిల్లా కార్యదర్శి చోడగిరి శ్రీనివాసరావు, ఐవీఎస్ఎన్ రాజు, వెంకటేశ్వరరావు, దుర్గేష్, సతీష్, జయరాజు పాల్గొన్నారు.

డిజిటల్ విద్యను అలవర్చుకోవాలి

పౌరసరఫరాల శాఖా మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

పాలకోడేరు : విద్యార్థులు చిన్ననాటి నుంచే డిజిటల్ విద్యను అలవాటు చేసుకోవాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు కోరారు. పాలకోడేరు మండలంలోని గరగపర్రు, మోగల్లు గ్రామంలో శుక్రవారం జన్మభూమి–మా ఊరు నిర్వహించారు. మోగల్లు సభలో మంత్రి మాట్లాడుతూ దేశంలో ఉపాధి నిధుల వినియోగంలో రాష్ట్రం ముందంజలో ఉందని తెలిపారు. ఇప్పటివరకూ రూ.700 కోట్లు ఉపాధి పనుల నిమిత్తం ఖర్చు చేశామని, ఈ ఏడాదిలో రూ.800 కోట్లు ఉపాధి పనుల లక్ష్యమని తెలిపారు. ప్రయివేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తున్నట్టు చెప్పారు. అల్లూరి సీతారామరాజు పుట్టిన మోగల్లు రావడం సంతోషంగా ఉందన్నారు. గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం విద్యార్థుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామరాజు, సర్పంచ్ చేబోలు సుస్మిత తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరూ ఇద్దరే.. తెలుగుతల్లి ముద్దుబిడ్డలు

- మాతృభాషలో పేరుగాంచిన లక్కవరం పండితులు
- ఒకరు రచయితగా.. ఇంకొకరు గురువుగా ప్రసిద్ధి

జంగారెడ్డిగూడెం రూరల్ : అమ్మ అన్న మాట కన్నా కమ్మనైన పదం లేదు. తెలుగు కన్నా మధురమైన భాష లేదు. ఇలా మాతృభాష సేవలో తమ జన్మను ధన్యం చేసుకున్నారు ఒకే గ్రామానికి చెందిన ఇద్దరు పండితులు. వారే జంగారెడ్డిగూడెం మండలం లక్కవరానికి చెందిన మట్టా వేంకటేశ్వరరావు, తెలుగు విశ్రాంత అధ్యాపకులు నుదురుమాటి సూర్యనారాయణ. ఆధ్యాత్మిక రచనల్లో మట్టా.. దిట్టకాగా.. తెలుగు, సంస్కృత పండితులను తీర్చిదిద్దడంలో నుదురుమాటిది అందె వేసిన చేయి. పాశ్చాత్య భాషల ప్రభావం పెరుగుతోన్న ప్రస్తుత రోజుల్లో తెలుగు భాష సంరక్షణకు యువత నడుం బిగించాలని వారు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

ఆధ్యాత్మిక రచనలో దిట్ట.. మట్టా





మధుర కవి మట్టా వెంకటేశ్వరరావు, ఆయన రాసిన రచనలు

లక్కవరం మాజీ సర్పంచ్ మట్టా వెంకటేశ్వరరావు అనేక ఆధ్యాత్మిక రచనలు చేశారు. మెట్రిక్యులేషన్ చదివిన ఆయనకు తెలుగు సాహిత్యం, నాటకాలంటే ఎంతో ఇష్టం. ఆ ఆసక్తితోనే భాషపై పట్టుసాధించి తులసీ శతకం, శ్రీ ఆంజనేయామృతం, విశ్వామిత్ర విజయం, సత్య సందర్శనం, విమల సూక్తులు, కచదేవయాని వంటి రచనలు చేశారు. అలాగే పద్య , గద్య, ద్విపద, గేయ, తాత్పర్య, వ్యాఖ్యాన సహితంతో శ్రీమదాంధ్ర భగవద్గీతా గూడార్థ వేదాంత శాస్త్రాన్ని రచించారు. కచదేవయాని పౌరాణిక పద్య నాటకాన్ని 2001లో ఉత్తమ నాటక రచనగా శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం వారు గుర్తించారు. కట్ట బ్రహ్మన్న జానపద పద్య నాటకానికి 2006లో నంది అవార్డుల నాటక ప్రదర్శనలో గుర్తింపు లభించింది. శ్రీరాఘవ శతకం, పరమానందయ్య శిష్యులు, శ్రీ రామనామ జప మహిమ, భక్తి గీతాలు, సుందరాకాండ, వంటి గ్రంథాలు ఈయన రచనల్లో ఉన్నాయి.

నుదురుమాటి.. గురువుల్లో మేటి





విశ్రాంతి తెలుగు అధ్యాపకులు నుదురుమాటి సూర్యనారాయణ, శిష్యులతో..

పండిత పుత్రులకు తొలి గురువుగా నుదురుమాటి సూర్యనారాయణ నిలిచారు. పెద తిరుపతి ఓరియంటల్ కళాశాలలో సాహిత్యం, వ్యాకరణాంశాలలో ఎ.విద్యాన్ విద్యనభ్యసించారు. జంగారెడ్డిగూడెం, తణుకు, జీలకర్రగూడెం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో తెలుగు అధ్యాపకునిగా పనిచేశారు. స్వగ్రామమైన లక్కవరంలో పనిచేస్తూ ఉద్యోగ విరమణ పొందారు. ఈయన వద్ద ఎంతో మంది విద్యార్థులు చదువుకుని తెలుగు, సంస్కృత అధ్యాపకులుగా జిల్లాలో అనేక ప్రాంతాల్లో ఉద్యోగాల్లో స్థిరపడ్డారు. ఇలా ఏకంగా 29 మంది తెలుగు అధ్యాపకులుగా, ముగ్గురు సంస్కృతి అధ్యాపకులుగా ఉద్యోగాలు సాధించారు. ఒక పక్క ఉపాధ్యాయవృత్తిని కొనసాగిస్తూ మరో పక్క తాను నేర్చుకున్న అష్టావధానంపై అధ్యయనం చేశారు. ఎంతోమంది కవులు, రచయితలు చేసిన రచనలు సూర్యనారాయణ పరిశీలన అనంతరమే ముద్రణ జరిగేవి. నుదురుమాటి రచించిన గో మహాత్మ్యం గ్రంథం విశేష ఆదరణ పొందింది.

వైఎస్సార్ సీపీ యూత్, మహిళా నేతల నియామకం

ఏలూరు టౌన్ : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా, ఏలూరు నియోజకవర్గం, మండల యువజన, మహిళా విభాగాలకు నాయకులను నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఏలూరు మండల యువజన విభాగం అధ్యక్షుడిగా నిడికొండ నరేంద్ర బాబు, జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శిగా బాలిబోయిన నవహర్ష, యువజన విభాగం జిల్లా అధికార ప్రతినిధిగా యర్రంశెట్టి ఉదయ భాస్కర్ రెడ్డి, ఏలూరు నగర యువజన విభాగం అధ్యక్షుడిగా బండారు కిరణ్‌కుమార్, జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శులుగా కొత్తపల్లి రాజేష్, పసుపులేటి శేషగిరి, జిల్లా కార్యదర్శులుగా యలమంచిలి నాగశేషు, మధ్నాహ్నపు మురళీ ప్రభాకరరావు నియమితులయ్యారు.

పార్టీ మహిళా విభాగం ఏలూరు మండల అధ్యక్షులుగా భోగిశెట్టి పార్వతి, జిల్లా కార్యదర్శులుగా పి.చంద్రకుమారి, పి.దుర్గాదేవి నియమితులయ్యారు. ఏలూరు నగర అధ్యక్షులుగా బాలిన ధనలక్ష్మి, జిల్లా సంయుక్త కార్యదర్శులుగా షేక్ రేష్మా, కత్తెంపూడి అనురాధ, యార్లగడ్డ ధనలక్ష్మి, దాసరి వరలక్ష్మి, జిల్లా కార్యదర్శిగా వేగి లక్ష్మిని నియమించారు.

ఏలూరు నగర విద్యార్థి విభాగం అధ్యక్షులుగా ఇ.ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా టి.వినయ్‌కుమార్ నియమితులయ్యారు. విద్యార్థి విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శులుగా వి.సాయి మల్లేశ్వరరావు, ఎస్.అశోక్‌బాబు, జిల్లా కార్యదర్శులుగా వీరమల్లు కిరణ్ సత్యసాయి, బి.లోకేష్‌నాథ్, కె.బెంజిమన్, ఏలూరు మండల అధ్యక్షులుగా ఎన్.మోజెస్‌లను పార్టీ నియమించింది.

ఏలూరు మండల బీసీ సెల్ అధ్యక్షులుగా మందల కొండలరావు, జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శిగా చిన్ని వెంకట సత్యనారాయణ, మాగంటి హేమసుందర్, జిల్లా బీసీ సెల్ సంయుక్త కార్యదర్శులుగా సిరిగబత్తిన రామచంద్రుడు, ప్రత్తిపాటి రామకృష్ణ, జిల్లా బీసీ సెల్ కార్యదర్శిగా కె..కృష్ణప్రసాద్ నియమితులయ్యారు.

ఏలూరు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులుగా మట్టా రాజు, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శులుగా పగిడిపోగు దేవయ్య, చామల్లమూడి జోజి, మండపాటి కిషోర్, మేరుగు నాని, అర్జి శ్యామ్, జిల్లా కార్యదర్శులుగా తోటకూర కిషోర్, ఇనపనూరి జగదీష్‌బాబును నియమించారు. ఏలూరు నగర రైతు విభాగం అధ్యక్షులుగా గంటా జోగిరాజు, నగర ప్రధాన కార్యదర్శిగా పల్లెపోతు లీలా ప్రసాద్, నగర కార్యదర్శిగా కొండేటి పోతురాజు, మండల అధ్యక్షులుగా బాతిన విజయకుమార్, జిల్లా కార్యదర్శిగా దాసరి రామ్మోహన్‌రావు, జిల్లా సంయుక్త కార్యదర్శులుగా బాదర్ల కేశవ మూర్తి, కాంచన బాబు(పోణంగి బాబు), పానుగంటి అచ్యుతరామయ్యను నియమించారు.

రుణాల కోసం మహిళల ఆందోళన

- బ్యాంకును ముట్టడించిన డ్వాక్రా సంఘాల సభ్యులు
- రుణం ఇవ్వకుండానే వడ్డీ వేశారని ఆవేదన
- వారం రోజుల్లో అందరికీ నగదు అందిస్తామన్న ఏజీఎం

పెరవలి : తమకు మంజూరైన రుణాలను వెంటనే ఇవ్వాలని, లేని పక్షంలో బ్యాంకును వదిలి వెళ్లమని డ్వాక్రా మహిళలు మండలంలోని కానూరు ఆంధ్రాబ్యాంకును శుక్రవారం ముట్టడించారు. నెల రోజు క్రితం మంజూరైన రుణాలకు నేటికీ సొమ్ములు ఇవ్వటంలేదని, రోజూ బ్యాంకుకు రావటం, తిరిగి వెళ్లటం జరుగుతుందన్నారు. కూలినాలి చేసుకుని జీవితాలు గడుపుతున్నామని, రోజు బ్యాంకుకు రావటం వల్ల తమ జీవనాధారం పోతోందని వాపోయారు. మంజూరైన రుణాలను ఇవ్వలేదు కానీ రుణం తీసుకుకోకుండానే వడ్డీ మాత్రం వేశారని, ఇదేమి న్యాయమని ప్రశ్నించారు. ఒక్కో సంఘానికి రూ.4 లక్షల నుంచి 7.50 లక్షలు మంజూరయ్యిందని, వీటికి నెలకు వడ్డీగా రూ.5116 వేశారని, అప్పు ఇవ్వకుండా వడ్డీ ఏమిటని నిలదీసారు. ఈ బ్యాంకు పరిధిలో ఉసులుమర్రు, కానూరు అగ్రహారం, నడుపల్లి, నడుపల్లి కోట, కానూరు, మునిపల్లి గ్రామాలు ఉన్నాయి. ఈ గ్రామాల నుంచి 400 డ్వాక్రా సంఘాలు కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. ఈ సంఘాల్లో 68 సంఘాలు రుణాలు తీసుకుని పూర్తిగా కట్టివేసిన తరువాత కొత్త రుణాల కోసం దరఖాస్తు చేసుకోగా మంజూరు చేశారు. నేటికి ఒక్కపైసా కూడ విడుదల చేయకపోవటంతో ఆందోళనకు దిగారు. దీనిపై బ్యాంకు మేనేజర్ సుబ్రహ్మణ్యంను వివరణ కోరగా బ్యాంకులో సొమ్ములు లేవని, అందుకే సంఘాలకు సొమ్ములు ఇవ్వలేకపోయామని చెప్పారు. సంఘాలకు రుణాలు మంజూరైన మాట వాస్తవమేనని అన్నారు. ఏజీయం గణేష్‌ను వివరణ అడగగా వారం రోజుల్లో నగదు ఇచ్చేస్తామన్నారు. ఆందోళనలో ఊబలంక వెంకటలక్ష్మి, సుంఖవల్లి రామ తులసి, నర్రెడ్డి వెంకటలక్ష్మి, విప్పర్తి అర్చన తదితరులు పాల్గొన్నారు.



కానూరు ఆంధ్రాబ్యాంకును ముట్టడించిన మహిళలు

హాస్యం లేని చిత్రం ఉప్పులేని కూరవంటిది

సినీ నటుడు రాజేంద్రప్రసాద్



శ్రీవారి ఆలయ వీఐపీ లాంజ్‌లో కుటుంబ సమేతంగా రాజేంద్రప్రసాద్

ద్వారకాతిరుమల : కుటుంబ నేపథ్యంతో పాటు, సమాజానికి మంచి మెసేజ్ ఇచ్చే చిత్రాలను ప్రేక్షకులు ఆదరిస్తున్నారని ప్రముఖ సినీ నటుడు రాజేంద్రప్రసాద్ అన్నారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల చినవెంకన్న ఆలయాన్ని శుక్రవారం రాత్రి ఆయన సందర్శించారు. కుటుంబ సమేతంగా ఆలయానికి విచ్చేసిన ఆయనకు దేవస్థానం అధికారులు మర్యాద పూర్వకంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయనస్వామి, అమ్మవార్లను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ముఖమండపంలో అర్చకులు శ్రీవారి శేషవస్త్రాన్ని కప్పి, వేద ఆశీర్వచనాన్ని పలికారు. అనంతరం రాజేంద్రప్రసాద్ విలేకర్లతో మాట్లాడుతూ సినిమాల్లో హాస్యం ప్రధాన పాత్ర పోషిస్తోందన్నారు. హాస్యం లేని చిత్రం ఉప్పులేని కూరవంటిదని అన్నారు. ఇటీవల విడుదలైన తాను నటించిన రాజ ది గ్రేట్ చిత్రం మంచి విజయాన్ని సాధించిందన్నారు. సమాజానికి ఎంతో విలువైన మెసేజ్ ఇచ్చిన ఆ నలుగురు వంటి చిత్రాలను ప్రేక్షకులకు అందించే ప్రయత్నాన్ని చేస్తున్నానని ఆయన అన్నారు. తనకు చిన వెంకన్న ఇష్టదైవమని, అందుకే కుటుంబ సమేతంగా వచ్చానన్నారు.

గత ఏడాది ఆగస్టులో ఏలూరు నగరంలోని ఒక కార్పొరేట్ కళాశాలలో ఇంటర్ చదివే విద్యార్థి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. ఆ రోజు ఇంటి వద్ద బయలుదేరిన విద్యార్థి కళాశాలకు రాలేదు. తీరా చూస్తే విద్యార్థి మృతదేహం ముక్కలై రైలుపట్టాలపై చెల్లాచెదురుగా పడి ఉంది. విద్యార్థి తండ్రి ఏలూరులోని బంగారు వస్తువుల తయారీ వృత్తిగా చేపట్టి కుటుంబాన్ని పోషిస్తున్నాడు. మార్కులు రావటంలేదని మందలించటం, అధ్యాపకులు చదవాలని ఒత్తిడి తేవటంతో విద్యార్థి బలవంతంగా తనవు చాలించాడు. ఇలా గత ఏడాది జిల్లాలో సుమారు 28 మంది విద్యార్థులు బలవన్మరణాలకు పాలఏడ్డారు. ఎంతో భవిష్యత్తు ఉన్న విద్యార్థులు ఇలా అర్థంతరంగా తనువు చాలిస్తుండటం తల్లిదండ్రులకు తీరాన్ని శోకాన్ని మిగుల్చుతోంది. – ఏలూరు టౌన్

ఒత్తిడే.. మృత్యువై..

● నేలరాలుతున్న విద్యా కుసుమాలు ● గత ఏడాది జిల్లాలో 28 మంది విద్యార్థుల ఆత్మహత్య ● తల్లిదండ్రులకు శోకం



జిల్లా విద్యా సమాచారం

జిల్లాలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు	476
ప్రైవేటు ఉన్నత పాఠశాలలు	396
ఇంటర్ విద్యా సంస్థలు	68
జిల్లాలో 9వ తరగతి విద్యార్థులు	42,000
10వ తరగతి విద్యార్థులు	52,000
ఇంటర్మీడియట్ విద్యార్థులు	58,000

కార్పొరేట్ చక్రబంధంలో ఇరుక్కుపోయిన విద్యారంగం ఊరిరందక ఉక్కిరిబిక్కిరవుతోంది. విద్యార్థులపై అనైతిక ఒత్తిడి మృత్యువై కభళిస్తోంది. ఒకవైపు పిల్లల తల్లీదండ్రీ మార్కులు, ర్యాంకుల కోసం తపించిపోతుంటే...మరోవైపు పాఠశాలల యాజమాన్యాలు పిల్లలను ర్యాంకుల యంత్రాలుగా మార్చేందుకు శ్రమిస్తున్నారు. దీంతో విద్యార్థుల్లో మానసిక వత్తిడి పెరిగిపోవటంతో ఆత్మహత్యలకు పాల్పడుతూ బంగారు జీవితాన్ని బుగ్గిపాలు చేసుకుంటున్నారు. జిల్లాలో గత సంవత్సరం 12 మంది ఆత్మహత్యలకు పాల్పడితే, అనధికారికంగా 28 మంది పాఠశాల, ఇంటర్మీడియట్ విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడినట్టు పోలీస్ వర్గాలు పేర్కొంటున్నాయి.

ద్విసభ్య కమిటీ సూచనలు

విద్యార్థుల ఆత్మహత్యలను నివారించేందుకు ప్రభుత్వం 2015లో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి డి.చక్రపాణి, పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం పూర్వ ఉప కులపతి పద్మావతిలతో కూడిన ద్విసభ్య కమిటీని నియమించింది. ఆ కమిటీ ప్రభుత్వానికి పలు సూచనలు చేసింది. కానీ విద్యాసంస్థల్లో కమిటీ సిఫార్సు చేసిన సూచనలేవీ ఆచరణకు నోచుకోవటంలేదని చెబుతున్నారు.

- 20 అంశాలతో కమిటీ చేసిన సిఫార్సులు
- ఉదయం 8 గంటలకు ముందు, సాయంత్రం 6 గంటల అనంతరం బోధన చేయకూడదు
- విద్యార్థుల మార్కులను నోటీస్ బోర్డుల్లో ప్రదర్శించకూడదు
- యోగా, శారీరక వ్యాయామ పద్ధతులు విధిగా విద్యాసంస్థల్లో అమలు చేయాలి
- విద్యార్థి వ్యక్తిత్వ వికాసంపై శ్రద్ధ పెట్టాలి.
- సెలవుల అనంతరం తరగతిగదిలో విద్యార్థి ప్రవర్తనను నిశితంగా పరిశీలించాలి.
- ర్యాంకుల కోసం బట్టీపట్టే విధానానికి స్వస్తి పలకాలి, విషయ పరిజ్ఞానం కావాలి
- తరగతి గదిలో క్రమశిక్షణ పేరుతో విద్యార్థులను శిక్షించడం మానుకోవాలి

ఆందోళనకరమైన ఒత్తిడి



సామాజిక మాధ్యమాల ప్రభావం నేటితరం విద్యార్థులపై అధికంగా ఉంది. పిల్లలను చిన్నతనం నుంచే ఐఐటీ ఫౌండేషన్ పేరుతో తీవ్ర ఒత్తిడికి గురిచేస్తున్నారు. ఇది సరికాదు. విద్యార్థుల ఆత్మహత్యల్లో క్రికెట్ బెట్టింగులు, జూదం ప్రధాన పాత్ర పోషిస్తుండటం ఆందోళన కలిగిస్తోంది. **–అహిరాజ్, చాపరాల, శ్రీచైతన్య కాలేజ్, వైస్ ప్రిన్సిపాల్**

ఇంట్లో పిల్లలకు ఆదరణ కావాలి



పూర్వంతో పోలిస్తే తల్లీదండ్రి ప్రేమ, ఆప్యాయతలకు పిల్లలు దూరం అవుతున్నారు. విద్యార్థుల్లో మానసిక వికాసం లేకపోవటం, చిన్న విషయాలకే తీవ్రంగా స్పందించటం భయాన్ని కలిగిస్తోంది. విద్యావిధానంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న మాట వాస్తమే అయినా దీనికి తల్లీదండ్రి కూడా బాధ్యత వహించాల్సి ఉంది. ర్యాంకులు చాలనే రీతిలో పిల్లలను యంత్రాలుగా మార్చేస్తున్నారు. **–డి.ఉమారాణి, ఆక్స్‌ఫర్డ్ స్కూల్, ప్రిన్సిపాల్**

ఒత్తిడి లేని విద్య కావాలి



ఇంటర్మీడియట్‌లో పబ్లిక్ పరీక్షల సందర్భంగా ప్రయోగ పరీక్షలకు జంబ్లింగ్ విధానం పెట్టారు. ఈ విధానంతో మాలో పరీక్షలంటే భయం మొదలైంది. దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలోనే ఇలాంటి కొత్త విధానాలతో విద్యార్థులు నష్టపోతున్నారు. వేరే కాలేజీలకు వెళ్లి అక్కడ ప్రాక్టికల్ పరీక్షలు చేయటం ఆందోళన కలిగిస్తోంది. విద్యారంగంలో మార్పులు రావాలి, ఒత్తిడి లేని విద్య కావాలి. **–ఎం.వంశీకృష్ణ, ఇంటర్ విద్యార్థి**

మానసిక వికాసం ముఖ్యం



ముఖ్యంగా పిల్లల్లో తమ భవిష్యత్తుపై అవగాహన ఉండాలి. ఇంట్లో తల్లీదండ్రి, పాఠశాలలో ఉపాధ్యాయులు, కళాశాలలో అధ్యాపకుల ప్రవర్తన పిల్లల మానసిక పరిస్థితికి అనుగుణంగా ఉండాలి. మానసిక వికాసం ద్వారానే పిల్లల ప్రవర్తనలో మార్పు వస్తుంది. విద్యావిధానాల్లోనూ మార్పులు రావాలి. **–డాక్టర్ హరికృష్ణ, ప్రభుత్వాసుపత్రి వైద్యులు**

ప్రతి పంచాయతీని అభివృద్ధి చేస్తాం

పంచాయతీరాజ్, ఐటీ శాఖ మంత్రి లోకేష్



యాళ్లవానిగరువులో జన్మభూమి సభలో మాట్లాడుతున్న మంత్రి లోకేష్

యాళ్లవానిగరువు (పాలకొల్లు అర్బన్): రాష్ట్రంలో అన్ని పంచాయతీలను పది అంశాల్లో అభివృద్ధి చేసి ప్లాటినం రేటింగ్ లభించేలా కృషి చేస్తున్నట్టు పంచాయతీరాజ్, ఐటీశాఖ మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. దీనికోసం అవసరమైన నిధులు ఇప్పటికే మంజూరు చేశామన్నారు. శుక్రవారం యాళ్లవానిగరువులో నిర్వహించిన జన్మభూమి– మా ఊరు గ్రామసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యావికాసంలో భాగంగా 5 వేల పాఠశాలలకు డిజిటల్ క్లాస్‌రూమ్‌లు ఏర్పాటు చేశామన్నారు. పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో సౌకర్యాలు కల్పిస్తున్నట్టు చెప్పారు. క్రీడల అభివృద్ధికి మినీ స్టేడియాలు నిర్మిస్తున్నామన్నారు. రాష్ట్రంలోని 157 గ్రామీణ నియోజకవర్గాలను ఎంపిక చేసి ఆధునిక టెక్నాలజీతో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ విధానం అమలు చేస్తున్నట్టు చెప్పారు. 2019 మార్చినాటికి ప్రతి పేదవాడి ఇంటిముందు సిమెంట్ రోడ్డు నిర్మించనున్నట్టు చెప్పారు. పాలకొల్లు నియోజకవర్గంలో లింకురోడ్ల అభివృద్ధికి రూ.15 కోట్లు ప్రతిపాదించారని, వచ్చే బడ్జెట్‌లో ఆ నిధులు కేటాయిస్తానన్నారు. కలెక్టర్ కాటంనేని భాస్కర్ మాట్లాడుతూ జిల్లాలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, దీనికోసం రూ.700 కోట్లతో ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపినట్టు చెప్పారు. జిల్లాలో 6 లక్షల మంది యువతీ, యువకులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్టు చెప్పారు. నియోజకవర్గానికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు కోరారు. సర్పంచ్ దొడ్డా శేషారత్నం అధ్యక్షతన జరిగిన ఈ గ్రామసభలో మంత్రులు ప్రత్తిపాటి పుల్లారావు, కేఎస్ జవహర్, పితాని సత్యనారాయణ, కొల్లు రవీంద్ర, జెడ్పీ చైర్మన్ ముళ్లపూడి బాపిరాజు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. తొలుత నియోజకవర్గంలో రూ.2.70 కోట్లతో నిర్మించిన పంచాయతీ భవనాల ప్రారంభోత్సవ శిలాఫలకాలను లోకేష్ ఆవిష్కరించారు. ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో 10 మంది రజకులకు ఇస్త్రీబండ్లు అందజేశారు. లబ్ధిదారులకు ట్రాక్టర్లు, కిషి ట్రాక్టర్లు, ముగ్గుల పోటీ విజేత దుర్గకు ప్రథమ బహుమతిగా ప్రిజ్ అందజేశారు. అనంతరం మంత్రి లోకేష్‌ను నాయకులు సత్కరించారు.

మూడోలైన్ ఏర్పాటుకు సర్వే పూర్తి

దక్షణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ వెల్లడి



ఏలూరు రైల్వేస్టేషన్‌లో తనిఖీలు చేస్తున్న దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ వినోద్‌కుమార్ యాదవ్

ఏలూరు (వన్‌టౌన్): విశాఖపట్నం నుంచి విజయవాడ మీదుగా సికింద్రాబాద్ వరకూ మూడోలైను ఏర్పాటుకు సర్వే పనులు పూర్తయ్యాయని, ప్రస్తుతం ఈ ప్రాజెక్టు ప్రతిపాదనలు నీతి అయోగ్ వద్ద పెండింగ్‌లో ఉన్నాయని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ వినోద్‌కుమార్ యాదవ్ తెలిపారు. జిల్లా కేంద్రమైన ఏలూరు రైల్వేస్టేషన్‌ను శుక్రవారం ఆయన వార్షిక తనిఖీ నిర్వహించారు. మూడోలైనుకు నీతి అయోగ్ నుంచి అనుమతులు రాగానే పనులు ప్రారంభిస్తామన్నారు. మూడు, నాలుగు సంవత్సరాల్లో పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. నిత్యం రైల్వే ప్రయాణికుల భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్టు చెప్పారు. రైల్వేశాఖకు సిబ్బంది కొరత లేదన్నారు. ఇటీవల నూతనంగా అధునాతనమైన హంగులతో పట్టాలెక్కిన హంసాఫర్ రైళ్లు మరిన్ని అందుబాటులోకి తీసుకొస్తున్నట్టు చెప్పారు. గతేడాది నుంచి దక్షిణ మధ్యరైల్వే పరిధిలో అనేక కొత్త రైళ్లను ప్రవేశ పెట్టినట్టు వివరించారు.

ఏలూరు రైల్వేస్టేషన్‌కు రెండు లిఫ్టులు

ఏలూరు రైల్వేస్టేషన్ చాలా బాగుందన్నారు. ఈ స్టేషన్‌లో ప్రయాణికుల సౌకర్యార్థం రెండు లిఫ్టలను రూ.60 లక్షలతో ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. స్టేషన్ పరిశీలన అనంతరం చిన్నపిల్లల కోసం స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన పార్క్‌ను ప్రారంభించారు. విజయవాడ డీఆర్‌ఎం దనుంజయులు, ఏలూరు రైల్వే స్టేషన్ సూపరింటెండెంట్ ఎస్.సత్యనారాయణ, ఎన్‌హెచ్‌ఎన్ జిల్లా అధ్యక్షులు మీర్‌హుస్సేన్ పాల్గొన్నారు.

గూడెం రైల్వేస్టేషన్‌కు రెండు ఎస్కలేటర్లు

తాడేపల్లిగూడెం : గూడెం రైల్వేస్టేషన్‌లో రెండు ఎస్కలేటర్లు ఏర్పాటు చేస్తామని దక్షిణ మధ్య రైల్వే జీఎం వినోద్‌కుమార్ యాదవ్ వెల్లడించారు. శుక్రవారం గూడెం స్టేషన్‌ను ఆయన తనిఖీ చేశారు. ప్రస్తుతం స్టేషన్‌లో ఏర్పాటు చేస్తున్న లిఫ్టుకు అదనంగా మరో లిఫ్టు ఏర్పాటు చేస్తామన్నారు. ఇక్కడ ఉన్న గూడ్సుషెడ్‌ను తరలించే అవకాశాలు పరిశీలిస్తామన్నారు. కొన్ని ప్రధాన రైళ్లకు స్టేషన్‌లో హాల్టు ఇవ్వడానికి ప్రయత్నం చేస్తామన్నారు. గూడ్సుషెడ్ తరలించాలని, రెంటో టికెట్ కౌంటర్ ఏర్పాటు చేయాలని దేవాదాయ శాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు జీఎంకు వినతిపత్రం సమర్పించారు. స్టేషన్‌ను పరిశీలించిన ఆయన తిరిగి ప్రత్యేక రైలులో విజయవాడ వెళ్లారు.

ఏడాదిలో రికార్డుస్థాయి అమ్మకాలు



కేక్ కట్ చేస్తున్న ఎండీ ఏవీ సుబ్రహ్మణ్యం

ఏలూరు(సెంట్రల్): నాణ్యతమైన మేతలను ఆక్వా రైతులకు అందిస్తూ ఉత్తమ దిగుమతులు సాధించడమే తమ లక్ష్యమని దీపక్ నెక్స్‌జెన్ ఫుడ్స్ అండ్ ఫీడ్స్ ప్రై లిమిటెడ్ ఎండీ ఏవీ సుబ్రహ్మణ్యం తెలిపారు. ఐ ఫీడ్ వనామీ రొయ్యల మేత అమ్మకాలు ప్రారంభించిన ఏడాదికాలంలోనే ఏలూరు పరిసర ప్రాంతాల్లో 527 టన్నుల మైలు రాయి దాటిన సందర్భంగా స్థానిక కెనాల్ రోడ్డులో లిమిటెడ్ కార్యాలయంలో గురువారం విజయోత్స వేడుక నిర్వహించారు. రైతులు, మార్కెటింగ్ సిబ్బంది నడుమ ఎండీ కేక్ కట్ చేశారు. వ్యాపారాభివృద్ధికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. డైరెక్టర్లు ఎంవీడీ మల్లేశ్వరరావు. కె.అప్పారావు, రాజశేఖర్, ఎ.శేషు పాల్గొన్నారు.

టెన్త్ స్టడీ మెటీరియల్ ఆవిష్కరణ

ఏలూరు (మెట్రో): జిల్లాలో పదో తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత శాతం వచ్చేట్టుగా చర్యలు చేపట్టాలని జెడ్పీ చైర్మన్ ముళ్లపూడి బాపిరాజు డీఈఓ రేణుకను ఆదేశించారు. శుక్రవారం జిల్లా పరిషత్ చైర్మన్ చాంబరులో నిర్వహించిన కార్యక్రమంలో పదో తరగతి స్టడీ మెటీరియల్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో ఏటా 3 వేల పైచిలుకు తెలుగు, ఇంగ్లిషు మీడియం పాఠశాలల పేద విద్యార్థులందరికీ అందించేందుకు ఈ పుస్తకాన్ని నిష్ణాతులైన అధ్యాపకులు, నిపుణులతో తయారు చేయించినట్టు చెప్పారు.

రేపు వెలమల సంక్రాంతి సంబరాలు

పెనుగొండ: వెలమల ఆధ్వర్యంలో పెనుగొండ శ్రీరామనగర్‌లోని పుంతలో మునలమ్మ ఆలయం వద్ద ఈ నెల 7న సంక్రాంతి సంబరాలు నిర్వహించనున్నట్టు నిర్వాహకులు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి ముగ్గుల పోటీ నిర్వహిస్తామని, పదేళ్ల వయసు దాటిన వారందరూ పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. 12 ఏళ్ల లోపు వారికి డ్యాన్స్ బేబీ డ్యాన్స్ పోటీ నిర్వహిస్తామని చెప్పారు. పేర్లను చలుమూరి చంద్రశేఖర్, చలుమూరి తులసీఅన్నపూర్ణ వద్ద నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు.

ఎమ్వీఆర్ జూనియర్ కాలేజ్ విద్యార్థులకు పోటీలు



ఆచంట ఎమ్వీఆర్ కళాశాలలో ముగ్గుల పోటీలో విద్యార్థినులు వేసిన రంగవల్లులు

ఆచంట: జన్మభూమి–మన ఊరు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక ఎమ్వీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించారు. విద్యార్థులకు వక్తృత్వం, వ్యాసరచన, విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం కళాశాల ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మేకా పద్మకుమారి, సర్పంచ్ బీరా తిరుపతమ్మ, కళాశాల ప్రిన్సిపల్ వి.శ్రీనివాసరావు, అధ్యాపకులు భగవాన్‌రెడ్డి, సునీత, లైబ్రేరియన్ డి.విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

పోలీసులపై దౌర్జన్యం చేసిన వ్యక్తికి జరిమానా

పెనుమంట్ర: విధి నిర్వహణలో ఉన్న పోలీస్ సిబ్బందిపై దౌర్జన్యం చేసిన వ్యక్తికి తణుకు కోర్టు శుక్రవారం జరిమానా విధించిందని ఎస్సై జీజే ప్రసాద్ చెప్పారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. పెనుమంట్ర మండలం ఆలమూరు గ్రామంలో రాత్రి గస్తీ తిరుగుతున్న పోలీసులపై గ్రామానికి చెందిన కర్రి రామకృష్ణారెడ్డి దాడి చేసి గాయపర్చాడు. అప్పటి ఎస్సై వీరబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. ఈ కేసులో నిందితుడికి రూ. 5,000 జరిమానా విధిస్తూ తణుకు ఏడీఎం శివశంకర్ తీర్పు చెప్పారు. ఏపీపీ గంగమణి ప్రాసిక్యూషన్ తరఫున వాదించారు.

'ఆరుబయట' అలవాటు వదులుకోవాలి

పెనుమంట్ర: మారుతున్న కాలానికి అనుగుణంగా ఆరుబయట అలవాటును ప్రతి ఒక్కరూ విడనాడాలని మార్టేరు సర్పంచ్ కారిపల్లి మహాలక్ష్మి కోరారు. మార్టేరు పంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం నిర్వహించిన మహిళల ఆత్మగౌరవ సభలో ఆమె మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ ప్రతి పల్లెలోనూ నూరుశాతం అమలు కావాలని కోరారు. మండల పరిషత్ ఉపాధ్యక్షుడు కట్టా బాలాజీవనకుమార్, ఉపసర్పంచ్ తమనంపూడి శ్రీనివాసరెడ్డి, మాజీ సర్పంచ్ గుబ్బల నాగేశ్వరరావు, కార్యదర్శి ఎన్వీ మల్లేశ్వరరావు, అంగన్‌వాడీ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

పల్స్ పోలియో విజయవంతానికి కృషి చేయాలి

పెనుగొండ: ఈ నెల 28 నుంచి 30 వరకు నిర్వహించే పల్స్ పోలియో విజయవంతానికి ప్రణాళికా బద్ధంగా కృషి చేయాలని వైద్య ఆరోగ్య సిబ్బందికి సిద్ధాంతం పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ కేతా సత్తిబాబు సూచించారు. శుక్రవారం సిద్ధాంతం పీహెచ్‌సీలో నిర్వహించిన అభివృద్ధి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. వైద్యాధికారి డాక్టర్ జి.మాలకొండయ్య, సామాజిక ఆరోగ్య అధికారి ఎస్‌వై రమణ, పీహెచ్‌ఎన్ బాలమణి, హెల్త్ సూపర్‌వైజరు అడ్డాల ఉమామహేశ్వరరావు, హెల్త్ అసిస్టెంట్ కొప్పిసెట్టి వెంకట సత్యనారాయణ, అభివృద్ధి కమిటీ సభ్యుడు గొడవర్తి శ్రీనివాసు పాల్గొన్నారు.

మురుగు, దుర్వాసనతో అవస్థలు

రచ్చబండలో మహిళల ఆవేదన

పెనుగొండ:

చుట్టూ మురుగుతో దుర్వాసన భరించలేకపోతున్నామంటూ పెనుగొండ బస్టాండ్ సెంటర్, చింతగింజలవారి వీధి ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహిస్తున్న ప్రజా సంకల్ప యాత్రకు మద్దతుగా పెనుగొండ బస్టాండ్ సెంటర్, చింతగింజలవారి వీధిలో పార్టీ ఆచంట నియోజకవర్గ సమన్వయకర్త కవురు శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం గడపగడపకూ వైఎస్సార్, రచ్చబండ, పల్లె నిద్ర నిర్వహించారు. సమస్యలను ఏకరువు పెట్టడానికి రచ్చబండకు జనం పోటెత్తారు. మురుగుతో పిల్లలు రోగాల బారిన పడుతున్నారని తెలిపారు. అధికార బలంతో అడ్డుగా లేకున్నా గుడిని కూల్చేశారని, పునర్నిర్మిస్తామని హామీ ఇచ్చి కనుమరుగయ్యారన్నారు. కమ్యూనిటీ భవనం లేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. తాగునీటికి పంచాయతీ ట్యాప్ లేక తీవ్ర అవస్థల పాలవుతున్నామని స్థానికులు తెలిపారు. ఆరోగ్యశ్రీలో వైద్యమంటే కుదరదన్నారని ఆరోపించారు. అప్పులుచేసి వైద్యం చేయించుకోవలసిన దుస్థితి ఏర్పడిందన్నారు. కవురు శ్రీనివాస్ మాట్లాడుతూ చంద్రబాబు పాలనలో ఆరోగ్యశ్రీకి సుస్తీ చేసిందన్నారు. జగన్ అధికారంలోకి వస్తే రూ.1,000 కన్నా ఎక్కువ ఖర్చయ్యే ఆరోగ్య సమస్యలకు ఆరోగ్యశ్రీ ద్వారానే వైద్యం అందిస్తారన్నారు. కార్యక్రమంలో రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి మేడపాటి సాయి చంద్రమౌళీశ్వర రెడ్డి, మండల కన్వీనర్ దంపనబోయిన బాబూరావు, మండల ఉపాధ్యక్షుడు పేరిచర్ల నాగశ్రీను, పెనుగొండ పట్టణ కన్వీనర్ తిరుపతి పెదకాపు, జిల్లా కార్యవర్గ సభ్యుడు వెలగల శ్రీనివాసరెడ్డి, యువజన విభాగం మండల కన్వీనర్ కొనుకు శ్రీనివాసరావు, ఇలపర్రు అధ్యక్షుడు వేండ్ర వెంకటేశ్వర్లు, పార్టీ నాయకులు నౌడు దుర్గారావు, ఆగొశెట్టి చంటి, పూతినీడి వెంకటేశ్వరరావు, బళ్ల బద్రి, కందికట్ల మదన్ మోహనరావు, కొప్పూరి తిరపా రెడ్డి, నౌడు కోటేశ్వరరావు, దొడ్డిపట్ల వెంకన్న,బొక్కా దాసు, దొడ్డిపట్ల శ్రీను, డి.తిరపయ్య, రెడ్డి తాతారావు, దొడ్డిపట్ల రాంబాబు, రంగోలు మురళి, ఎలీషా, దొడ్డిపట్ల నాగేశ్వరరావు, దొడ్డిపట్ల దుర్గారావు పాల్గొన్నారు.



పెనుగొండ చింతగింజలవారి వీధిలో నిర్వహించిన రచ్చబండలో కవురు శ్రీనివాస్‌కు ఆ ప్రాంత సమస్యలు చెబుతున్న మహిళ

చెరువుల అక్రమ తవ్వకాలను ప్రోత్సహిస్తున్న అధికారులు

పెనుమంట్ర: పెనుమంట్ర మండలంలో అనధికార రొయ్యలసాగు ఎన్నో అనర్థాలు తెచ్చిపెడుతోందని టీడీపీకి చెందిన మండల పరిషత్ ఉపాధ్యక్షుడు కట్టా బాలాజీవనకుమార్ పేర్కొన్నారు. శుక్రవారం మార్టేరులో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఆక్వా చెరువుల అక్రమ తవ్వకంపై గ్రామ సభలు, మీకోసం కార్యక్రమాల్లో అనేక అభ్యంతరాలు వ్యక్తమౌతున్నా అధికారులు పట్టించుకోవడంలేదన్నారు. సమీప రైతుల అంగీకారం లేకున్నా కొన్ని శాఖల అధికారులు బాధిత రైతులను మరింత భయపెట్టి చెరువుల అక్రమ తవ్వకాలను ప్రోత్సహిస్తున్నారని ధ్వజమెత్తారు. ఈవిషయం ప్రభుత్వానికి ఎంతో చెడ్డ పేరు తెస్తున్నా అధికారుల బాణీ మారడం లేదన్నారు. ముఖ్యంగా పాలమూరు, భట్లమగుటూరు, నెలమూరు, జుత్తిగ, మల్లిపూడి, పెనుమంట్ర గ్రామాల్లో కొత్తగా చెరువుల తవ్వకాన్ని నిరశిస్తూ సమీప రైతులు అధికారులకు విన్నపాలు చేస్తున్నా వారి గోడు వినడంలేదని ఆరోపించారు. ఇప్పటికైనా స్థానిక రెవెన్యూ, వ్యవసాయ, ఫిషరీ శాఖల తీరు మారకపోతే ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తగిన ఆధారాలతో తీసుకెళతామని ఆయన హెచ్చరించారు.

జన్మభూమి సభలు వాయిదా

పెనుగొండ: మండలంలోని దేవ, మునమర్రు, కొఠాలపర్రులో శుక్రవారం నిర్వహించాల్సిన జన్మభూమి సభలను వాయిదా వేసినట్టు ఎంపీడీఓ డీవీఎస్ పద్మిని తెలిపారు. అనివార్య కారణాల వలన వాయిదా వేశామని, త్వరలోనే సభలు నిర్వహించే తేదీలు వెల్లడిస్తామని చెప్పారు.

నేడు ఆచంట జన్మభూమిలో పాల్గొనున్న మంత్రి పితాని

ఆచంట: ఆచంట పంచాయతీ కార్యాలయం వద్ద శనివారం నిర్వహించే జన్మభూమి–మన ఊరు కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పనశాఖ మంత్రి పితాని సత్యనారాయణ పాల్గొంటారని ఎంపీడీఓ సంగాని వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు.

జన్మభూమి ద్వారా అర్హులకే ప్రభుత్వ పథకాలు

పెనుమంట్ర: పేద వర్గాలకే ప్రభుత్వ ఫలాలు అందజేయడానికి జన్మభూమి గ్రామసభలు ఎంతగానో ఉపకరిస్తున్నాయని పెనుగొండ ఏఎంసీ చైర్మన్ సానబోయిన గోపాలకృష్ణ అన్నారు. మాముడూరులో శుక్రవారం నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రైతులకు రాయితీపై అందిస్తున్న యంత్రాలు, బరకాలు ఇతర పరికరాలను అర్హులంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పలువురు రైతులకు ఆయన వ్యవసాయ శాఖ సరఫరా చేసిన బరకాలు అందజేశారు. సర్పంచ్ కంకిపాటి లక్ష్మి, ఎంపీటీసీ సభ్యురాలు తుంగా లావణ్య, కార్యదర్శి ఎన్.రామారావు పాల్గొన్నారు.

ప్రపంచం అనుసరిస్తున్న క్రీస్తు బోధనలు


ఆచంట:

క్రీస్తు బోధనలు ప్రపంచం యావత్తు అనుసరిస్తోందని వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి చెల్లెం ఆనంద్‌ప్రకాష్ అన్నారు. వల్లూరులో మాజీ సర్పంచ్ నీతిపూడి భాగ్యలక్ష్మి, వెంకట్రావు దంపతులు, స్థానిక బైబిల్ మిషన్ చర్చి ఆధ్వర్యంలో గురువారం రాత్రి క్రిస్మస్ వేడుక ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆనంద్‌ప్రకాష్ కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. బైబిల్ మిషన్ చర్చి పాస్టర్ గెద్దాడ రత్నరాజు, ఏపీ ట్రాన్స్‌కో పెనుగొండ ఏడీఏ డి.శ్రీనివాసరావు, పెనుమంట్ర, ఆచంట, యలమంచిలి మండల ఏఈలు ఈశ్వరరావు, రాజీవ్, ఎన్.రామ్మోహనరావు, ఎంపీటీసీ మాజీ సభ్యులు బండి వెంకటేశ్వరరావు, జుత్తిగ దుర్గారావు, సొసైటీ డైరెక్టర్ చిట్టూరి సత్యనారాయణ, పాస్టర్లు యలమంచిలి బాబూరావు, జ్యోతిబాబు, జోగి లాజరస్ పాల్గొన్నారు. మాజీ సర్పంచ్ భాగ్యలక్ష్మి దంపతులు 100 మందికి చీరలు పంపిణీ చేశారు.



వల్లూరు క్రిస్మస్ వేడుకలో చెల్లెం ఆనంద్‌ప్రకాష్ చేతుల మీదుగా చీరలు పంపిణీ చేస్తున్న దృశ్యం

వెండితెర



ఆచంట		
కళ్యాణచక్రవర్తి	:	2 కంట్రీస్
వల్లూరు		
విజయకృష్ణ	:	హలో
పాలకొల్లు		
గీతా అన్నపూర్ణ	:	హలో
మారుతి	:	ఎంసిఎ
అడబాల స్క్రీన్ 1	:	ఎంసీఏ
అడబాల స్క్రీన్ 2	:	హలో
శ్రీనివాస డీలక్స్	:	ఆక్సిజన్
శ్రీనివాస మినీ	:	రాజుగారి గది 2
శ్రీనివాస డిజిటల్	:	ఇఈ
రంజని	:	సప్తగిరి ఎల్ఎల్‌బీ

సాక్షి
పశ్చిమగోదావరి | శనివారం | జనవరి | 6

Portal Updates:
www.sakshieducation.com
➔ TS TRT 2017 SGT Exam: 6 Online Practice Tests Available
➔ Navodaya Vidyalaya Samiti: Non-Teaching Staff CBT Admit Card
➔ AP & TS Intermediate, Material, Bit bank and Model Papers

విద్య
శ్రద్ధావాన్ లభతే జ్ఞానం

Sakshi Vidya Online Edition www.sakshieducation.com/Vidya.aspx
Send your Feedback to..

‘చుక్కలనే పూవులతో పెద్ద చెట్టులాగా కనిపిస్తోంది ఆకాశం’



గంగనపల్లె వెంకటరమణ
స్కూల్ అసిస్టెంట్ (తెలుగు),
జెడ్పీహెచ్ఎస్, పి.వి.జి. పల్లె,
పుల్లంపేట, వైఎస్ఆర్ కడప జిల్లా



4. వెన్నెల

సామర్థ్యం: 1. అవగాహన- ప్రతిస్పందన

♦ కింది పద్యాలకు ప్రతిపదార్థాలు రాయండి. *4 మార్కులు*

సూచనలు:

1. అన్వయక్రమాన్ని పాటిస్తూ, క్రియా పదంతో ముగించినందుకు 1 మార్కు.
2. అన్ని పదాలకు సరైన అర్థాలు రాసినందుకు (సంధి పదాలను విడదీసి రాయాలి) 3 మార్కులు.

**1. సురుచిర తారకా కుసుమ శోభి నభోంగణభూమిc గాలమ
న్గరువపు సూత్రధారి జతనంబున దిక్పతికోటి ముందటన్
సరసముగా నటింపcగ నిశాసతి కెత్తిన క్రొత్తతోcపుc బెం
దెర యన నొప్పె సాంధ్య నవదీధితి పశ్చిమ దిక్తటంబునన్**

ప్రతిపదార్థం:

సురుచిర = చాలా అందమైన
తారకా = చుక్కలనే; కుసుమ = పూల చేత
శోభి = అలంకరించిన
నభః + అంగణ భూమిన్ = ఆకాశమనే రంగస్థలం (వేదిక)పై
కాలము + అన్ = కాలమనే
గరువపు = గొప్ప;
సూత్రధారి = సూత్రధారి (దర్శకుడు)
జతనంబున = ప్రయత్న పూర్వకంగా
దిక్పతి కోటి = దిక్పాలకుల సమూహం
ముందటన్ = ముందు (ఎదుట)
సరసముగా = చక్కగా (యుక్తంగా)
నటింపగ = నాట్యం చేయడానికి సిద్ధపడిన
నిశాసతికి = రాత్రి అనే స్త్రీకి
ఎత్తిన = నిలిపిన (పట్టిన)
క్రొత్త = కొత్తదైన; తోcపున్ = ఎర్రని
పెన్ + తెర = పెద్ద తెర; అనన్ = అన్నట్లుగా
పశ్చిమ దిక్ + తటంబునన్ = పడమటి తీరంలోని (పడమటి దిక్కున)
సాంధ్య = సంధ్యకు సంబంధించిన (సంధ్యాకాలపు)
నవ దీధితి = కొత్త వెలుగు
ఒప్పెన్ = ప్రకాశించింది

♦ **కింది పద్యాలను పాదభంగం లేకుండా పూరించి, భావాలను రాయండి.** *4 మార్కులు*

సూచనలు:

1. పాదభంగం లేకుండా పద్యాన్ని పూరించినందుకు (4 × ½) 2 మార్కులు.
2. సరైన భావం రాసినందుకు 2 మార్కులు మొత్తం.

1. ‘దెసలను కొమ్మ లొయ్య .... సముత్సుకాకృతిన్’ అనే పద్యాన్ని పూరించి, భావాన్ని రాయండి.

పద్యం:

**దెసలను కొమ్మ లొయ్య నతిదీర్ఘములైన కరంబులన్ బ్రియం
బెసcగcగ నూcది నిక్కి రజనీశ్వరుc డున్నతలీలc బేర్చు నా
కస మను పేరి భూరుహము కాంత నిరంతర తారకా లస
త్కుసుమ చయంబు గోయుటకొకో యనc బ్రాcకె
సముత్సుకాకృతిన్**

భావం: దిక్కులనే కొమ్మలతో, ప్రకాశించే చుక్కలనే పూవులతో పెద్ద చెట్టులాగా కనిపిస్తోంది ఆకాశం. తన పొడవైన చేతులతో ఆ పూవులను అందుకునేందుకా అన్నట్లు చంద్రుడు మిక్కిలి ఉత్సాహంతో విజృంభించాడని ఎర్రన వర్ణించాడు.

సామర్థ్యం : 2. వ్యక్తీకరణ (స్వీయ రచన)

♦ లఘు సమాధాన ప్రశ్నలు. *2 మార్కులు*

1. వెన్నెల పాఠ్యాంశాన్ని రచించిన కవి గురించి రాయండి.
కవి: ఎర్రా ప్రెగ్గడ (ఎర్రన) **కాలం:** 14వ శతాబ్దం
రచనలు: భారతంలో అరణ్య పర్వ శేషం, హరివంశం, నృసింహపురాణం,రామాయణం మొదలైనవి.
బిరుదులు: శంభుదాసుడు, ప్రబంధ పరమేశ్వరుడు
శైలి: ఎర్రన రచనలో వర్ణనలు అధికంగా ఉంటాయి. తరువాతి కాలంలోని కవుల వర్ణనకు ఎర్రన వర్ణనలే ప్రేరణనిచ్చాయి.
ఇతర విషయాలు: కవిత్రయంలో మూడవవాడు ఎర్రన. ఈయన గురువు శంకరస్వామి. తల్లిదండ్రులు పోతమాంబిక, సూరనార్యులు. ఎర్రన అద్దంకిని రాజధానిగా చేసుకొని పాలించిన ప్రోలయ వేమారెడ్డి ఆస్థాన కవి.

2. వెన్నెల పాఠ్యాంశ నేపథ్యాన్ని రాయండి.
హిరణ్యకశిపుడు వనవిహారం చేసిన సందర్భంలో వసంత రుతువును, సాయం సమయాన్ని, చంద్రోదయాన్ని ఎర్రన వర్ణించాడు. రోజంతా తీవ్రమైన ఎండను ప్రసరింపజేసిన సూర్యుడు ఇంకా ఉష్ణ తాపాన్ని పెంచితే అసుర నాయకుడైన హిరణ్యకశిపుడు సహింపడేమో అన్నట్లు నెమ్మదిగా పక్కకు తొలగిపోయాడు. ఆ తర్వాత ప్రకృతిలో వచ్చిన మార్పులను వర్ణించడమే ఈ పాఠ్యాంశ నేపథ్యం.

3. కావ్య ప్రక్రియను గురించి రాయండి.
ఎర్రన రచించిన ‘వెన్నెల’ పాఠ్యాంశం కావ్య ప్రక్రియకు చెందింది. ప్రాచీన తెలుగు సాహిత్య ప్రక్రియల్లో కావ్య ప్రక్రియ ఒకటి. ఇందులో వర్ణనలు ఎక్కువగా ఉంటాయి. కావ్యాల్లో శృంగార, భక్తి, వీర రసాలకు, కథాకథనానికి ప్రాధాన్యం ఉంటుంది. నృసింహ పురాణం, హరివంశం మొదలైనవి ఎర్రన కావ్యాలు.

4. వెన్నెలను వర్ణించడానికి కవి ఏయే అంశాలను ఎన్నుకున్నాడో తెల్పండి.
కవిత్రయంలో మూడవ వాడు ఎర్రన. ఈయన తన నృసింహపురాణంలో వెన్నెలను ఎంతో రమణీయంగా వర్ణించాడు. వెన్నెల తెల్లగా ఉంటుంది. కాబట్టి ధవళ వర్ణాన్ని సూచించే పాలసముద్రం, ప్రకాశిస్తున్న చంద్ర బింబం, సరస్సులో విచ్చుకున్న కలువపూలు, చంద్ర కాంత శిలలు, అందమైన స్త్రీల చిరునవ్వుల కాంతి అనే అంశాలను ఎన్నుకొని కవి వెన్నెలను వర్ణించాడు.

5. ‘కాటుక గ్రుక్కినట్టి కరవటంబన జగదండఖండ మమరె’ ఈ మాటలు కవి ఏ సందర్భంలో పేర్కొన్నాడో వివరించండి.
సాయం సంధ్యా సమయంలో ఆకాశంలో దట్టంగా వ్యాపించిన చీకటిని వర్ణిస్తున్న సందర్భంలో కవి ఎర్రన పలికిన మాటలివి. అధికమైన చీకటి కారణంగా కంటికి ఏమీ కనిపించడం లేదు. ఇది ఎట్లా ఉందంటే దిక్కులు, ఆకాశం, భూమి ఒకదానిలో ఒకటి కలిసిపోయి, బాగా కాటుక నింపిన భరిణె (కరవటంబు) లాగా విశ్వమంతా నల్లగా ఉందని కవి పేర్కొన్నాడు. కవి ఊహ నిజంగా అద్భుతం.

♦ **మరికొన్ని మాదిరి ప్రశ్నలు**

6. పున్నమి నాటి చంద్రబింబాన్ని చూస్తే చంద్రుడిలో ఏమేమి ఉన్నట్లుగా మీరు అనుభూతి చెందుతారు?
7. పౌర్ణమి నాటి కలువలను చూస్తుంటే మీకు కలిగే ఆనందం ఎలా ఉంటుందో ఊహించి రాయండి.
8. వెన్నెలను చూసిన కలువలు ఎలా ప్రతిస్పందించాయో మీ పాఠం ఆధారంగా రాయండి.
9. చంద్రుడు తన వెన్నెలతో ప్రపంచానికి ఆహ్లాదాన్ని ఎలా కలిగించాడని ఎర్రన వర్ణించాడు?

♦ **మాదిరి వ్యాసరూప సమాధాన ప్రశ్నలు. 5 మార్కులు**

1. వెన్నెల పాఠ్యభాగ సారాంశాన్ని మీ సొంతమాటల్లో రాయండి. (లేదా)
2. వెన్నెల విస్తరించిన విధానాన్ని మీ సొంతమాటల్లో రాయండి. (లేదా)
3. రాత్రి అనే ఆలోచన రానీయక, చీకటి అనే పేరును విననీయక ఆనంద తరంగంలా విస్తరించిన వెన్నెల విజృంభణను మీ సొంతమాటల్లో రాయండి.

సామర్థ్యం : 3. భాషాంశాలు (పద జాలం)

♦ **కింది పదాలను సొంతమాటల్లో ఉపయోగించి రాయండి.**

1. స్మిత కాంతి = చిరునవ్వుల వెలుగు
   ఇంటికి వచ్చిన అతిథులను స్మితకాంతితో పలకరించాలి.
2. దివి = ఆకాశం
   సూర్యచంద్రులు దివిలో ప్రయాణిస్తారు.
3. మిక్కుటం = ఎక్కువ
   పెద్దనోట్ల రద్దు కారణంగా పేద ప్రజలు మిక్కుటంగా బాధలు పడ్డారు.
4. రజనీకర బింబం = చంద్ర బింబం
   పౌర్ణమి నాటి *రజనీకరబింబం* ఎంతో ఆనందాన్నిస్తుంది.

నానార్థాలు

1. వెల్లి = ప్రవాహం, పరంపర, పాలవెల్లి
2. కుండలి = పాము, నెమలి, వరుణుడు
3. నిట్టవొడుచు = ఉప్పొంగు, విజృంభించు, రోమాంచితమగు

పర్యాయ పదాలు

1. చాడ్పు = విధం, భంగి, రీతి, తీరు
2. వెల్లి = ప్రవాహం, వెల్లువ
3. కైరవం = కలువ, కల్హారం, కుమదం, ఇందీవరం
4. కౌముది = వెన్నెల, చంద్రిక, జ్యోత్స్న
5. చంద్రుడు = ఇందుడు, శశాంకుడు, నిశాకరుడు
6. తమస్సు/తమం= చీకటి, ఆంధ్యం, అంధకారం, ఇరులు

ప్రకృతులు–వికృతులు

1. సంధ్య – సంజ; 2. దిశ – దెస
3. ధర్మము – దమ్మము 4. రాత్రి – రాతిరి
5. నిశ – నిసి 6. గౌరవము – గారవము
7. యత్నము–జతనము 8. చంద్రుడు–చందురుడు

వ్యాకరణాంశాలు

♦ **కింది పదాలను విడదీసి, సంధి పేరు రాయండి**

1. రజనీశ్వరుడు = రజని + ఈశ్వరుడు –సవర్ణదీర్ఘ సంధి
2. చంద్రికాంబోధి = చంద్రిక + అంబోధి –సవర్ణదీర్ఘ సంధి
3. సముత్సుకాకృతిన్ = సముత్సుక + ఆకృతిన్ –సవర్ణదీర్ఘ సంధి
4. దివసేంద్రుడు = దివస + ఇంద్రుడు –గుణ సంధి
5. కాంతోపలంబులు = కాంత + ఉపలంబులు –గుణ సంధి
6. తలమెక్కి = తలము + ఎక్కి –ఉత్వ సంధి
7. చంద్రుడుదయించె = చంద్రుడు + ఉదయించె –ఉత్వ సంధి
8. ఖండమమరె = ఖండము + అమరె –ఉత్వ సంధి
9. దీర్ఘములైన = దీర్ఘములు + ఐన –ఉత్వ సంధి
10. ధీరంబైన = దీరంబు + ఐన –ఉత్వ సంధి
11. అత్యంత = అతి + అంత –యణాదేశ సంధి
12. వంటాముదము = వంట +ఆముదము –అత్వ సంధి
13. ఏమనిరి = ఏమి + అనిరి –ఇత్వ సంధి
14. అవ్విధంబున = ఆ + విధంబున –త్రిక సంధి
15. చనదొరు = చనదు + ఒరు –ఉత్వ సంధి

♦ **కింది పదాలకు విగ్రహ వాక్యాలు రాసి, సమాసాలను పేర్కొనండి.**

1. నలుదెసలు = నాలుగు సంఖ్య గల దెసలు –ద్విగు సమాసము
2. సూర్యచంద్రులు= సూర్యుడునూ, చంద్రుడునూ –ద్వంద్వ సమాసము

♦ **కింది పద్యపాదాల్లోని అలంకారాన్ని గుర్తించండి. లక్షణ సమన్వయం చేయండి.**

అభినుతేందు చంద్రికాంబోధి యఖిలంబు నీట నిట్టలముగ నిట్టవొడిచె.
– ఇందులో రూపకాలంకారం ఉంది.
ఇక్కడ వెన్నెల (చంద్రిక) అనే సముద్రము (అంబుధి) నుంచి చంద్రుడు (అభినుత + ఇందు) నిండుగా (నిట్టలముగా) ఆవిర్భవించాడు (నిట్టవొడిచె) అని చెప్పడం జరిగింది. ఉపమేయమైన వెన్నెలకు ఉపమానమైన సముద్రానికి అభేదం చెప్పబడింది. కాబట్టి ఇది రూపకాలంకారం.

పద్యాలు – లక్షణాలు

♦ **తేటగీతి:**

1. ఇది ఉపజాతి పద్యం. నాలుగు పాదాలు ఉంటాయి
2. ప్రతిపాదంలో ఒక సూర్యగణం, రెండు ఇంద్ర గణాలు, మరలా రెండు సూర్య గణాలు వస్తాయి. (సూర్యుడొక్కరుండు, సురరాజులిద్దరు, దినకర ద్వయంబు తేటగీతి)
3. ప్రతిపాదంలో ఒకటో అక్షరానికి నాలుగో గణ మొదటి అక్షరానికి యతి చెల్లుతుంది.
4. ప్రాస నియమం ఉండదు.

♦ **ఆటవెలది:**

1. ఇది ఉపజాతి పద్యం. నాలుగు పాదాలు ఉంటాయి
2. ఒకటి, మూడు పాదాల్లో వరసగా మూడు సూర్య గణాలు, రెండు ఇంద్ర గణాలు ఉంటాయి.
3. రెండు, నాలుగు పాదాల్లో ఐదు సూర్యగణాలే ఉంటాయి. (ఇన గణ త్రయంబు, ఇంద్ర ద్వయంబు హంస పంచకంబు ఆటవెలది)
4. ప్రతి పాదంలో ఒకటో అక్షరానికి నాలుగో గణ మొదటి అక్షరానికి యతి చెల్లుతుంది. యతి లేని చోట ప్రాస యతి ఉంటుంది.
5. ప్రాస నియమం ఉండదు.

పశ్చిమగోదావరి | శనివారం | జనవరి | 6 | 2018 సాక్షి

'నాదేశం నశించే పరిస్థితుల్లో నేను జన్మించాను'



మగ్గం వెంకటరమణరావు
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల.



పోటీ పరీక్షల ప్రత్యేకం
వరల్డ్ హిస్టరీ

మాదిరి ప్రశ్నలు

1. కింది వాటిలో 'అక్షరాజ్య కూటమి'లోని దేశాలేవి?
1) నార్వే, స్వీడన్, డెన్మార్క్
2) ఇటలీ, జర్మనీ, జపాన్
3) అమెరికా, చైనా, స్పెయిన్
4) రష్యా, ఫ్రాన్స్, బ్రిటన్

2. 'కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ చైనా' తొలి సమావేశం ఎక్కడ జరిగింది?
1) బీజింగ్ 2) నాన్‌కింగ్
3) షాంఘై 4) పెకింగ్

3. ఇటలీ ఏకీకరణోద్యమంలో కీలక పాత్ర పోషించిన గారీబాల్డీ ఎక్కడ జన్మించాడు?
1) నైస్ 2) టస్కనీ
3) సార్డీనియా 4) వెనిస్

4. ముస్తాఫ కెమాల్ పాషాకు ఉన్న బిరుదు అయిన 'కెమాల్' అంటే?
1) వేగు చుక్క 2) పరిపూర్ణుడు
3) రక్షకుడు 4) విమోచకుడు

5. కింది వాటిలో సరైన జత ఏది?
1) హిట్లర్ ఆత్మహత్య -1945
2) ఐక్యరాజ్య సమితి సచివాలయం – న్యూయార్క్
3) ఉదయించే సూర్యుడి భూమి – జపాన్
4) పైవన్నీ సరైనవే

6. అడాల్ఫ్ హిట్లర్ ఎవరి తత్వ సిద్ధాంతాలకు ప్రభావితుడయ్యాడు?
1) హిడెన్‌బర్గ్ 2) ముత్సుహిటో
3) జోసెఫ్ గోబెల్స్ 4) నీషి

7. కింది వాటిలో నల్లమందు యుద్ధాలు ఏయే దేశాల మధ్య జరిగాయి?
1) చైనా – బ్రిటన్
2) జర్మనీ – ఆస్ట్రియా
3) జపాన్ – అమెరికా
4) ఫ్రాన్స్ – ఇటలీ

8. 'చైనా జాతి పిత' అని ఎవరిని పిలిచారు?
1) సన్ యెట్ సేన్ 2) చౌ ఎన్ లై
3) చూటే 4) మావో సే టుంగ్

9. రెండో విక్టర్ ఇమ్మానుయేల్ ఏ ప్రాంత పాలకుడిగా కీర్తిగాంచి నిజాయితీపరుడైన రాజుగా ప్రసిద్ధి చెందాడు?
1) సార్డీనియా 2) ఫ్లారెన్స్
3) వెనిస్ 4) సెవాయ్

10. 'నల్లచేయి' అనే గుర్తు ఉన్న 'నరోరా ఒబ్రానా సంస్థ' ఏ దేశ విప్లవ సంస్థ?
1) బోస్నియా 2) సెర్బియా
3) ఆస్ట్రియా 4) మొరాకో

11. కౌంట్ కవూర్ స్థాపించిన పత్రిక ఏది?
1) పీపుల్స్ అబ్జర్వర్
2) ఇల్ రిసార్జిమెంటో
3) ఇస్క్రా 4) అవంతి

12. 'మతం లేని రాజ్యం దిక్సూచి లేని నౌక లాంటిది' అని అన్నదెవరు?
1) మెటర్నిక్ 2) ఆటోవాన్ బిస్మార్క్
3) మొదటి విలియం
4) నెపోలియన్ బోనాపార్టే

13. ఆస్ట్రియా యువరాజు 'ఆర్చ్‌డ్యూక్ ఫెర్డినాండ్'ను ఎక్కడ హత్య చేశారు?
1) సరాజెవో 2) వార్సా
3) బెర్న్ 4) జెనీవా

14. ఫ్రాన్స్ చక్రవర్తి నెపోలియన్ బోనా పార్టే 'కంకార్డేట్' అనే మత ఒప్పందం ఎవరితో చేసుకున్నాడు?
1) పోప్ 10వ లియో
2) పోప్ 6వ అలెగ్జాండర్
3) పోప్ 7వ ఫయిస్
4) పోప్ 5వ ఫయిస్

15. వర్సయిల్స్ సంధి సమావేశంలో పాల్గొన్న ఇటలీ ప్రధాన మంత్రి ఎవరు?
1) ఆర్లాండో 2) జార్జ్ క్లెమెన్సో
3) లాయిడ్ జార్జ్ 4) ఉడ్రో విల్సన్

16. 'యుద్ధం ప్రష్యన్ల జాతీయ పరిశ్రమ' అని అన్నదెవరు?
1) డాంటన్ 2) మిరాబూ
3) రాబిస్పియర్ 4) లఫాయితే

17. కింది వాటిలో జోసెఫ్ మాజినీ స్థాపించిన సంస్థ?
1) ఎర్ర చొక్కాల దళం
2) నల్ల చొక్కాల దళం
3) తుంగ్ మెంగ్ హుయి విప్లవ సంస్థ
4) యంగ్ ఇటలీ సంస్థ

18. జపాన్‌లో 'షింటో' ప్రాచీన మతం. 'షింటో' అంటే?
1) విప్లవ భూమి 2) పవిత్ర భూమి
3) దేవతల మార్గం
4) దైవ శాపగ్రస్థ దేశం

19. నెపోలియన్ బోనా పార్టే ఏ తేదీన జన్మించాడు?
1) 1769 ఆగస్టు 15
2) 1779 జనవరి 26
3) 1789 మార్చి 19
4) 1766 అక్టోబర్ 14

20. 'ఆసియా ఆసియావాసులకే' అనే నినాదం ఏ దేశానిది?
1) జపాన్ 2) చైనా
3) భారత్ 4) శ్రీలంక

21. నెపోలియన్ బోనాపార్టేకి సంబంధించి కింది వాటిలో సరైంది?
1) 1804లో ఫ్రాన్స్ చక్రవర్తిగా అధికారం చేపట్టాడు
2) రెండో జస్టీయన్‌గా కీర్తి పొందాడు
3) 1815లో వాటర్లూ యుద్ధం చేశాడు
4) పైవన్నీ సరైనవే

22. వ్యాపార నిమిత్తం చైనాలో అడుగుపెట్టిన తొలి ఐరోపావాసులు ఎవరు?
1) బ్రిటిషర్లు 2) ఫ్రెంచ్‌వారు
3) పోర్చుగీస్‌వారు 4) డచ్చివారు

23. నెపోలియన్ బోనాపార్టే 'భూఖండ విధానం' ఏ దేశానికి వ్యతిరేకంగా చేపట్టాడు?
1) ప్రష్యా 2) ఇంగ్లండ్
3) రష్యా 3) ఆస్ట్రియా

24. మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో 21 డిమాండ్‌ల పత్రాన్ని జపాన్ ఏ దేశానికి పంపింది?
1) ఇంగ్లండ్ 2) రష్యా
3) ఫ్రాన్స్ 4) చైనా

25. టర్కీ.. నానాజాతి సమితిలో ఎప్పుడు సభ్యత్వం పొందింది?
1) 1932 2) 1934
3) 1936 4) 1938

26. 'బ్లడ్ అండ్ ఐరన్' పాలసీ సృష్టికర్త ఎవరు?
1) జోసెఫ్ మాజినీ
2) డాక్టర్ సన్‌యేట్‌సేన్
3) ఆటోవాన్ బిస్మార్క్
4) మూడో నెపోలియన్

27. 'స్త్రీ సంపూర్ణ వ్యక్తిత్వానికి మాతృత్వం ఎలాంటిదో, సంపూర్ణ వికాసానికి యుద్ధం అలాంటిది' అని అన్నదెవరు?
1) లెనిన్ 2) స్టాలిన్
3) అడాల్ఫ్ హిట్లర్
4) బెనిటో ముస్సోలినీ

28. నానాజాతి సమితి సచివాలయం కేంద్ర కార్యాలయం ఎక్కడ ఉంది?
1) జెనీవా 2) న్యూయార్క్
3) బెర్లిన్ 4) మాస్కో

29. అడాల్ఫ్ హిట్లర్ స్థాపించిన 'రహస్య పోలీస్ దళం' ఏది?
1) రీచ్‌స్టాగ్ 2) థర్డ్ సెక్షన్
3) గెస్టాపో 4) ఆగ్‌పూ

30. నానాజాతి సమితిని ఎప్పుడు స్థాపించారు?
1) 1918 2) 1920
3) 1922 4) 1924

31. 'ప్రాచ్య విజ్ఞాన కోశం' అని ఏ దేశాన్ని పిలుస్తారు?
1) శ్రీలంక 2) జపాన్
3) చైనా 4) బర్మా

32. కింది వాటిలో అడాల్ఫ్ హిట్లర్ రాసిన గ్రంథం ఏది?
1) ఏప్రిల్ థీసిస్ 2) మీన్‌కాంప్
3) ద స్టడీ ఆఫ్ ఫిజికల్ కల్చర్
4) దాస్ కాపిటల్

33. బెనిటో ముస్సోలిని.. ఫాసిస్ట్ పార్టీని ఎక్కడ స్థాపించాడు?
1) వెనిస్ 2) మిలాన్
3) ఫ్లారెన్స్ 4) రోమ్

34. 'కార్బోనరీ' అంటే?
1) సంగీత బృందం 2) గ్రామీణ రైతులు
3) బొగ్గును కాల్చేవారు
4) యుద్ధ ఖైదీలు

35. 'టర్కీ టర్కులకే' అనే నినాదం ఇచ్చిందెవరు?
1) ఇస్మత్ ఇనోను
2) ముస్తాఫ కెమాల్ పాషా
3) అలీ ఫతేహి ఒక్యార్
4) జెనిటో జౌరజ్

36. ఐరోపా ఖండంలో వియన్నా కాంగ్రెస్ సమావేశం ఎప్పుడు జరిగింది?
1) 1815 2) 1817
3) 1819 4) 1821

37. కింది వాటిలో సరైన జత ఏది?
1) ఫ్యూరర్ – అడాల్ఫ్ హిట్లర్
2) ఇల్‌డ్యూస్ – బెనిటో ముస్సోలిని
3) అటాటర్క్ – ముస్తాఫా కెమాల్ పాషా
4) పైవన్నీ సరైనవే

38. పెరల్ హార్బర్ సంఘటన ఏ తేదీన జరిగింది?
1) 1941 డిసెంబర్ 7
2) 1942 డిసెంబర్ 17
3) 1943 ఆగస్టు 16
4) 1944 మార్చి 19

39. ఫాసిస్ట్ పార్టీ చిహ్నాలు ఏవి?
1) సూర్యుడు, నాగలి
2) స్వస్తిక్, నక్షత్రం 3) పావురం, పులి
4) పుల్లల మోపు, గొడ్డలి

40. 'ఇటలీ జాతీయోద్యమానికి ఆత్మ' అని ఎవరిని పేర్కొంటారు?
1) మాజినీ 2) గారీబాల్డీ
3) కౌంట్‌కవూర్ 4) విన్సెంట్ జియోబర్టీ

41. చైనాలో 'బాక్సర్ తిరుగుబాటు' ఎప్పుడు జరిగింది?
1) 1900 2) 1902
3) 1904 4) 1906

42. కింది వాటిలో సరైన జత ఏది?
1) సమురాయ్ – సైన్యాధికార వర్గం (జపాన్)
2) మంచూ – చైనాను పాలించిన చివరి రాజవంశం
3) 20వ శతాబ్దపు కన్ఫ్యూషియస్ – సన్‌యెట్‌సేన్
4) పైవన్నీ సరైనవే

43. అడాల్ఫ్ హిట్లర్ తన ఆర్థికమంత్రిగా ఎవరిని నియమించాడు?
1) లియోపాల్డ్ 2) బెనెడెట్టి
3) షాట్ 4) వాన్‌రూన్

44. 'మెయిజీ' అంటే?
1) విజ్ఞతతో వ్యవహరించడం
2) నియంతృత్వ పాలన
3) పెద్ద భూస్వామ్య వర్గం
4) దైవలోక చక్రవర్తి

45. చౌఎన్‌లై ప్రధానిగా 'ప్రజా రిపబ్లిక్' ఏ దేశంలో ఏర్పడింది?
1) జపాన్ 2) చైనా
3) ఆస్ట్రియా 4) ప్రష్యా

46. ఆటోవాన్ బిస్మార్క్ ప్రష్యా చాన్స్‌లర్‌గా ఎప్పుడు పదవీ బాధ్యతలు చేపట్టాడు?
1) 1862 2) 1864
3) 1866 4) 1868

47. 'నాదేశం నశించే పరిస్థితుల్లో నేను జన్మించాను' అని అన్నదెవరు?
1) మొదటి విలియం
2) 16వ లూయి 3) ముత్సుహిటో
4) నెపోలియన్ బోనాపార్టే

48. ఫ్రాంక్‌ఫర్ట్ సంధి(1871) ఏయే దేశాల మధ్య జరిగింది?
1) ఫ్రాన్స్, ప్రష్యా 2) ప్రష్యా, డెన్మార్క్
3) డెన్మార్క్, ఆస్ట్రియా
4) ఫ్రాన్స్, ఆస్ట్రియా

49. 'ఐరోపా జబ్బు మనిషి' అని ఏ దేశానికి పేరు ఉంది?
1) జర్మనీ 2) టర్కీ
3) ఇంగ్లండ్ 4) ఫ్రాన్స్

50. నెపోలియన్ బోనాపార్టే.. ప్రెస్‌బర్గ్ సంధి ఏ దేశంతో చేసుకున్నాడు?
1) పోలాండ్ 2) డెన్మార్క్
3) రష్యా 4) ఆస్ట్రియా

51. మొదటి ప్రపంచ యుద్ధం జరిగిన కాలం?
1) 1914-1918 2) 1915-1918
3) 1914-1917 4) 1914-1924

52. 'బ్యాటిల్ ఆఫ్ నేషన్స్' అని ఏ యుద్ధానికి పేరు?
1) లీప్‌జిగ్ యుద్ధం 2) వాటర్లూ యుద్ధం
3) జీనా యుద్ధం 4) ఆస్టర్లిట్జ్ యుద్ధం

53. 'పొడెస్టాస్ అనే ప్రభుత్వ ఉద్యోగుల పాలనలో స్థానిక స్వపరిపాలనా సంస్థలు ఏ దేశంలో పనిచేశాయి?
1) జర్మనీ 2) ఇటలీ
3) ఆస్ట్రియా 4) రష్యా

54. ముస్తాఫ కెమాల్ పాషా మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో ఏ ప్రాంతంలో బ్రిటన్ దాడిని తిప్పికొట్టాడు?
1) కైరో 2) అంకారా
3) గాల్లిపోలి 4) టోక్యో

55. నెపోలియన్ బోనా పార్టే.. స్పెయిన్ పాలకుడిగా నియమించిన అతని సోదరుడు ఎవరు?
1) జెరోమ్ 2) టాలీరాండ్
3) ఆర్థర్ వెల్లస్లీ 4) జోసెఫ్

56. రష్యాలో ట్రాట్‌స్కీ, ఆయన అనుచరులు శత్రు సైన్యాలను ఏమని పిలిచేవారు?
1) తెల్ల సైన్యం 2) పచ్చ సైన్యం
3) నీలి సైన్యం 4) ఎర్ర సైన్యం


57. రెండో ప్రపంచ యుద్ధ కాలంలో భారత్‌లో ఏ స్వాతంత్ర్యోద్యమం కీర్తిగాంచింది?
1) శాసనోల్లంఘనోద్యమం
2) సహాయ నిరాకరణోద్యమం
3) సైమన్ కమిషన్ వ్యతిరేక ఉద్యమం
4) క్విట్ ఇండియా ఉద్యమం

58. చైనాను పాలించిన మంచూ రాజవంశ ఆఖరి చక్రవర్తి ఎవరు?
1) పూయీ 2) షియోవాంగ్టీ
3) యువాన్ 4) ముత్సుహిటో

59. జపాన్‌ను తన ఆధీనంలోకి తెచ్చుకుని, (1945) మిత్ర రాజ్యాల సైన్యానికి నాయకత్వం వహించింది ఎవరు?
1) జార్జి వాషింగ్టన్ 2) ట్రూమన్
3) జనరల్ మెకార్థర్
4) ఐసన్ హోవర్

సమాధానాలు

1) 2	2) 3	3) 1	4) 2	5) 4
6) 4	7) 1	8) 1	9) 1	10) 2
11) 2	12) 4	13) 1	14) 3	15) 1
16) 2	17) 4	18) 3	19) 1	20) 1
21) 4	22) 3	23) 2	24) 4	25) 1
26) 3	27) 4	28) 1	29) 3	30) 2
31) 3	32) 2	33) 2	34) 3	35) 2
36) 1	37) 4	38) 1	39) 4	40) 1
41) 1	42) 4	43) 3	44) 1	45) 2
46) 1	47) 4	48) 1	49) 2	50) 4
51) 1	52) 1	53) 2	54) 3	55) 4
56) 1	57) 4	58) 1	59) 3	



నాన్నా చెప్పవా

బుల్లెట్ ప్రూఫ్ రహస్యం ఏమిటి?



బుల్లెట్ ప్రూఫ్ గుండా బుల్లెట్ దూసుకుపోకుండా ఒక రకమైన ప్లాస్టిక్ నిరోధిస్తుంది. దానిని లామినేట్ అంటారు. మొదట గాజు, ఆ తరువాత ప్లాస్టిక్, మళ్ళీ గాజు ఇలా బుల్లెట్ ప్రూఫ్ అమరిక ఉంటుంది. ఇది మామూలు అద్దం కంటే మందంగా ఉంటుంది. ఇందులో మధ్యలో వాడే లామినేట్ ప్లాస్టిక్ పాలీ కార్బనేట్ పదార్థం. ఇది చాలా దృఢమైనదే కాక పారదర్శకంగానూ ఉంటుంది. కవచం వంటి ఈ బుల్లెట్ ప్రూఫ్ గుండా బుల్లెట్ (తూటా) దూసుకు రాలేదు. మొదటి పొర అయిన గాజు లోంచి చొచ్చుకుపోయినా ఆ తర్వాత పొర అయిన పాలీ కార్బనేట్ లామినేట్ బుల్లెట్‌కు గల దూసుకుపోయే శక్తిని అడ్డుకుంటుంది. దీంతో బుల్లెట్ లోనికి చొచ్చుకు పోలేదు.

గాలితో పని లేని జీవులున్నాయా?



ఉన్నాయనే అంటున్నారు పరిశోధకులు. మధ్యధరా సముద్ర గర్భంలో ఏ మాత్రమూ ప్రాణ వాయువు జాడ లేని ప్రాంతంలో కొత్త జీవరాశిని పరిశోధకులు కనుగొన్నట్టు సైన్సు డైలీ ప్రకటించింది. చుట్టూ విషపూరిత సల్ఫైడ్‌లు కలిగిన వాతావరణంలో సముద్రగర్భంలో ఉన్న ఆ జీవులను లోరిసీఫెరా వర్గంలో చేర్చారు. ఈ జీవుల్లో జీవక్రియలు బాగానే సాగుతున్నాయని, అంతే కాకుండా ఏ మాత్రమూ ప్రాణ వాయువు లేని ప్రాంతంలో పునరుత్పత్తి ప్రక్రియ కూడా ఈ జీవుల్లో సజావుగా సాగుతోందని గుర్తించారు. ప్రస్తుతం వీటిపై పరిశోధన కొనసాగుతోంది.


రంగులు వేయండి







పైన ఉన్న వింత మనిషి కింద ఉన్న పండు దగ్గరికి రావాలి. దారి చూపండి.






పైన కొన్ని బాక్సులు, వాటి కింద కొన్ని బొమ్మలున్నాయి. ప్రతి బొమ్మ ఇంగ్లిష్ పేరును మొదటి అక్షరంతో పజిల్‌ను పూర్తిచేయండి. పూర్తయ్యాక వచ్చే పదం మనకు ఎదురుగా కనిపించే బొమ్మ ఇంగ్లిష్ పదం అవుతుంది. ట్రై చేయండి చూద్దాం!

పూరించండి

పూరించండి – జవాబు

Vampire Bat



పైన ఉన్న రెండు బొమ్మల మధ్య 15 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.

కింది పజిల్‌లో పక్కన ఉన్న బొమ్మల పేర్లు అడ్డం, నిలువులుగా ఎక్కడ ఉన్నాయో గుర్తించండి.

toy	b	o	a	t	p	p
boat	x	y	b	c	e	o
star	f	s	e	m	a	t
potty	s	t	a	o	c	t
peach	y	a	c	s	h	y
beach	p	r	h	y	o	t

ఎడమవైపున ఉన్న బొమ్మను చూస్తూ కుడివైపున బొమ్మ గీయండి



కీచక దుశ్చర్యను భీమునికి విన్నవిస్తున్న ద్రౌపది



అబ్బురపరిచిన మాలిని

ఏలూరు (ఆర్ఆర్‌పేట): ఏలూరు హిందూ యువజన సంఘం ఆధ్వర్యంలో స్థానిక వైఎంహెచ్‌ఏ హాలులో శుక్రవారం సాయంత్రం కెనడాకు చెందిన సరస్వతి సొసైటీ ఫర్ డ్యాన్స్ అండ్ మ్యూజిక్ సంస్థ ఆధ్వర్యంలో ప్రదర్శించిన మాలిని (విరాట్ పర్వం) కూచిపూడి నృత్యరూపకం ఆహూతులను అబ్బురపరిచింది. విరాటుని కొలువులో మారుపేర్లతో కాలం గడుపుతున్న పాండువులకు ఎదురైన ఘటనలు, ద్రౌపదిని కీచకుడు మోహించడం, చివరికి కీచకుడిని భీమసేనుడు అంతమొందించడం వంటి సన్నివేశాలతో ప్రదర్శించిన నృత్యరూపకం ఆద్యంతం అలరించింది. ద్రౌపదిగా గోమతి బూరాడ, భీమునిగా డేగా సాంబశివరావు, కీచకునిగా వేదాంతం వెంకటాచలపతి, విరాటునిగా సౌమ్య, మద్దేష్ణగా మాలివిక, బృహన్నలగా హిమోలి బూరాడ, ధర్మరాజుగా విస్మయ, ఉత్తరగా సుహాసిని, భట్టునిగా పూజ నాట్యవిన్యాసాలతో ఆకట్టుకున్నారు. టీపీ ఆత్మ రచించిన ఈ నృత్యరూపకానికి వేదాంతం వెంకటాచలపతి నృత్యదర్శకత్వం వహించగా, జీవీ ప్రభాకర్ సంగీతం అందించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ రాము సూర్యారావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. హిందూ యువజన సంఘం ట్రస్టు బోర్డు అధ్యక్ష, కార్యదర్శులు వేణుగోపాల్ లునాని, కేవీ సత్యనారాయణ పర్యవేక్షించారు.



భీమ, కీచక యుద్ధం

• పాతతరం క్రీడాకారులు సిద్ధం • 11 నుంచి రెండురోజుల టోర్నీకి సన్నద్ధం • దూరప్రాంతాల నుంచి వస్తున్న క్రీడాకారులు



డీఎన్నార్ కళాశాల క్రికెట్ గ్రౌండ్

ఫ్రెండ్లీ క్రికెట్

భీమవరం: 1980–90 మధ్యకాలం క్రికెట్‌పై ఎనలేని ఆరాధనా భావం ఉన్న రోజులవి.. ప్రసార మాధ్యమాలు అంతగా లేకున్నా.. టీవీలో మ్యాచ్ వస్తుందంటే గుంపులుగా జనం గుమిగూడేవారు. చిన్నపాటి ఖాళీస్థలం కనిపించినా ఆనాటి యువత బాలు, బ్యాట్‌తో దర్శనమిచ్చేవారు. భీమవరం డీఎన్నార్ కళాశాలలోని గ్రౌండ్‌లోనూ నిత్యం చాలామంది యువకులు క్రికెట్ ఆడుతుండేవారు. అప్పటితరం క్రీడాకారులంతా మళ్లీ ఈ సంక్రాంతికి క్రికెట్ ఆడేందుకు సిద్ధపడుతున్నారు. ఆనాటి మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకునేందుకు ఉవ్విళ్లూరుతున్నారు. ఈనెల 11, 12 తేదీల్లో క్రికెట్ టోర్నీ నిర్వహణకు సన్నద్ధమవుతున్నారు. వీరిలో అప్పటి రంజీ క్రీడాకారుడు మంగేష్ కూడా ఉండడం విశేషం. వీరంతా అప్పటి రోజులను జ్ఞప్తికి తెచ్చుకుని అపూర్వ అనుభూతికి లోనవుతున్నారు.

భీమవరం కేరాఫ్ క్రికెట్

అప్పట్లో జిల్లాలో భీమవరం కేరాఫ్ క్రికెట్‌గా ఉండేది. పట్టణంలోని కేజీఆర్ఎల్, డీఎన్నార్ కళాశాలలతోపాటు లూథరన్ హైస్కూలు గ్రౌండ్‌లో క్రికెట్ టోర్నీలు జరిగేవి. క్రికెట్ ఆడేందుకు క్రీడాకారులు ఎంత మక్కువ చూపేవారో.. ఆ ఆటను తిలకించేందుకు జనాలు అంతకంటే అమితాసక్తి చూపేవారు. ఈ టోర్నీలకు జిల్లా నలుమూలల నుంచి క్రీడాకారులు తరలివచ్చేవారు. ఇప్పుడు ఆ వైభవాన్ని మళ్లీ కళ్లకు కట్టేందుకు అప్పటి క్రీడాకారులు డీఎస్ రాజు, సతీష్, త్రిమూర్తులు, మావేళి, గ్రంధి చల్లారావు, రాజశేఖర్, నూకల శ్రీనివాస్ తదితరులు టోర్నీలో పాల్గొనేందుకు వస్తున్నారు.

రంజీల్లో ఆడిన ఒకేఒక్కడు మంగేష్



భీమవరంలో క్రికెట్ టోర్నీలు ఆడిన బృందవనం మంగేష్ అప్పట్లో రంజీల్లో ఆడారు. రంజీల్లో ఆడిన ఈ ప్రాంత వాసిగా గుర్తింపు పొందారు. స్పోర్ట్స్ కోటాలో ప్రస్తుతం చెన్నై పోర్టులో పనిచేస్తున్న మంగేష్ ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్‌లో వివిధ పదవుల్లో పనిచేశారు. ఆనాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకుని అప్పటి క్రీడాకారులతో సరదాగా గడపడానికి వస్తున్నట్టు చెప్పారు.

క్రీడా సంరంభంలో ఆఖరి ఘట్టం

- నేడు ఫ్లో ఫైనల్ మ్యాచ్
- మూడోసారి ఫైనల్లో నరసాపురం జట్టు
- రూ.6లక్షల నగదు బహుమతి

ఏలూరు రూరల్: జిల్లా క్రీడాభిమానులను ఉర్రూత లూగించిన ఫుట్‌బాల్ లీగ్ ఆఫ్ వెస్ట్‌గోదావరి (ఫ్లో) పోటీలు తుది అంకానికి చేరుకున్నాయి. శనివారం ఏలూరు అల్లూరి సీతారామరాజు స్టేడియంలో ఫైనల్ మ్యాచ్ జరగనుంది. డిపెండింగ్ చాంపియన్లు ఏలూరు, నరసాపురం జట్లు మరోసారి ఫైనల్‌కు చేరాయి. రెండు జట్ల బలాబలాలు సమానంగా ఉండడంతో మ్యాచ్‌పై అభిమానుల అంచనాలు పెరిగిపోయాయి. పోటీల ప్రారంభం రోజు ఏలూరులో జరిగిన లీగ్ మ్యాచ్‌లో నరసాపురం జట్టు ఏలూరును 3–2తో ఓడించింది. ప్రతికారం తీర్చుకునేందుకు నేడు ఏలూరు జట్టుకు ఫైనల్ రూపంలో మరో అవకాశం వచ్చిందని అభిమానులు భావిస్తున్నారు. 2015లో నరసాపురం జట్టు తాడేపల్లిగూడెం జట్టును ఓడించి మొదటి సారి ఫ్లో చాంపియన్‌గా అవతరించింది. 2016లోనూ ఇదే జట్టు ఫైనల్‌కు చేరింది. కానీ ఏలూరు జట్టు చేతిలో ఓడింది. మళ్లీ ఈ ఏడాది కూడా నరసాపురం, ఏలూరు జట్లు ఫైనల్‌కు చేరాయి. గత ఏడాది ఎదురైన పరాభవానికి ప్రతీకారం తీర్చుకోవాలని నరసాపురం చూస్తోంది.



లీగ్ మ్యాచ్‌లో తలపడుతున్న ఏలూరు, నరసాపురం జట్లు(ఫైల్)

రూ.6 లక్షల ప్రైజ్‌మనీ

వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ఏలూరు పార్లమెంటరీ సమన్వయకర్త కోటగిరి శ్రీధర్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ పోటీలు ఇటు అభిమానులు, అటు క్రీడాకారుల్లో ఉత్సాహాన్ని నింపాయి. ఆరు వేదికల్లో ఆరు జట్లు మొత్తం 17 మ్యాచ్‌లు ఆడాయి. 36 మంది నైజీరియన్ క్రీడాకారులతో పాటు ఇతర జిల్లా క్రీడాకారులతో కలిపి 100 మంది పాల్గొనడంతో పోటీలు చూసేందుకు యువత ఎగబడ్డారు. దీనికి తోడు జిల్లాలో మొదటిసారి రూ.6 లక్షల ప్రైజ్‌మనీ ప్రకటించడంతో క్రీడాకారులు నువ్వా నేనా అన్నట్టు పోటీపడ్డారు. విజేత జట్టుకు రూ.2 లక్షలు, రన్నరప్‌కు రూ.లక్షతోపాటు మ్యాచ్ ఆడిన ప్రతి క్రీడాకారుడికీ రూ.5 వేల ప్రోత్సాహకం నిర్వాహకులు ప్రకటించడంతో క్రీడాకారుల్లో నైపుణ్యం వెలుగు చూసింది. మొత్తంగా మూడో ఏడాదీ పోటీలు విజయవంతంగా ముగియనుండడంతో ఇతర క్రీడా సంఘాలూ పోటీలు నిర్వహించేందుకు యత్నాలు ప్రారంభించాయి.

నేటి నుంచి షటిల్ టోర్నమెంట్

భీమవరం: పట్టణంలోని డీఎన్నార్ కళాశాలలో 45వ రాష్ట్ర కళాశాల టీచర్స్ షటిల్ బాడ్మింటన్ టోర్నమెంట్ ఈనెల 6, 7 తేదీల్లో నిర్వహిస్తున్నట్టు టోర్నమెంట్ ఆర్గనైజింగ్ కమిటీ అధ్యక్షకార్యదర్శులు పి.రామకృష్ణంరాజు, డాక్టర్ బీవీ నర్సింహరాజు శుక్రవారం విలేకరులకు చెప్పారు. కళాశాలలోని జీఎస్ రాజు ఇండోర్ స్టేడియంలో నిర్వహించే ఈ పోటీల ప్రారంభోత్సవానికి కళాశాల చైర్మన్ జీవీ నర్సింహరాజు ముఖ్య అతిథిగా, ఇరిగేషన్ రిటైర్డ్ చీఫ్ ఇంజినీర్ ఎస్.హరిబాబు గౌరవ అతిథిగా, కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ గాదిరాజు సత్యనారాయణరాజు (బాబు) హాజరవుతారని చెప్పారు.

9 నుంచి రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ లీగ్



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

ఆకివీడు: యువశక్తి సంఘం ఆధ్వర్యంలో 9వ తేదీ నుంచి ఆకివీడులో మాదివాడ బ్యాడ్మింటన్ లీగ్ నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు మాంతి శ్రీను, బొల్లం వెంకటేష్, ఇళ్ల సుకాంత్, గంధం ఉమా సత్యనారాయణ తెలిపారు. 12 వరకూ జరిగే ఈ రాష్ట్రస్థాయి లీగ్‌లో పాల్గొనాలనుకునే క్రీడాకారులు ప్రవేశ ఫీజు రూ.300 చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. సంక్రాంతి పండగ రోజుల్లో యువత కోడిపందేలవైపు మళ్లకుండా ఉండేందుకు ఈ లీగ్ నిర్వహిస్తున్నట్టు చెప్పారు. పోటీల్లో విజేతలకు ప్రథమ బహుమతి రూ.20 వేలు, ద్వితీయ బహుమతి రూ. 12 వేలు, తృతీయ బహుమతి రూ.8 వేలు అందిస్తున్నట్టు వివరించారు. ఇతర వివరాలకు 94932 22227, 99494 34243, 98667 61662 నంబర్లను సంప్రదించాలని కోరారు. ఈ సందర్భంగా లీగ్ కరపత్రాలను ఆవిష్కరించారు.

జన ఉత్సాహం

Praja Sankalpa Yaatra

మనవడ్ని చూసినాం.. చాలు



'మా లాంటి వాళ్ల కోసం మా మనవడు (వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి) ఎండల్లో నడిసొస్తాండాడంటే చూడాలని వచ్చినాం. ఆయన్ను చూసినాం. మా బాగోగులు అడిగినాడు. సొంత బిడ్డలా మాట్లాడినాడు. పెద్దాయన్ను (వైఎస్ రాజశేఖరరెడ్డి)ని దగ్గర నుంచి చూసినట్లుండాది. మా మనవడు అధికారంలోకి రాగానే ముసలోళ్లకంతా నెలకు రూ.2వేల పింఛన్ ఇస్తామన్నాడు. ఊరూరా ఇదే విషయం చెబుతాం. అందరూ దీవిస్తా ఉండాం. మా మనవడు కచ్చితంగా సీఎం అవుతాడు..' అంటూ కురబపల్లెకు చెందిన వృద్ధులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రజాసంకల్ప యాత్రలో భాగంగా పుంగనూరు నియోజకవర్గంలోని గాండ్లపల్లె నుంచి పాదయాత్రగా బయలుదేరిన జననేత అక్కడే ఉన్న వృద్ధుల్ని కలిశారు. ఆప్యాయంగా పలకరించి వారి బాగోగులు అడగడంతో వృద్ధులు ఉప్పొంగిపోయారు. – చిత్తూరు అర్బన్



గాండ్లపల్లెలో రైతులు ప్రేమగా చుట్టిన తలపాగాతో జననేత జగన్‌మోహన్‌రెడ్డి

మాఫీ లేదు..పెట్టుబడీ లేదు



సాక్షి, చిత్తూరు : ప్రజా సంకల్ప యాత్రలో భాగంగా శుక్రవారం చిత్తూరు జిల్లా సదుం మండలం గాండ్లపల్లెలో వరి రైతు సుధాకర్‌తో జననేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మాట్లాడారు. రైతుతో కలిసి ధాన్యం తూర్పారబట్టారు. అనంతరం అన్నదాత కష్టసుఖాలు అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఏం అడిగారంటే..

జగన్: ఈ వరి ధాన్యం ఏ రకం?
రైతు: సోనామసూరి సార్
జగన్: ఎకరాకు ఎంత ఖర్చవుతుంది?
రైతు: రూ.30 వేల వరకు అవుతుందన్నా..
జగన్: ఎంత దిగుబడి వస్తుంది?
రైతు: 25 బస్తాల వరకు..
జగన్: ఖర్చులు పోను ఎంత మిగులుతుంది?
రైతు: ఏం మిగలట్లేదు సార్. 75 కేజీల బస్తా రూ.1000. ఇంకా రూ.5 వేలు చేతి నుంచే పడుతోంది. పాడి ఉండబట్టి ఇల్లు గడుస్తోంది.
జగన్: బ్యాంకులో ఎంత రుణం ఉంది? అప్పు మాఫీ అయ్యిందా?
రైతు : రూ.1లక్ష దాకా అప్పు ఉంది. ఒక్క రూపాయీ మాఫీ కాలేదు సార్. చంద్రబాబు నాయుడు మోసం చేసినాడు. బ్యాంకు నుంచి రెండు రోజులకొక సారి వడ్డీ అయినా కట్టాలని ఫోన్ వస్తా ఉండాది. పెట్టుబడులు చూసుకుందుమా..? అప్పులు కట్టుకుందుమా?. ఆ మహానుభావుడు వైఎస్ రాజశేఖరరెడ్డి ఉన్నపుడు రూ.50 వేల దాకా మాఫీ అయ్యింది
జగన్: పాలలో అయినా మిగులుతోందా?
రైతు: ఆడికాడికి సరిపోతా ఉండాది సార్..
జగన్: పాలు లీటర్‌కు రూ.4 రాయితీ ఇస్తామని హామీ ఇచ్చాం తెలిసిందా?
రైతు: తెలిసింది సార్. బాగుంది. పాలపై రాయితీ ఇస్తే చాలా మంచిది. రైతు భరోసా కింద రూ.12,500 ఇస్తారని కూడా తెలిసింది.



కదిలిన జగన్ సైన్యం



ఆనంద క్షణం..



అదిగదిగో అన్న..



చెల్లెమ్మ అభివాదం..



జగనన్న అభిమానం..



రాజన్న బిడ్డను చూడాలని..



జనకెరటం : చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గంలోని సదుంలో జరిగిన బహిరంగ సభకు తరలివచ్చిన అశేష జనం

గుండె నిండా సంకల్పం..
లక్ష్య సాధనపై పట్టుదల..
ప్రజలతో మమేకమవ్వాలనే బలమైన కాంక్ష..
ఎంచుకున్న మార్గంపై విశ్వాసం..
వెంట అనుసరిస్తున్న వేలాది జనం..

.. ఇవీ వైఎస్సార్‌సీపీ అధినేత..విపక్ష నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని నవ్యోత్సాహంతో పాదయాత్రలో ముందుకు నడిపిస్తున్న అంశాలు.. మెండైన ఆత్మవిశ్వాసంతో అలుపెరుగుని ఆయన అడుగులు రాష్ట్ర చరిత్రను ప్రభావితం చేస్తున్నాయి. ఉదయం తొలి అడుగు పడింది మొదలు చీకటి పడ్డాక బస చేరేవరకూ జనం మధ్యే ప్రస్థానం.. రాజన్న వారసత్వంగా పుణికిపుచ్చుకున్న చెరగని చిరునవ్వు.. సామాన్యుడ్ని అక్కున చేర్చుకునే ప్రేమానురాగం ఈ సంకల్ప సూరీడి విశిష్టతలు. ఇవి చూసే చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గ పల్లె ప్రజలు తమ నాయకుడొచ్చాడని సంబరపడుతున్నారు.. ప్రేమతో అభిమానాలు కురిపిస్తున్నారు.

రైతు బిడ్డగా..



తలపాగా ఇలా చుట్టాలి..



నవరత్నాలు తెస్తా : అక్కాచెల్లెమ్మలకు భరోసా ఇస్తున్న జననేత



అధైర్యపడొద్దు అండగా ఉంటా..



నేనున్నానని : దివ్యాంగుడికి ధైర్యంచెబుతూ..

అభిమానం తోడుగా..



తాత కష్టం వింటున్న మనుమడు

అనురాగ హారతి



గాండ్లపల్లెలో హారతి పడుతున్న అక్కాచెల్లెమ్మలు

ఆత్మీయ సెల్ఫీ



జగనన్నతో సెల్ఫీ తీసుకుంటున్న చెల్లెమ్మ

చిరు కానుక



యాదవ సంఘం నాయకుల కానుక

విన్నపాలు



కందూరు క్రాస్ వద్ద అక్కాచెల్లెమ్మల వినతి

మనువడి ఆప్యాయత



గాండ్లపల్లెలో తాతయ్యను పలకరిస్తూ..

దివ్యమైన భరోసా



సదుంలో దివ్యాంగుడితో మాట్లాడుతూ..